


Truth of News

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in

చీఫ్ ఎడిటర్ : మహ్మద్ షఫీ అహ్మద్




బుధవారం, 24 జూలై 2024 | విజయవాడ | సంపుటి 1 | సంచిక 47 | పేజీలు 8+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



## వికసిత్ భారత్ లక్ష్యంగా
# కేంద్ర బడ్జెట్

### కొన్ని మెరుపులు.. మరికొన్ని విరుపులు..

కొన్ని ఆశలు.. మరికొన్ని ఆకాంక్షలు
9 ప్రాధాన్య అంశాల ఆధారంగా బడ్జెట్
వ్యవసాయానికి పెద్దపీట వేస్తూ నిర్ణయం
నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పనపై దృష్టి
స్థూలంగా బడ్జెట్ పరిమాణం రూ.48.21 కోట్లు
మొత్తం ఆదాయం రూ.32.07 లక్షల కోట్లు
పన్ను ఆదాయంఅంచనా రూ.28.83 లక్షల కోట్లు
ద్రవ్యలోటు 4.9 శాతంగా ఉండవచ్చని అంచనా
అప్పులు, పన్నేతర ఆదాయాలు రూ.16 లక్షల కోట్లు
అమరావతి నిర్మాణానికి 15వేల కోట్లు కేటాయింపు
పోలవరం పూర్తిచేసేందుకు వాగ్దానం
బీహార్‌లో మౌళిక వసతుల కల్పనలకు భారీగా కేటాయింపులు
బంగారం, ఫోన్స్ యాక్సరీస్‌పై సుంకాలు తగ్గింపు

న్యూఢిల్లీ,జూలై23(సూర్య వాస్తవం): కొన్ని మెరుపులు.. మరికొన్ని విరుపులు.. కొన్ని ఆశలు..మరికొన్ని ఆకాంక్షలతో ఎప్పటిలాగే ఉద్యోగుల ఇన్‌కమ్ ట్యాక్స్‌పై పెద్దగా సడలింపులు లేకుండా కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రతిపాదనలను ప్రవేశ పెట్టారు. కేంద్ర ప్రభుత్వం 9 ప్రాధాన్య అంశాల ఆధారంగా బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. ఆర్థిక వ్యవస్థలో అవకాశాలను సృష్టించడమే లక్ష్యంగా ప్రాధాన్య అంశాలను ఎంపిక చేసుకుంది. వ్యవసాయ రంగంలో ఉత్పాదకత, ఉద్యోగ కల్పన- నైపుణ్యాభివృద్ధి, సామాజిక న్యాయం, పట్టణాభివృద్ధి, ఇంధన భద్రత, మౌలిక రంగం, పరిశోధన- ఆవిష్కరణలు, తయారీ-సేవలు, తర్వాత తరం సంస్కరణలు- ఈ తొమ్మిది అంశాలను ప్రాధాన్యంగా తీసుకున్నట్లు కేంద్రం ప్రకటించింది. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వరుసగా ఏడోసారి బడ్జెట్ ప్రవేశపెడుతూ.. ఈ అంశాలను ప్రకటించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పూర్తి స్థాయి బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మంగళవారం

- మిగతా 2లో

## బంగారం, వెండిలపై సుంకం తగ్గింపు

**భారీగా తగ్గిన బంగారం ధరలు**
**బడ్జెట్ ప్రకటనతో 4వేలు తగ్గిన బంగారం**

న్యూఢిల్లీ,జూలై23(సూర్య వాస్తవం): బంగారం, వెండితో పాటు మొబైల్ ఫోన్ల ధరలు కూడా తగ్గనున్నాయి. మొబైల్ ఫోన్లు, మొబైల్ సంబంధిత విడి విభాగాలపై కస్టమ్ డ్యూటీని 15 శాతం తగ్గిస్తున్నట్లు మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. బంగారం, వెండిపైన కస్టమ్స్ సుంకాన్ని ఆరు శాతం తగ్గిస్తున్నట్లు మంత్రి స్పష్టం చేశారు. ఈ-కామర్స్‌పై టీడీఎస్‌ను కూడా తగ్గించారు.ఆరు నెలల్లో కస్టమ్స్ సుంకం విధానాన్ని సమగ్రంగా సమీక్షించాలని నిర్ణయించినట్లు మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. 1961 నాటి ఆదాయ పన్ను చట్టాన్ని కూడా సమగ్రంగా

- మిగతా 2లో

## ఎపికి బడ్జెట్‌లో
# వరాల జల్లు

### అమరావతి నిర్మాణానికి 15వేల కోట్లు



పోలవరం పూర్తికి బడ్జెట్‌లో హామీ
కేంద్రబడ్జెట్‌లో ఎపికి ఆదరణ
ప్రధాని మోడీ, నిర్మలకు బాబు కృతజ్ఞతలు
బడ్జెట్‌లో ఎపికి కేటాయింపులు
హర్షం వ్యక్తం చేసిన మంత్రి లోకేశ్

న్యూఢిల్లీ,జూలై23(సూర్యవాస్తవం): కేంద్ర బడ్జెట్‌లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఏపీకి వరాల జల్లు కురిపించారు. రాష్ట్రానికి ప్రత్యేక సదుపాయాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. రాజధాని అమరావతికి భారీ ఆర్థిక సాయం ప్రకటించారు. అమరావతి అభివృద్ధికి రూ.15 వేల కోట్లు కేటాయించినట్లు చెప్పారు. అవసరాన్ని బట్టి భవిష్యత్తులో మరిన్ని అదనపు నిధులు ఇస్తామని స్పష్టం చేశారు. అలాగే, పోలవరం ప్రాజెక్ట్ పూర్తి చేయడానికి పూర్తిగా సాయం చేస్తామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్, రైతులకు పోలవరం జీవనాడి అని.. భారత ఆహార భద్రతకు పోలవరం ఎంతో కీలకమైనదని చెప్పారు.

## బడ్జెట్ ప్రతిపాదనలపై కాంగ్రెస్
# పెదవి విరుపు

కాపీ పేస్ట్ బడ్జెట్ అంటూ విమర్శలు
మిత్రపక్షాలను సంతోష పెట్టే యత్నాలు
కాంగ్రెస్ మేనిఫెస్టోను కాపీ కొట్టబోయారు
కాంగ్రెస్ నేతలు రాహుల్, ఖర్గే తదితరుల విమర్శలు

న్యూఢిల్లీ,జూలై23(సూర్య వాస్తవం): ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ మంగళవారం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్‌పై ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ నిప్పులు చెరిగారు.



ఇది కుర్చీని కాపాడుకునే బడ్జెట్ అని దుయ్యబట్టారు. ఈబడ్జెట్ తన మిత్రపక్షాలను సంతోషపెట్టేలా ఉందని ఆరోపించారు. ఇతర రాష్ట్రాలను పణంగా పెట్టి.. బడ్జెట్‌లో తమ మిత్రపక్షాలకు బూటకపు వాగ్దానాలు చేశారని మండిపడ్డారు. తన స్నేహితులను సంతోషపెట్టడం కోసమే ఈ బడ్జెట్‌ను తీసుకొచ్చారని.. దీని నుంచి అదానీ, అంబానీ ప్రయోజనం పొందుతారని పేర్కొన్నారు. ఎప్పట్లాగే ఈసారి కూడా సామాన్య భారతీయుడికి ఎలాంటి ఉపశమనం లభించలేదని చెప్పారు.


- మిగతా 2లో

## ఆర్థిక ఇబ్బందులతో
# ఎపి సతమతం

### బడ్జెట్ ప్రవేశ పెట్టలేని దుస్థితిలో రాష్ట్రం

పదేళ్లుగా రాజధాని లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్
అప్పులతో కుదేలైన రాష్ట్ర ప్రగతి
వికసిత్ భారత్ వైపు దేశం అడుగులు
అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంలో సిఎం

అమరావతి,జూలై23(సూర్యవాస్తవం): ఆర్థిక ఇబ్బందులతో బడ్జెట్ పెట్టుకోలేని పరిస్థితి ఉందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. రెండు నెలలు సమయం తీసుకుని బడ్జెట్ పెట్టాలనుకున్నామని అన్నారు. వికసిత్ భారత్ 2047తో ప్రపంచంలోనే తొలి రెండు స్థానాల్లో ఇండియా నిలుస్తుందని తెలిపారు. వికసిత్ భారత్ వైపు దేశం అడుగులు వేస్తోందని తెలిపారు. విజన్ 2020 తయారుచేశాక అభివృద్ధి మొదలైందని అన్నారు. గత ఎన్నికల్లో కూటమిని అద్భుత మెజార్టీతో ప్రజలు గెలిపించారని చెప్పారు. ఎన్నికల ఫలితాలు



ప్రజా చైతన్యానికి నిదర్శనమన్నారు. 93 శాతం స్ట్రైక్ రేట్‌తో కూటమికి 57 శాతం ఓట్లు పడ్డాయని తెలిపారు. తన రాజకీయ జీవితంలో ఇలాంటి ఫలితం ఎప్పుడూ చూడలేదని చెప్పారు. ఏపీ అసెంబ్లీలో రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగానికి చంద్రబాబు ధన్యవాద తీర్మానం చేశారు. పొట్టి శ్రీరాములు ప్రాణ త్యాగంతోనే ఏపీ ఏర్పాటు చేశారని అన్నారు. ఐదేళ్లు మూడు రాజధానుల పేరుతో వైసీపీ నెట్టుకొచ్చిందని విమర్శించారు. మాజీ సీఎం జగన్ రాజధాని లేకుండా చేశారని మండిపడ్డారు. రాష్ట్రం ఏర్పడి పదేళ్లయినా రాజధాని లేని పరిస్థితి

- మిగతా 7లో

## విషాదాంతం అయిన ఎంపిడివో అదృశ్యం

### విజయవాడ ఏలూరు కాలువలో మృతదేహం లభ్యం

విజయవాడ,జూలై23(సూర్యవాస్తవం): నరసాపురం ఎంపీడీవో వెంకట రమణారావు అదృశ్యం ఘటన విషాదాంత మైంది. ఆయన మృతదేహాన్ని విజయవాడలోని ఏలూరు కాలువలో లభ్యమైంది. మధురానగర్ రైలు పైవంతెన వద్ద ఎన్డీఆర్‌ఎఫ్ సిబ్బంది బయటకు తీశారు. ఎంపీడీవో అదృశ్యమై 8 రోజులు దాటినా ఆచూకీ తెలియలేదు. ఈ నెల 15న ఆయన మధురానగర్ రైలు వంతెన పైనుంచి ఏలూరు కాల్వలో దూకారు.

## నీట్ పరీక్ష పేపర్‌లీక్ నిజమే

**కేవలం 155మంది మాత్రమే లబ్దిపొందారు**
**మళ్లీ పరీక్ష నిర్వహించడం కుదరదు**
**దీనిపై సిబిఐ విచారణ సాగుతోంది**
**సుప్రీం చీఫ్‌జస్టిస్ వైవి చంద్రచూడ్ స్పష్టీకరణ**



న్యూఢిల్లీ,జూలై23(సూర్య వాస్తవం): నీట్ ప్రశ్నపత్రం లీకైన మాట వాస్తవమేనని సుప్రీంకోర్టు అభిప్రాయ పడింది. నీట్ అంశంపై విచారణ ముగియడంతో సీజేఐ ధర్మాసనం మంగళవారం తీర్పు వెలువరించింది. నీట్ మళ్లీ

- మిగతా 2లో

## ఎపికి శుభ పరిణామం: సుజనా చౌదరి

అమరావతి,జూలై23(సూర్యవాస్తవం): ఏపీ చరిత్రలో చాలా శుభదినమని ఎమ్మెల్యే సుజన చౌదరిఅన్నారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ... అరాచక ఆటవిక పాలనలో రాష్ట్రం ఏమైందో చూశామన్నారు. అమరావతిని గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే ఇప్పుడు ఎన్డీఏ సర్కార్ (ఔఆం ఉనీలబి) భారీగా నిధులు కేటాయించిందని

## కేంద్ర బడ్జెట్ ఎన్నికల మేనిఫెస్టో
# అనడం కరెక్ట్

### వైఎస్ షర్మిల తీవ్ర విమర్శలు



విజయవాడ,జూలై23(సూర్యవాస్తవం): కేంద్ర ప్రభుత్వం నేడు ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్ర విమర్శలు గుప్పించారు. కేంద్ర బడ్జెట్ ఎన్నికల మేనిఫెస్టో అనడం కరెక్ట్ అని విమర్శించారు. ఎన్నికల్లో హామీలు ఇచ్చిన విధంగా బడ్జెట్ ను కూడా ఇష్టం వచ్చినట్లుగా ప్రకటించారని మండిపడ్డారు. ఇది బడ్జెట్ నా.. లేదా ఎన్నికల హామీలా అనేది బీజేపీ పెద్దలు చెప్పాలని ప్రశ్నించారు.

బడ్జెట్ ప్రవేశపెట్టక ముందు సీఎంచంద్రబాబు లక్ష కోట్ల రూపాయలు అవసరమని చెప్పారని.. అసలు ఆ లక్ష కోట్లు అనే లెక్కలు ఎలా వేశారో తమకు అర్థం కాలేదని నిలదీశారు. విభజన చట్టంలోని అంశాలు అమలుకు రూ.12 నుంచి 15లక్షల కోట్లు అవసరమని తెలిపారు. చంద్రబాబు ఇవేమీ పట్టించుకోకుండా ఏడాదికి లక్ష కోట్లు చొప్పున ఐదేళ్లకు రూ. 5ఐదు లక్షల కోట్లు చాలని చెప్పారని అన్నారు. అమరావతి రాజధానికి కేవలం రూ.15వేల కోట్లు ఇస్తున్నట్లు ఎలా చెప్పారని ప్రశ్నించారు. పోలవరం ప్రాజెక్టును కేంద్రం పూర్తి చేసే బాధ్యత తీసుకుంటుందన్నారు. పదేళ్లుగా ఏమీ చేయకపోయినప్పటికీ.. ఇప్పుడు అయినా పూర్తి చేస్తామని ముందుకు వచ్చార్నునారు. పోలవరం పునరావాస బాధితులకు ఎంత మేర నష్టపరిహారం ఇస్తున్నారని ప్రశ్నించారు. లైఫ్ లైన్ ప్రాజెక్టు పోలవరం విషయంలో పూర్తి గణాంకాలు ఎందుకు చెప్పడం లేదని నిలదీశారు. ఇండస్ట్రియల్ హబ్ నిర్మాణానికి

- మిగతా 4లో

## భవిష్యత్తులో కూడా అమరావతినే రాజధాని

**అందుకు పక్కాగా చర్యలు తీసుకోవాలి**
**బడ్జెట్ కేటాయింపులు ఆశజనకం**
**అసెంబ్లీలో డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్**

అమరావతి,జూలై23(సూర్యవాస్తవం): భవిష్యత్తులో కూడా అమరావతినే రాజధాని ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సూచించారు. అందుకు ఏపీ సీఎం చంద్రబాబు నాయకత్వంలో మరింత ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మంగళవారం శాసనసభలో ఆసక్తికరమైన






## వికసిత్ భారత్ లక్ష్యంగా
# కేంద్ర బడ్జెట్

మొదటిపేజీ తరువాయి..

లోక్ సభలో ప్రవేశ పెట్టారు. తొమ్మిది సూత్రాల ఆధారంగా బడ్జెట్‌రూపకల్పన చేసినట్లు చెప్పారు. వ్యవసాయ రంగంలో ఉత్పాదకత, ఉద్యోగ కల్పన, నైపుణ్యాభివృద్ధి, సామాజిక న్యాయం, పట్టణాభివృద్ధి, ఇంధన భద్రత, మౌలిక రంగం, పరిశోధన, ఆవిష్కరణలు, తయారీ,సేవలు, తర్వాతతరం సంస్కరణలు.. ఈ తొమ్మిది సూత్రాల ప్రాధాన్యంగా తీసుకుని బడ్జెట్ రూపొందించినట్లు తన ప్రసంగంలో విత్త మంత్రి ప్రకటించారు. ఇక ఈ బడ్జెట్ మొత్తంలో వివిధ రంగాలన్నింటికి కలిపి రూ.48.21 లక్షల కోట్ల కేటాయింపులు చేశారు. అంటే స్థూలంగా బడ్జెట్ పరిమాణం రూ.48.21 కోట్లు. ఇందులో మొత్తం ఆదాయాన్ని రూ.32.07 లక్షల కోట్లుగా, దానిలో పన్ను ఆదాయాన్ని రూ.28.83 లక్షల కోట్లుగా చూపించారు. ఈ ఏడాది ద్రవ్యలోటు 4.9 శాతంగా ఉండవచ్చని అంచనా వేశారు. అప్పులు, పన్నేతర ఆదాయాలు రూ.16 లక్షల కోట్లుగా అంచనా కట్టారు. అదేవిధంగా నూతన పింఛన్ విధానంలో త్వరలో మార్పులు చేయనున్నట్లు తెలిపారు. బడ్జెట్‌లో రైతులు,యువతపై ఎక్కువ దృష్టి పెట్టారు. యూత్ కు 2 లక్షల కోట్లు కేటాయించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ప్రకటించారు. మొబైల్స్, బంగారంపై కస్టమ్స్ డ్యూటీని తగ్గించారు. ఆదాయపు పన్ను శ్లాబులను సవరించారు. అయితే ఉద్యోగస్థులకు పెద్దగా ఉరట కల్పించలేక పోయారు. టాప్ 500 కంపెనీలలో కోటి మంది యువతకు 12 నెలల ఇంటర్న్ షిప్ అవకాశాలు కల్పించేనున్నట్లు పేర్కొన్నారు. ఇంటర్న్ షిప్ భత్యంగా నెలకు రూ.5000, వన్ టైమ్ అసిస్టెన్స్ కింద రూ. 6000 ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇక కంపెనీలు ఇంటర్న్ షిప్ వ్యయంలో 12 శాతం భరించాల్సి ఉంటుంది. బీహార్, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిపై కూడా దృష్టి సారిస్తామని నిర్మలా సీతారామన్ అన్నారు. బీహార్ లో విమానాశ్రయాలు, మెడికల్ కాలేజ్ లు, క్రీడల మౌలిక వసతులు ప్రభుత్వం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. బీహార్, ఝార్ఖండ్, పశ్చిమ బెంగాల్, ఒడిశా, ఆందప్రదేశ్ రాష్ట్రాలను అభివృద్ధి పరుస్తామన్నారు. కాగా ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి అభివృద్ధికి రూ. 15000 కోట్లను కేటాయించారు. మొబైల్ ఫోన్లపై, యాక్ససేరీలపై, ఛార్జర్స్ పై 15 శాతం తగ్గింపు ఉంటుందన్నారు. ఉన్నత విద్య, దేశీయ సంస్థలకు రూ. 10 లక్ష ల కోట్లు కేటాయించారు. ఇకపోతే స్థూల జాతీయోత్పత్తి (జిడిపి) లోటు 4.9 శాతం ఉండగలదన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో 4.5 శాతం ఆర్థిక లోటుకే చేరుకోవాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. వచ్చే రెండేళ్లలో కోటిమంది రైతులను ప్రకృతి వ్యవసాయం దిశగా ప్రోత్సహించనున్నట్లు తెలిపారు. కూరగాయల ఉత్పత్తి పెద్దఎత్తున చేపట్టేలా క్లస్టర్లను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. కేంద్ర బడ్జెట్‌లో వ్యవసాయం, అనుబంధ రంగాలకు భారీగా కేటాయింపులు చేశారు. ముఖ్యంగా సేంద్రీయ వ్యవసాయంపై ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. వ్యవసాయం, అనుబంధ రంగాలకు రూ. 1.52 లక్షల కోట్లు కేటాయించినట్లు తెలిపారు. వచ్చే రెండేళ్లలో కోటి మంది రైతులు సేంద్రీయ వ్యవసాయంలోకి ప్రవేశించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వ్యవసాయంలో స్థిరమైన పద్ధతులు, డిజిటల్ మౌలిక సదుపాయాలు, ఉత్పత్తి పెంపుదలపై దృష్టి సారించామని.. ఆ దిశగా కార్యక్రమాలు చేపడతున్నామని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారమన్ తెలిపారు.అంతేకాదు.. వాతావరణ పరిస్థితులను తట్టుకునే, అధిక దిగుబడినిచ్చే ఉద్యానవన పంటలకు సంబంధించి 109 కొత్త వంగడాలను ప్రభుత్వం విడుదల చేయనున్నట్లు నిర్మలా సీతారామన్ తెలిపారు. వ్యసాయ రంగానికి కేటాయించిన రూ. రాష్ట్రాల భాగస్వామ్యంతో ప్రభుత్వం వ్యవసాయానికి డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్టక్చర్‌ను ప్రోత్సహిస్తుందని ప్రకటించారు. ఇక గ్రామీణాభివృద్ధి కోసం రూ. 2.66 లక్షల కోట్లు కేటాయిస్తున్నట్లు నిర్మలా సీతారామన్ ప్రకటించారు. వ్యవసాయ ఉత్పాదతకు పెంపొందించడానికి, వాతావరణాన్ని తట్టుకోగల రకాలను అభివృద్ధి చేయడానికి వ్యవసాయ పరిశోధన శాలను ఏర్పాటు చేయడంపై ప్రభుత్వం సమగ్ర సమీక్ష చేస్తుందన్నారు. ఫిబ్రవరిలో ప్రవేశపెట్టిన మధ్యంతర బ్జడెట్‌లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్.. నూనెగింజల ఉత్పత్తి కోసం ఒక వ్యూహాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. రైతుల ఆదాయం పెంచడం, వ్యవసాయ విలువను పెంచడం దిశగా ప్రయత్నాలను ముమ్మరం చేస్తున్నట్లు ప్రకటించారు. ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల మద్దతుతో పంట అనంతర కార్యకలాపాలలో పెట్టుబడులను ప్రోత్సహించడం, పాడి రైతులకు సాధికారత, నానో-డిఎపిని అన్ని వ్యవసాయ-వాతావరణ మండలాలకు విస్తరించడం, 5 ఇంటిగ్రేటెడ్ ఆక్వా పార్కుల ఏర్పాటు, ఆక్వాకల్చర్‌ను ప్రోత్సహించడానికి బ్లూ ఎకానమీ 2.0 ప్రారంభం, ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన అమలును వేగవంతం చేయడం, 11.8 కోట్ల మంది రైతులకు ప్రత్యక్ష ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందన్నారు కేంద్ర ఆర్థిక మంత్రి. చిన్న రైతును దృష్టిలో ఉంచుకుని ఆధునిక వ్యవసాయ సాంకేతికతలను ప్రోత్సహించడంపై దృష్టి పెట్టారు. చిరు ధాన్యాలను పండించడం, స్టార్టప్‌లను ప్రోత్సహించడంపైనా ఫోకస్ పెట్టింది.భారతదేశ వ్యవసాయ రంగం వారసత్వ సమస్యలలో కొట్టుమిట్టాడు తూనే ఉంది. ఇప్పటికీ దేశ జనాభాలో అధిక శాతం మంది ప్రజలు దీనిపైనే ఆధారపడి జీవిస్తున్నారు. అయినప్పటికీ, వ్యవసాయం సమర్థత లోపించి తక్కువ ఆదాయ వృత్తిగా మిగిలిపోయింది. వ్యవసాయ ఉపాధి అవకాశాలను సృష్టించడంతోపాటు వాణిజ్యీకరణ, వైవిధ్యీకరణ దిశగా పయనించాల్సిన అవసరం ఉందని నిపుణులు చెబుతున్నారు. మధ్యతరగతి ప్రజలుపై ప్రధానంగా ఫోకస్ చేయడం జరిగిందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. దేశ వ్యాప్తంగా 4.1 కోట్ల మంది యువతీ, యువకులకు లబ్ది చేకూర్చేందుకు ప్రభుత్వం ఈ రంగాలపై దృష్టి సారిస్తుందని సీతారామన్ చెప్పారు. ఈ రంగాలలో పథకాలు, చర్యలు - ప్రస్తుతం ఉన్నవి, ప్రకటించబోయేవి అన్నింటికి కలిపి ఐదు సంవత్సరాల వ్యవధిలో రూ. 2 లక్షల కోట్ల నిధులను ఖర్చు చేయనున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి ప్రకటించారు. ÷ూనున్న ఐదేళ్లలో 20 లక్షలమందికి నైపుణ్యాభివృద్ధి సంస్థల ద్వారా శిక్షణ ఇవ్వనున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి ప్రకటించారు. నైపుణ్యాభివృద్ధి కేంద్రాలకు అవసరమైన రుణ సదుపాయం కల్పిస్తామన్నారు. భారతీయ విద్యాసంస్థల్లో చదువుకునే విద్యార్థులకు 3 శాతం వడ్డీ రాయితీ కల్పిస్తామన్నారు. స్వయం ఉపాధి పొందుతున్న చేతివృత్తి మహిళలకు రుణ సాయం పెంచుతున్నట్లు ప్రకటించారు. చిన్న, మధ్యతరహా పరిశ్రమల అభివృద్ధికి ఆర్థిక సాయం అందిస్తామన్నారు. ఎంఎస్ఎంఈ క్లస్టర్లు నూతన సిడ్‌బీ బ్యాంకు బ్రాంచ్‌లు ఏర్పాటు చేస్తామన్నారు. ఎగుమతులు, ఎగుమతుల సేవలకు ప్రత్యేక ప్లాట్‌ఫాం ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. 500 పెద్ద కంపెనీల్లో కోటి మంది యువతకు ఉద్యోగాల కల్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ క్రమంలో బీహార్, ఆంధ్రప్రదేశ్‌లకు ఈ బడ్జెట్‌లో ప్రత్యేక నిధులు కేటాయించారు. ఈ నేపథ్యంలో బుద్ధగయ, రాజ్‌గిర్, వైశాలి, దర్భంగాలలో రోడ్డు కనెక్టివిటీ ప్రాజెక్టులను అభివృద్ధి చేస్తామని ఆర్థిక మంత్రి తెలిపారు. బీహార్‌లో వివిధ రహదారుల ప్రాజెక్టుల కోసం రూ.26,000 కోట్లను బడ్జెట్ ప్రతిపాదించింది. బీహార్‌కు బహుపాక్షిక అభివృద్ధి సంస్థల సహాయంతో ఆర్థిక సహాయాన్ని అందజేస్తామని చెప్పారు. బీహార్‌లో విమానాశ్రయాలు, వైద్య కళాశాలలు, క్రీడా మౌలిక సదుపాయాలను కూడా ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని వెల్లడించారు. బీహార్‌లోని పీర్‌పైంటిలో 2400 మెగావాట్ల కొత్త పవర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయడంతోపాటు విద్యుత్ ప్రాజెక్టులను రూ.21,400 కోట్లతో చేపట్టనున్నట్లు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. అదే సమయంలో ఆంధ్రప్రదేశ్‌కు రూ.15 వేల కోట్ల ఆర్థిక సాయం ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని హామీలను నెరవేర్చేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. రాష్ట్ర రాజధాని ఆవశ్యకతను గుర్తించి, బహుపాక్షిక ఏజెన్సీల ద్వారా ప్రత్యేక ఆర్థిక సహాయాన్ని అందిస్తామన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మొత్తం రూ. 15,000 కోట్లు కేటాయించబడతాయన్నారు. పోలవరం నీటిపారుదల ప్రాజెక్టుకు నిధులు సమకూర్చి పూర్తి చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆర్థిక మంత్రి తెలిపారు. ఈ క్రమంలో బీహార్, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్‌ల సర్వతోముఖాభివృద్ధికి కేంద్రం 'పూర్వోదయ' పథకాన్ని కూడా తీసుకురానుంది. తూర్పు ప్రాంతంలో పారిశ్రామిక కారిడార్ అభివృద్ధికి ప్రభుత్వం సహకరిస్తుందని సీతారామన్ చెప్పారు.న్యూఢిల్లీ,జూలై23(సూర్య వాస్తవం): కొన్ని మెరుపులు.. మరికొన్ని విరుపులు.. కొన్ని ఆశలు..మరికొన్ని ఆకాంక్షలతో ఎప్పటిలాగే ఉద్యోగుల ఇన్‌కమ్ ట్యాక్స్‌పై పెద్దగా సడలింపులు లేకుండా కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రతిపాదనలను ప్రవేశ పెట్టారు. కేంద్ర ప్రభుత్వం 9 ప్రాధాన్య అంశాల ఆధారంగా బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. ఆర్థిక వ్యవస్థలో అవకాశాలను సృష్టించడమే లక్ష్యంగా ప్రాధాన్య అంశాలను ఎంపిక చేసుకుంది. వ్యవసాయ రంగంలో ఉత్పాదకత, ఉద్యోగ కల్పన- నైపుణ్యాభివృద్ధి, సామాజిక న్యాయం, పట్టణాభివృద్ధి, ఇంధన భద్రత, మౌలిక రంగం, పరిశోధన- ఆవిష్కరణలు, తయారీ-సేవలు, తర్వాత తరం సంస్కరణలు- ఈ తొమ్మిది అంశాలను ప్రాధాన్యంగా తీసుకున్నట్లు కేంద్రం ప్రకటించింది. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వరుసగా ఏడోసారి బడ్జెట్ ప్రవేశపెడుతూ.. ఈ అంశాలను ప్రకటించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పూర్తి స్థాయి బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మంగళవారం లోక్ సభలో ప్రవేశ పెట్టారు. తొమ్మిది సూత్రాల ఆధారంగా బడ్జెట్‌రూపకల్పన చేసినట్లు చెప్పారు. వ్యవసాయ రంగంలో ఉత్పాదకత, ఉద్యోగ కల్పన, నైపుణ్యాభివృద్ధి, సామాజిక న్యాయం, పట్టణాభివృద్ధి, ఇంధన భద్రత, మౌలిక రంగం, పరిశోధన, ఆవిష్కరణలు, తయారీ,సేవలు, తర్వాతతరం సంస్కరణలు.. ఈ తొమ్మిది సూత్రాల ప్రాధాన్యంగా తీసుకుని బడ్జెట్ రూపొందించినట్లు తన ప్రసంగంలో విత్త మంత్రి ప్రకటించారు. ఇక ఈ బడ్జెట్ మొత్తంలో వివిధ రంగాలన్నింటికి కలిపి రూ.48.21 లక్షల కోట్ల కేటాయింపులు చేశారు. అంటే స్థూలంగా బడ్జెట్ పరిమాణం రూ.48.21 కోట్లు. ఇందులో మొత్తం ఆదాయాన్ని రూ.32.07 లక్షల కోట్లుగా, దానిలో పన్ను ఆదాయాన్ని రూ.28.83 లక్షల కోట్లుగా చూపించారు. ఈ ఏడాది ద్రవ్యలోటు 4.9 శాతంగా ఉండవచ్చని అంచనా వేశారు. అప్పులు, పన్నేతర ఆదాయాలు రూ.16 లక్షల కోట్లుగా అంచనా కట్టారు. అదేవిధంగా నూతన పింఛన్ విధానంలో త్వరలో మార్పులు చేయనున్నట్లు తెలిపారు. బడ్జెట్‌లో రైతులు,యువతపై ఎక్కువ దృష్టి పెట్టారు. యూత్ కు 2 లక్షల కోట్లు కేటాయించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ప్రకటించారు. మొబైల్స్, బంగారంపై కస్టమ్స్ డ్యూటీని తగ్గించారు. ఆదాయపు పన్ను శ్లాబులను సవరించారు. అయితే ఉద్యోగస్థులకు పెద్దగా ఉరట కల్పించలేక పోయారు. టాప్ 500 కంపెనీలలో కోటి మంది యువతకు 12 నెలల ఇంటర్న్ షిప్ అవకాశాలు కల్పించేనున్నట్లు పేర్కొన్నారు. ఇంటర్న్ షిప్ భత్యంగా నెలకు రూ.5000, వన్ టైమ్ అసిస్టెన్స్ కింద రూ. 6000 ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇక కంపెనీలు ఇంటర్న్ షిప్ వ్యయంలో 12 శాతం భరించాల్సి ఉంటుంది. బీహార్, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిపై కూడా దృష్టి సారిస్తామని నిర్మలా సీతారామన్ అన్నారు. బీహార్ లో విమానాశ్రయాలు, మెడికల్ కాలేజ్ లు, క్రీడల మౌలిక వసతులు ప్రభుత్వం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. బీహార్, ఝార్ఖండ్, పశ్చిమ బెంగాల్, ఒడిశా, ఆందప్రదేశ్ రాష్ట్రాలను అభివృద్ధి పరుస్తామన్నారు. కాగా ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి అభివృద్ధికి రూ. 15000 కోట్లను కేటాయించారు. మొబైల్ ఫోన్లపై, యాక్ససేరీలపై, ఛార్జర్స్ పై 15 శాతం తగ్గింపు ఉంటుందన్నారు. ఉన్నత విద్య, దేశీయ సంస్థలకు రూ. 10 లక్ష ల కోట్లు కేటాయించారు. ఇకపోతే స్థూల జాతీయోత్పత్తి (జిడిపి) లోటు 4.9 శాతం ఉండగలదన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో 4.5 శాతం ఆర్థిక లోటుకే చేరుకోవాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. వచ్చే రెండేళ్లలో కోటిమంది రైతులను ప్రకృతి వ్యవసాయం దిశగా ప్రోత్సహించనున్నట్లు తెలిపారు. కూరగాయల ఉత్పత్తి పెద్దఎత్తున చేపట్టేలా క్లస్టర్లను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. కేంద్ర బడ్జెట్‌లో వ్యవసాయం, అనుబంధ రంగాలకు భారీగా కేటాయింపులు చేశారు. ముఖ్యంగా సేంద్రీయ వ్యవసాయంపై ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. వ్యవసాయం, అనుబంధ రంగాలకు రూ. 1.52 లక్షల కోట్లు కేటాయించినట్లు తెలిపారు. వచ్చే రెండేళ్లలో కోటి మంది రైతులు సేంద్రీయ వ్యవసాయంలోకి ప్రవేశించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వ్యవసాయంలో స్థిరమైన పద్ధతులు, డిజిటల్ మౌలిక సదుపాయాలు, ఉత్పత్తి పెంపుదలపై దృష్టి సారించామని.. ఆ దిశగా కార్యక్రమాలు చేపడతున్నామని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారమన్ తెలిపారు.అంతేకాదు.. వాతావరణ పరిస్థితులను తట్టుకునే, అధిక దిగుబడినిచ్చే ఉద్యానవన పంటలకు సంబంధించి 109 కొత్త వంగడాలను ప్రభుత్వం విడుదల చేయనున్నట్లు నిర్మలా సీతారామన్ తెలిపారు. వ్యసాయ రంగానికి కేటాయించిన రూ. రాష్ట్రాల భాగస్వామ్యంతో ప్రభుత్వం వ్యవసాయానికి డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్టక్చర్‌ను ప్రోత్సహిస్తుందని ప్రకటించారు. ఇక గ్రామీణాభివృద్ధి కోసం రూ. 2.66 లక్షల కోట్లు కేటాయిస్తున్నట్లు నిర్మలా సీతారామన్ ప్రకటించారు. వ్యవసాయ ఉత్పాదతకు పెంపొందించడానికి, వాతావరణాన్ని తట్టుకోగల రకాలను అభివృద్ధి చేయడానికి వ్యవసాయ పరిశోధన శాలను ఏర్పాటు చేయడంపై ప్రభుత్వం సమగ్ర సమీక్ష చేస్తుందన్నారు. ఫిబ్రవరిలో ప్రవేశపెట్టిన మధ్యంతర బ్జడెట్‌లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్.. నూనెగింజల ఉత్పత్తి కోసం ఒక వ్యూహాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. రైతుల ఆదాయం పెంచడం, వ్యవసాయ విలువను పెంచడం దిశగా ప్రయత్నాలను ముమ్మరం చేస్తున్నట్లు ప్రకటించారు. ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల మద్దతుతో పంట అనంతర కార్యకలాపాలలో పెట్టుబడులను ప్రోత్సహించడం, పాడి రైతులకు సాధికారత, నానో-డిఎపిని అన్ని వ్యవసాయ-వాతావరణ మండలాలకు విస్తరించడం, 5 ఇంటిగ్రేటెడ్ ఆక్వా పార్కుల ఏర్పాటు, ఆక్వాకల్చర్‌ను ప్రోత్సహించడానికి బ్లూ ఎకానమీ 2.0 ప్రారంభం, ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన అమలును వేగవంతం చేయడం, 11.8 కోట్ల మంది రైతులకు ప్రత్యక్ష ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందన్నారు కేంద్ర ఆర్థిక మంత్రి. చిన్న రైతును దృష్టిలో ఉంచుకుని ఆధునిక వ్యవసాయ సాంకేతికతలను ప్రోత్సహించడంపై దృష్టి పెట్టారు. చిరు ధాన్యాలను పండించడం, స్టార్టప్‌లను ప్రోత్సహించడంపైనా ఫోకస్ పెట్టింది.భారతదేశ వ్యవసాయ రంగం వారసత్వ సమస్యలలో కొట్టుమిట్టాడు తూనే ఉంది. ఇప్పటికీ దేశ జనాభాలో అధిక శాతం మంది ప్రజలు దీనిపైనే ఆధారపడి జీవిస్తున్నారు. అయినప్పటికీ, వ్యవసాయం సమర్థత లోపించి తక్కువ ఆదాయ వృత్తిగా మిగిలిపోయింది. వ్యవసాయ ఉపాధి అవకాశాలను సృష్టించడంతోపాటు వాణిజ్యీకరణ, వైవిధ్యీకరణ దిశగా పయనించాల్సిన అవసరం ఉందని నిపుణులు చెబుతున్నారు. మధ్యతరగతి ప్రజలుపై ప్రధానంగా ఫోకస్ చేయడం జరిగిందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. దేశ వ్యాప్తంగా 4.1 కోట్ల మంది యువతీ, యువకులకు లబ్ది చేకూర్చేందుకు ప్రభుత్వం ఈ రంగాలపై దృష్టి సారిస్తుందని సీతారామన్ చెప్పారు. ఈ రంగాలలో పథకాలు, చర్యలు - ప్రస్తుతం ఉన్నవి, ప్రకటించబోయేవి అన్నింటికి కలిపి ఐదు సంవత్సరాల వ్యవధిలో రూ. 2 లక్షల కోట్ల నిధులను ఖర్చు చేయనున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి ప్రకటించారు. ÷ూనున్న ఐదేళ్లలో 20 లక్షలమందికి నైపుణ్యాభివృద్ధి సంస్థల ద్వారా శిక్షణ ఇవ్వనున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి ప్రకటించారు. నైపుణ్యాభివృద్ధి కేంద్రాలకు అవసరమైన రుణ సదుపాయం కల్పిస్తామన్నారు. భారతీయ విద్యాసంస్థల్లో చదువుకునే విద్యార్థులకు 3 శాతం వడ్డీ రాయితీ కల్పిస్తామన్నారు. స్వయం ఉపాధి పొందుతున్న చేతివృత్తి మహిళలకు రుణ సాయం పెంచుతున్నట్లు ప్రకటించారు. చిన్న, మధ్యతరహా పరిశ్రమల అభివృద్ధికి ఆర్థిక సాయం అందిస్తామన్నారు. ఎంఎస్ఎంఈ క్లస్టర్లు నూతన సిడ్‌బీ బ్యాంకు బ్రాంచ్‌లు ఏర్పాటు చేస్తామన్నారు. ఎగుమతులు, ఎగుమతుల సేవలకు ప్రత్యేక ప్లాట్‌ఫాం ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. 500 పెద్ద కంపెనీల్లో కోటి మంది యువతకు ఉద్యోగాల కల్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ క్రమంలో బీహార్, ఆంధ్రప్రదేశ్‌లకు ఈ బడ్జెట్‌లో ప్రత్యేక నిధులు కేటాయించారు. ఈ నేపథ్యంలో బుద్ధగయ, రాజ్‌గిర్, వైశాలి, దర్భంగాలలో రోడ్డు కనెక్టివిటీ ప్రాజెక్టులను అభివృద్ధి చేస్తామని ఆర్థిక మంత్రి తెలిపారు. బీహార్‌లో వివిధ రహదారుల ప్రాజెక్టుల కోసం రూ.26,000 కోట్లను బడ్జెట్ ప్రతిపాదించింది. బీహార్‌కు బహుపాక్షిక అభివృద్ధి సంస్థల సహాయంతో ఆర్థిక సహాయాన్ని అందజేస్తామని చెప్పారు. బీహార్‌లో విమానాశ్రయాలు, వైద్య కళాశాలలు, క్రీడా మౌలిక సదుపాయాలను కూడా ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని వెల్లడించారు. బీహార్‌లోని పీర్‌పైంటిలో 2400 మెగావాట్ల కొత్త పవర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయడంతోపాటు విద్యుత్ ప్రాజెక్టులను రూ.21,400 కోట్లతో చేపట్టనున్నట్లు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. అదే సమయంలో ఆంధ్రప్రదేశ్‌కు రూ.15 వేల కోట్ల ఆర్థిక సాయం ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని హామీలను నెరవేర్చేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. రాష్ట్ర రాజధాని ఆవశ్యకతను గుర్తించి, బహుపాక్షిక ఏజెన్సీల ద్వారా ప్రత్యేక ఆర్థిక సహాయాన్ని అందిస్తామన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మొత్తం రూ. 15,000 కోట్లు కేటాయించబడతాయన్నారు. పోలవరం నీటిపారుదల ప్రాజెక్టుకు నిధులు సమకూర్చి పూర్తి చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆర్థిక మంత్రి తెలిపారు. ఈ క్రమంలో బీహార్, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్‌ల సర్వతోముఖాభివృద్ధికి కేంద్రం 'పూర్వోదయ' పథకాన్ని కూడా తీసుకురానుంది. తూర్పు ప్రాంతంలో పారిశ్రామిక కారిడార్ అభివృద్ధికి ప్రభుత్వం సహకరిస్తుందని సీతారామన్ చెప్పారు.

## నీట్ పరీక్ష పేపర్‌లీక్ నిజమే

మొదటిపేజీ తరువాయి..



నిర్వహించాలన్న డిమాండ్‌ను సర్వోన్నత న్యాయస్థానం తోసిపుచ్చింది. ఝార్ఖండ్‌లోని హజారీబాగ్, బిహార్‌లోని పట్నాలోని కేంద్రాల్లో నీట్-యూజీ ప్రశ్నపత్రం లీకైందన్న మాట వాస్తవం. ఈ వ్యవహారంపై సీబీఐ దర్యాప్తు చేస్తోంది. అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం దాదాపు 155 మంది విద్యార్థులు లీక్ వల్ల లబ్దిపొందినట్లు తెలుస్తోంది. ఈ విద్యార్థులపై చర్యలు తీసుకోవాలి. పరీక్ష పవిత్రత దెబ్బతిన్నదని చెప్పేందుకు సరైన ఆధారాలు లేవు. వ్యవస్థ మొత్తం నిర్వీర్యమైందని నిర్ధారణకు రావడం ప్రస్తుత దశలో కష్టం. మళ్లీ పరీక్ష పెడితే 24 లక్షల మంది ఇబ్బంది పడతారు. వారిలో అనేకమంది వందల కి.మీల దూరం ప్రయాణం చేసి పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు అని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ పేర్కొన్నారు. ఈ ఏడాది నీట్ ప్రవేశ పరీక్ష మే 5న దేశవ్యాప్తంగా 4,750 కేంద్రాల్లో జరిగింది. దాదాపు 24 లక్షల మంది అభ్యర్థులు రాశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ సారి 67 మంది విద్యార్థులు 720కి 720 మార్కులు సాధించారు. హరియాణాలోని ఒకే పరీక్షా కేంద్రానికి చెందిన ఆరుగురు విద్యార్థులకు తొలి ర్యాంక్ రావడంతో అనుమానాలు తలెత్తాయి. ఇంత మంది టాప్ ర్యాంకును పంచుకోవడం వెనుక గ్రేస్ మార్కులు కారణమని ఇటీవల విద్యార్థులు ఆందోళన చేపట్టారు. ఈ క్రమంలోనే 'ఫిజిక్స్ వాలా' విద్యాసంస్థ వ్యవస్థాపకుడు అలఖ్ పాండేతో పాటు మరి కొందరు దీనిపై సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. వీటిపై విచారణ జరిపిన సుప్రీంకోర్టు ఇవాళ తీర్పు వెలువరించింది.

## విషాదాంతం అయిన ఎంపిడివో అదృశ్యం

మొదటిపేజీ తరువాయి..

దీనిపై గత వారం రోజులుగా ఎన్డీఆర్ఎఫ్ బలగాలు, పెనమలూరు పోలీసులు గాలింపు చేపట్టారు. ఏలూరు కాలువను పోలీసులు జల్లెడ పట్టారు. మధురానగర్ పైవంతెన పిల్లర్‌కు చిక్కుకున్న మృతదేహాన్ని గుర్తించారు. దూకిన ప్రదేశానికి కిలోమీటర్ దూరంలోనే లభ్యమైంది. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతదేహాన్ని చూసి ఎంపీడీవో కుమారులు, ఇతర కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరయ్యారు.గత కొద్ది రోజులుగా అదృశ్యమైన పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం ఎంపీడీవో మండల వెంకట వెంకటరమణ మృతదేహాన్ని మంగళవారం ఉదయం ఎస్డీఆర్ఎఫ్ బృందం గుర్తించింది. ఏలూరు కాల్వలో తూటికాడ మధ్య ఇరుక్కుని ఉన్న మృతదేహాన్ని వెంకటరమణ మృతదేహంగా పోలీసులు నిర్ధారించారు. దీంతో ఎస్డీఆర్ఎఫ్ బృందం గుర్తించింది.

## ఎపికి శుభ పరిణామం: సుజనా చౌదరి

మొదటిపేజీ తరువాయి..

తెలిపారు. చట్టం ప్రకారం రావలసిన వాటినే తెచ్చుకోనే స్తోమత లేకుండా గత ప్రభుత్వం వ్యవహరించిందని మండిపడ్డారు. లెఫ్ట్ కెనాల్ పూర్తయితే 25 నుంచి 30 వేల ఎకరాల ఆయకట్టు వస్తుందన్నారు. సంపద సృష్టించడం చంద్రబాబుకు తెలుసన్నారు. అసలు అప్పులు ఎంత ఉన్నాయో ఆర్థిక మంత్రికి తెలియడం లేదన్నారు.

## భవిష్యత్తులో కూడా అమరావతినే రాజధాని

మొదటిపేజీ తరువాయి..

వ్యాఖ్యలు చేశారు. తనకు ప్రత్యర్థి అయినప్పటికీ వైఎస్ రాజశేఖరరెడ్డి చేసిన మంచి పనులను పొగిడారని, అదీ చంద్రబాబు వ్యక్తిత్వమని కొనియాడారు. రాజకీయాల్లో ఆయనకు ఉన్న సుదీర్ఘ అనుభవంతో.. మాబోటి వాళ్ళు కూడా నేర్చుకునే అవకాశం కలుగుతుందని అన్నారు. ఆయన పాలన ఈ రాష్ట్రానికి ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఇదే సమయంలో.. ఏపీ రాజధాని అమరావతి అభివృద్ధి కోసం రూ.15 వేల కోట్లు ఇచ్చిన కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని నరేంద్ర మోదీకి పవన్ కళ్యాణ్ కృతజ్ఞతలు తెలిపారు. మరోవైపు.. కూటమి పక్ష నేతలు, కార్యకర్తలు ఓ హెచ్చరిక జారీ చేశారు. ఎవరైనా తప్పులు చేస్తే.. అది కూటమి ప్రభుత్వానికి ఇబ్బంది అవుతుందని అన్నారు. చివరికి జనసేన పార్టీకి చెందిన కార్యకర్తలైనా సరే.. తప్పు చేస్తే వారిని వదులుకోవడానికి కూడా తాను వెనుకాడనని తెగేసి చెప్పారు. ఎవరు తప్పు చేసినా తాము శిక్ష వేస్తామనే సంకేతం ప్రజలకు వెళ్లాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. చంద్రబాబు అనుభవం ఆంధ్ర రాష్ట్ర పునర్నిర్మాణానికి ఉపయోగపడుతుందని.. అందుకు తాము తప్పనిసరిగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అటు.. గత వైసీపీ పాలనపై కూడా నిప్పులు చెరిగారు. పంచాయితీలకు కేంద్రం సకాలంలో నిధులిచ్చినా.. గత ప్రభుత్వం వాటిని బదలాయించలేదని ఆరోపించారు. నిధుల బదలాయింపులో జరిగిన అవకతవకలపై కమిషన్ వేస్తామని అన్నారు. ఆంధ్రాకు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారమన్ గుడ్ న్యూస్ చెప్పారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామని, విభజన చట్టంలో పేర్కొన్న అంశాలను అమలు చేస్తామని తెలిపారు. రాష్ట్రానికి ప్రత్యేక ఆర్థిక సహకారం అందించనున్నామన్న ఆమె.. 2024-25 బడ్జెట్‌లో ఏపీ రాజధాని అమరావతి అభివృద్ధికి రూ.15వేల కోట్ల నిధులు కేటాయించనున్నట్లు ప్రకటించారు. అంతేకాదు.. పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయడానికి, పరిశ్రమల ఏర్పాటు కోసం ప్రత్యేక రాయితీలూ ఇస్తామన్నారు. విశాఖ-చెన్నై ఇండస్ట్రియల్ కారిడర్ అభివృద్ధికి.. రాయలసీమ, ప్రకాశం జిల్లా, ఉత్తరాంధ్రకు నిధులు కేటాయిస్తామని పేర్కొన్నారు.



## బంగారం, వెండిలపై సుంకం తగ్గింపు


మొదటిపేజీ తరువాయి..

రివ్యూ చేయనున్నట్లు మంత్రి ప్రకటించారు. దీంతో బంగారం ధర ఒక్కసారిగా పడిపోయింది. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రసంగం ముగిసే సమయానికి బంగారం ధర 10 గ్రాములకు దాదాపు రూ.4000 తగ్గింది. ముంబైలో బంగారం ధర రూ.3531 తగ్గింది. పూణెలో బంగారం ధర రూ.3526 తగ్గింది. జలగావ్‌లో బంగారం ధర 3వేలు తగ్గింది. గోండియాలో బంగారం ధర రూ.400, వాషిమ్‌లో రూ.2800 తగ్గింది. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈరోజు బ్జడెట్‌లో బంగారం, వెండిపై కస్టమ్స్ సుంకాన్ని తగ్గిస్తున్నట్లు ప్రకటించడంతో బంగారం, వెండి చౌకగా మారాయి. ఎందుకంటే దానిపై కస్టమ్స్ సుంకాన్ని 6శాతానికి తగ్గించారు. ఆ ప్రభావం వెంటనే బంగారం ధరలపై పడింది. బంగారం ధర రూ.4,000 తగ్గగా, వెండి ధర కూడా గణనీయంగా పడిపోయింది. ఓఅచీలో గోల్డ్ ఫ్యూచర్స్ ట్రేడింగ్ సమయంలో, మంగళవారం 10 గ్రాములకు రూ.72,850 స్థాయిని తాకింది. బంగారంపై కస్టమ్ డ్యూటీ తగ్గింపు ప్రకటన తర్వాత బాగా పడిపోయింది. ఇప్పుడు బంగారం ధర 10 గ్రాములు రూ.68,500 స్థాయికి చేరుకుంది.ఇది కూడా చదవండి: ఃబీటణ౹బి 2024: ఐదు కిలోల ఉచిత రేషన్ గడువు పెంపు.. ఎందుకో తెలుసా?ఓ వైపు బంగారం ధర తగ్గగా, మరోవైపు వెండి ధర కూడా పడిపోయింది. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)లో వెండి ధర రూ.89,015కి చేరగా, అకస్మాత్తుగా రూ.4,740 తగ్గింది. ఇప్పుడు కిలో వెండి ధర రూ.84,275 తగ్గింది.ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తన ప్రసంగంలో బంగారం, వెండిపై కస్టమ్స్ సుంకాన్ని 10 శాతం నుంచి 6 శాతానికి తగ్గించారు. ప్రాథమిక కస్టమ్ డ్యూటీ 5 శాతం, అగ్రి ఇన్‌ఫ్రా అండ్ డెవలప్‌మెంట్ సెస్ 1 శాతం. ఇది కాకుండా, ఎ÷-లాటినంపై ఇప్పుడు సుంకాన్ని 6.4 శాతానికి పెంచారు. దిగుమతి చేసుకునే ఆభరణాలపై కస్టమ్స్ సుంకాన్ని కూడా తగ్గించారు. బంగారం,వెండిపై కస్టమ్స్ సుంకం 6శాతానికి తగ్గించారు. ఇది దేశీయ ధరలను కూడా తగ్గించవచ్చు. ఇది బంగారం డిమాండ్‌ను పెంచుతుంది.

బడ్జెట్ ప్రతిపాదనలపై కాంగ్రెస్
## పెదవి విరుపు

మొదటిపేజీ తరువాయి..

ఇదొక కాపీ పేస్ట్ బడ్జెట్ అని.. కాంగ్రెస్ మేనిఫెస్టో, గత బడ్జెట్‌లను కాపీ కొట్టారని ఎక్స్ వేదికగా ఆయన విమర్శించారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సైతం విరుచుకుపడ్డారు. రాహుల్ గాంధీ తరహాలోనే.. దీనిని ఓ కాపీ పేస్ట్ బడ్జెట్‌గా అభివర్ణించారు. ఈ మోదీ ప్రభుత్వ కాపీక్యాట్ బడ్జెట్.. కాంగ్రెస్ న్యాయ అజెండాను కూడా సరిగ్గా కాపీ చేయలేకపోయిందని ఖర్గే వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు. కూటమి భాగస్వాములను మోసం చేసేందుకు, ఎన్డీఏ మనుగడ సాగిచేందుకు మోదీ ప్రభుత్వం ఈ బడ్జెట్‌లో అరకొర డబ్బులు పంచుతోందని ఆరోపించింది. ఇది దేశ ప్రగతికి ఉద్దేశించిన బడ్జెట్ కాదని.. మోదీ ప్రభుత్వాన్ని కాపాడే బడ్జెట్ అని ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. మరో కాంగ్రెస్ సీనియర్ నేత చిదంబరం కూడా ఇదొక కాపీక్యాట్ బ్జడెట్ అని పేర్కొన్నారు. బడ్జెట్ ప్రసంగంలో భాగంగా కాంగ్రెస్ మేనిఫెస్టోని చదివినందుకు నిర్మలా సీతారామన్‌కు ధన్యవాదాలను సెటైరికల్ కామెంట్ చేశారు. అప్రెంటిస్‌షిప్ పథకాన్ని కూడా కాంగ్రెస్ మేనిఫెస్టోలోని 11వ పేజీ నుంచి తీసుకున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలోని అంశాలని బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే ప్రభుత్వం కాపీ కొట్టిందని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, ఆ పార్టీ సీనియర్ నేతలు శశిథరూర్, పి.చిదంబరం అన్నారు. తమ మేనిఫెస్టో నుంచి నిర్మలా సీతారామన్ 'అప్రంటీస్ స్కీమ్'ను కాపీ కొట్టారని మల్లికార్జున్ ఖర్గే తెలిపారు. నిర్మలా సీతారామన్ 'ఇంటెర్న్‌షిప్ స్కీమ్'ను ప్రకటించారు. ఈ స్కీమ్ కింద ఫార్మల్ సెక్టార్‌లో ఫస్ట్‌టైమ్ ఉద్యోగులకు ఒక నెల వేతనం లభిస్తుంది. ఉద్యోగాన్వేషణలో ఉన్న వారు 500 టాప్-కంపెనీల్లో ఇంటర్న్‌షిప్ చేయవచ్చు. లోక్‌సభ ఎన్నికల ఫలితాల అనంతరం కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టే-2024ను ఆర్థిక మంత్రి చదివారని, అందుకు ఆమెను అభినందిస్తున్నానని పి.చిదంబరం సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పేర్కొన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలోని 30వ పేజీలో పేర్కొన్న ఎంప్లాయిమెంట్ లింక్డ్ ఇన్సెంటివ్ (ఇఒఎ)ను నిర్మలా సీతారామన్ బ్జడెట్‌లో చేర్చడం సంతోషంగా ఉందన్నారు.



కాంగ్రెస్ మేనిఫెస్టో పేజ్-11లో చెప్పిన 'ఎంప్రటీస్ స్కీమ్'ను కూడా ఆర్థిక మంత్రి బ్జడెట్‌లో ప్రవేశపెట్టారని చెప్పారు. కాంగ్రెస్ మరికొన్ని ఐడియాలను కూడా బ్జడె?ట్‌లో చేర్చారని ఆయన తెలిపారు. అయితే బ్జడెట్‌లో 'ఏంజెల్ టాక్స్'ను నిర్మలా సీతారామన్ రద్దు చేయడాన్ని ఆయన అభినందించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నో ఏళ్లుగా 'ఏంజెల్ టాక్స్'ను రద్దు చేయాలని కోరుతోందని, కాంగ్రెస్ మేనిఫెస్టో 31వ పేజీలో కాంగ్రెస్ ఇచ్చిన హామీ ఇదని చెప్పారు. కాగా, సామాన్య ప్రజానీకం సమస్యలపై బ్జడెట్‌లో పరిష్కారం కనిపించలేదని శశిథరూర్ పేర్కొన్నారు. ఎంఎన్ఆర్ఈజీఏ ఊసే లేదన్నారు. ఆదాయ అసమానతల పరిష్కారానికి బ్జడెట్‌లో చేసింది కూడా చాలా తక్కువ అని అన్నారు. ఏంజెల్ ఇన్వెస్టర్లపై పన్ను రద్దు చేయడాన్ని మాత్రం తాము స్వాగతిస్తున్నట్టు చెప్పారు.

Truth of News సూర్య వాస్తవం http://www.suryavastavam.in

# సంపాదకీయం

## నియంతల పాలనకు లోక్‌పాల్‌తోనే చెక్ !

తెలుగు రాష్ట్రాల్లో ఇప్పుడు విపక్షంలో ఉన్న బిఆర్ఎస్, వైకాపాల తీరు ఒక్కటిగానే ఉంది. ప్రభుత్వంలో ఉండగా అలానే ఉండేది. ఇద్దరి మనస్థత్వాలు ఒక్కటే అన్నది మెల్లగా ఇప్పుడు జనాలకు అర్థం అవుతోంది. అధికారంలో ఉండగా అడ్డూ అదుపు లేకుండా వ్యవహరించారు. చరిత్రలో నియంతలను చూడకున్నా.. ఎలా ఉంటారో ఈ ఇద్దరినీ చూసిన వారికి అర్థం అయివుంటుంది. తెలంగాణ సెంటిమెంట్‌ను అడ్డం పెట్టుకుని నయా నియంతలా వ్యవహరించిన కెసిఆర్ రాష్ట్రాన్ని అప్పులకుప్పగా చేసి, వ్యవస్థలను భ్రష్టు పట్టించి.. ఇప్పుడు ఎదురుదాడి విమర్శలో తప్పులను కప్పి పుచ్చుకునే తంటాలు పడుతున్నారు. అందుకే అధికార రుచి మరిగిన ఈ ఇద్దరూ ..మరోమారు అధికారంలో ఉండేలా పథకాల రచన చేసి రాష్ట్రాలను దోచేశారు. ఇబ్బడి ముబ్బడిగా అప్పులు చేసి రాష్ట్రాలను దివాళా తీయించారు. పథకాల పేరుతో నగదును దోచి పెట్టారు. చేతికి ఎముక లేదన్నట్లుగా పథకాల రూపకల్పనతో నగదు బదిలీలు చేశారు. అభివృద్ధి పేరుతో అప్పులు చేసి సంపద సృష్టించామని గొప్పలు చెప్పారు. ప్యాలెస్‌లు కట్టుకున్నారు. పేదవాడికి ఓ డబుల్ ఇల్లుకు నానా తంటాలు పడ్డా, తమకు మాత్రం రాజప్రసాదాలు కావాలని భావించారు. ఇంతగా డబ్బును వినియోగించి, ప్రజల చెమటను విలాసాలకు ఉపయోగించేశారు. కరిమింగిన వెలగపండులా ఇప్పుడు పరిస్థితి అంతా డొల్లగా మారింది. ఇద్దరూ అధికారం కోల్పోయారు. కొంత వ్యవధి తేడాల ఇద్దరూ విపక్షం లోకి వచ్చారు. ఇప్పుడు కూడా ఈ ఇద్దరి మనస్తత్వం, కార్యక్రమాలు ఒకేరీతిన ఉన్నాయి. మొగుడిని కొట్టి మొగసాలకు ఎక్కిందన్న సామెతలా..చేసిన తప్పులన్నీ చేసినానాయాగీ చేస్తున్నారు. ఎపిలో జగన్ అక్కడంతా అక్రమాలు, అహింస రాజ్యమేలుతున్నాయని గగ్గోలు పెడుతున్నారు. 40 రోజుల్లోనే ఏదో జరిగినట్లు నల్లగుడ్డలు కప్పుకుని మొక్కుబడిగా అసెంబ్లీకి రావడం,పోలీస్ అధికారులపై జులుం ప్రదర్శించ డం కూడా జరిగిపోయాయి. తనకు విపక్ష హోదా ఇవ్వడానికి భయపడుతున్నారని కూడా ఓ రాయి విసిరారు. అధికారంలో ఉన్నా, లేకున్నా హుందాతనం ప్రదర్శించడంలో అటు కెసిఆర్, ఇటు జగన్ ఇద్దరూ విఫలం అయ్యారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో అధికార మార్పిడి జరిగిన తర్వాత అప్పట్లో పరిస్థితులు ఎలా ఉండేవో ఇప్పుడు ఎలా ఉన్నాయో ప్రజలకు అర్థం అవుతోంది. ఐఎఎస్, ఐపీఎస్ అధికారులు ఇంతగా ఎందుకు దిగజారిపోయారా అని అనుమానం కలుగుతోంది. ఎపిలో జగన్ అధికారంలో ఉండగా ఒక రకమైన భయానక వాతావరణం ఉండింది. బయటకు విమర్శలు చేస్తే....యూ ట్యూబర్లపైనా కేసులు పెట్టి వేధించిన ఘటనలు చూశాం. ప్రజలంతా భయం గుప్పిట్లో బతికారు. జగన్‌తో పాటు ఆయన కోటరీలో ఉన్న వారి వల్ల అధికార యంత్రాంగం చేష్టలుడిగి చూసింది. తెలంగాణలో కూడా అధికార వ్యవస్థ భ్రష్టుపట్టి పోయింది. ఫోన్ ట్యాపింగ్‌తో ప్రత్యర్థుల ఫోన్లను ట్యాప్ చేశారు. అధికార దుర్వినియోగం విపరీతంగా సాగింది. ప్రగతి భవన్ పేరిట ప్యాలెస్‌ను పోలిన భవనాన్ని నిర్మింపజేసి అందులో నుంచి కాలు బయటపెట్టకుండా కనుసైగలతో రాష్ట్రాన్ని పాలించిన కేసీఆర్‌కు తెలంగాణ ప్రజలు తగిన గుణపాఠం చెప్పారు. అయినా ఆయనతో పాటు కొడుకు, అల్లుడి తీరులో మార్పు కనిపించడం లేదు. పాశ్చాత్తాపం కానరావడం లేదు. బటన్లు నొక్కడం వల్ల మళ్లీ అధికారంలోకి వస్తామని జగన్ నమ్మి అడ్డగోలు పనులు చేశారు. అందుకే జగన్‌ను జనం కసిగా ఓడించినా.. కారణాలు తెలుసుకోలేక పోతున్నారు. ఆత్మ విమర్శల చేసుకోవడం లేదు. రోడ్డెక్కి నానా హంగామా చేయాలని చూస్తున్నారు. అందుకే ప్రజలతో పాటు, అణచివేతకు గురైన నేతలు తమకు ఎదురైన అనుభవాలను గుర్తుచేసుకుంటూ పగ తీర్చుకోవాలని రగిలిపోతున్నారు. ఇప్పుడు ఘోర పరాజయం పాలయ్యాక కూడా గుణపాఠం నేర్చుకోకుండా నోటికి పని చెబుతున్నారు. ఈ క్రమంలోనే అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న వేళ ఢిల్లీలో ధర్నాకు దిగడానికి వెళ్లారు. పల్నాడులో జరిగిన ఓ వ్యక్తిగత హత్యను తనకు అనుకూలంగా మార్చుకోవాలని చేస్తున్న ప్రయత్నంతో ప్రజల్లో భంగపడ్డారు. ఈ హత్యపై గగ్గోలు పెడుతున్న జగన్ సొంత చిన్నాన్న హత్యను పట్టించుకోవడం లేదు. విచారణకు అడుగడు గునా అడ్డు పడ్డారు. వివేకానంద రెడ్డిని హత్య చేయించిన వారిని ముఖ్యమంత్రిగా జగన్ రక్షించారని ప్రజలు నమ్ముతున్నారు. సొంత చెల్లెళ్లు వైఎస్ షర్మిల, డాక్టర్ సునీతలు చేస్తున్న ఆరోపణలకు సమాధానం చెప్పడం లేదు. అందుకే ఆయన సొంత జిల్లా కడపలో కూడా మూడే స్థానాలు వచ్చాయి. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వంటి వారు కూడా చావుతప్పి కన్ను లొట్టబోయిన చందంగా ఆరేడు వేల స్వల్ప మెజారిటీ తో గెలిచారు. ఇంత జరిగినా జగన్ వైఖరిలో మార్పు రాకపోవడం ఆశ్చర్యంగా ఉంది. రాజకీయం గా వేసిన తప్పటడుగులను సరిచేసుకోవాలన్న ధ్యాస కానరావడం లేదు. ఇది కెసిఆర్ విషయంలోనూ వర్తిస్తుంది. చేసిన తప్పులను పక్కన పెట్టి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తూర్పార పట్టే పనిలో పడ్డారు. శాసనసభ్యుడిగా ప్రమాణస్వీకారం చేసిన జగన్ సభా కార్యక్రమాల్లో పాల్గొనకుండా నియంతలా వ్యవహరి స్తున్నారు. సభకు హాజరయ్యే విషయంలో కెసిఆర్, జగన్‌ల తీరు ఒకేలా ఉంది. తాము ఇద్దరమూ శాశ్వతంగా అధికారంలో ఉంటామని కలలు కన్నారు. అందుకే ప్యాలెస్‌లు కట్టుకున్నారు. ప్రజల ధనంతో విలాసాలు అనుభవించారు. సమాజంలో కళ్యెదురుగా హత్యలు చేసిన, చేయించిన ఘటనలు చూశాం. ప్రభుత్వ వ్యతిరేకత ఆధారంగా నే ఇటీవలి కాలంలో ప్రజలు తీర్పు ఇస్తున్నారనడానికి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రజలు ఇచ్చిన తీర్పు నిదర్శనంగ ఆచూడాలి. అలాగే ఏకపక్షంగా వెళ్లిన మోడీకి కూడా ఓటమి ఎలా ఉంటుందో రుచి చూపారు. గత ఐదేళ్ల పాలనా అనుభవాలను దృష్టిలో పెట్టుకొని కెసిఆర్, జగన్‌లు తమ విధానాలు మార్చుకోవాలి. పాశ్చాత్తాపం ప్రకటించాలి. చేసిన తప్పులకు పడే శిక్షలకు సిద్ధంగా ఉండాలి. అధికారంలో ఉండగా చేసిన తప్పులకు శిక్షలు పడాలి. అవి త్వరగా నిర్ధారణ కావాలి. లోక్‌పాల్ వంటి వ్యవస్థను ఏర్పాటు చేస్తేనే పాలకుల అవినీతిని అరికట్టగలం. వ్యవస్థను గాడిలో పెట్టుకోగలం.

# ఎమ్మెల్యే లాస్యనందితకు అసెంబ్లీ నివాళి

**సభలో సిఎం రేవంత్ సంతాప తీర్మానం**
**ఇలాంటి తీర్మానం ప్రవేశపెట్టాల్సి రావడం బాధాకరం**
**సాయన్న ఆశయాలను ముందుకు తీసుకు వెళతామని ప్రకటన**
**కెటిఆర్, పలువురు మంత్రులు, తదితరుల సంతాపం**
**31వరకు తెలంగాణ అసెంబ్లీ**
**25న బడ్జెట్ ప్రవేశపెట్టనున్న భట్టి**
**బిఎసి సమావేశంలో సమావేశాల ఎజెండా ఖరారు**

హైదరాబాద్,జూలై23 : దివంగత ఎమ్మెల్యే లాస్యనందితకు తెలంగాణ శాసనసభ ఘనంగా నివాళి అర్పించింది. బడ్జెట్ సమావేశాలు మంగళవారం ప్రారంభమయ్యాయి. సభ ప్రారంభం కాగానే.. కంటోన్మెంట్ దివంగత ఎమ్మెల్యే లాస్య నందిత మృతికి సంతాపంగా సీఎం రేవంత్‌రెడ్డి తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ ఇలాంటి బాధాకరమైన తీర్మానం ప్రవేశపెట్టాల్సి వచ్చినందుకు చింతిస్తున్నట్లు చెప్పారు. లాస్య నందిత తండ్రి సాయన్న తనకు అత్యంత సన్నిహితులు, ఆప్తులు. చాలా సంవత్సరాలు మేం కలిసి పనిచేశాం. ఎమ్మెల్యేలుగా ప్రజాక్షేత్రంలో పనిచేశాం. సాయన్న కంటోన్మెంట్ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. ఎమ్మెల్యేగా ఉన్నప్పుడే ఆయన మరణించడంతో తండ్రి వారసత్వాన్ని, బాధ్యతలను నెరవేర్చేందుకు ఆయన కుమార్తె లాస్య నందిత ప్రజాజీవితంలోకి వచ్చారు. ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత కంటోన్మెంట్ ప్రజలు, మహిళల తరఫున చిత్తశుద్ధితో పోరాడతారని భావించాం. కానీ దురదృష్టవశాత్తు రోడ్డు ప్రమాదంలో ఆమె మరణించారు. తలకు తీవ్ర గాయమై చనిపోయారని వైద్యులు చెప్పారు. ఆ కుటుంబానికి ప్రజలతో సత్సంబంధాలు ఉన్నాయి. కంటోన్మెంట్ ప్రజల హృదయాల్లో సాయన్న, లాస్య నందిత శాశ్వతంగా నిలిచిపోతారు. వారు చేయాలనుకున్న పనులను ఈ ప్రభుత్వం పూర్తిచేస్తుంది. ఆమె మృతిపట్ల సంతాపం ప్రకటిస్తున్నాను. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను అని సీఎం రేవంత్ చెప్పారు. ఏడాది వ్యవధిలోనే తండ్రీకుమార్తెలు మృతిచెందడం చాలా బాధాకరమని భారాస ఎమ్మెల్యే కేటీఆర్ అన్నారు. లాస్య నందిత మృతికి సంతాపంగా శాసనసభలో ప్రవేశపెట్టిన సంతాప తీర్మానంపై ఆయన మాట్లాడారు. సాయన్న మరణించిన తర్వాత ఆ కుటుంబానికి అండగా ఉంటామని అప్పటి సీఎం కేసీఆర్ సభలో హామీ ఇచ్చారు. దాని ప్రకారం పార్టీ నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆయన కుమార్తె లాస్య నందితకు అవకాశం కల్పించారు. రాజకీయాలకు అతీతంగా అందరితో



సాయన్న కలిసి ఉండేవారు. తండ్రి ఆశీస్సులు, పార్టీ అండతో నందిత బ్రహ్మాండమైన మెజార్టీతో గెలిచారు. ఆ తర్వాత నల్గొండ జిల్లాలో ఆమె ప్రయాణిస్తున్న వాహనానికి ప్రమాదం జరిగింది. ఆ సమయంలో లాస్య నందిత తీవ్ర మనోవేదనకు గురయ్యారు. ఆ తర్వాత ఆమె ఇంట్లో లిఫ్ట్ ప్రమాదం జరిగింది. అక్కడికి కొద్దిరోజులకే ఓఆర్ఆర్‌పై రోడ్డుప్రమాదంలో చనిపోయారు. వరుసగా పగబట్టినట్లే ఈ ఘటనలు జరిగాయి. మంచి వ్యక్తిత్వం, విద్యార్హతలు కలిగిన లాస్య నందిత ప్రజలకు ఎంతో సేవ చేస్తారని భావించాం. ఆ కుటుంబానికి అండగా ఉంటాం అని కేటీఆర్ అన్నారు. కంటోన్మెంట్‌లో తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికైన లాస్య నందిత.. తన నియోజకవర్గంలో మంచి పేరు సంపాదించాలనే తాపత్రయం, తపన ఆమెలో ఉండేదని ఎమ్మెల్యే వివేకానంద్ గౌడ్ గుర్తు చేశారు. లాస్య నందిత మన మధ్య లేకపోవడం చాలా బాధాకరం. సాయన్న తన నియోజకవర్గం పేరుతోనే పిలవబడేవారు. ఉమ్మడి రాష్ట్రంలోనూ ఆయన సుపరిచితుడు. అందరితో మంచి సంబంధాలు కలిగి ఉన్న వ్యక్తి. ఆయన బిడ్డలు కూడా ఎంతో చురుకుగా ప్రజాక్షేత్రంలో ఉండేవారు. ప్రజల మన్ననలు పొందారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత అందరిని ప్రత్యక్షంగా కలిసి, మీ అందరి సహకారం, సూచనలు, సలహాలు కావాలని అడిగేది. నియోజకవర్గంలో మంచి పేరు సంపాదించాలని తపనతో ఉండేది ఆమె అని వివేకానంద్ గౌడ్ పేర్కొన్నారు. నేను కొత్తగా ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పుడు సాయన్న సీనియర్ ఎమ్మెల్యే. హైదరాబాద్ పరిధిలోని మా 15 మంది ఎమ్మెల్యేల్లో వారు సీనియర్. ప్రభుత్వాన్ని ఈ విధంగా ప్రశ్నలు అడగాలి. ప్రజా సమస్యలు ఇలా లేవనెత్తాలని చెప్పి ప్రోత్సహించారు సాయన్న. సాయన్న ఎంతో అండగా ఉండేవారు. తనకు సాయన్న సహకారం అందించినట్లే నందితకు కూడా సహకారం అందించాలని అనుకున్నాం. కానీ ఆమె మరణించడం బాధాకరం. కవాడిగూడ కార్పొరేటర్‌గా గెలిచినప్పుడు కూడా ఆమె 150 మంది కార్పొరేటర్లతో కూడా మంచి పేరు సంపాదించుకున్నారు. జీహెచ్ఎంసీ జనరల్ బాడీ మీటింగ్‌లో కూడా లాస్య నందిత సేవలను గుర్తు చేసుకున్నారు. ఆమె ఎంతో అంకితభావంతో పని చేశారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నా. బీఆర్ఎస్ పార్టీ తరపున ఆమె కుటుంబానికి అండగా ఉంటాం అని ఎమ్మెల్యే వివేకానంద్ గౌడ్ స్పష్టం చేశారు. కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే లాస్య నందిత మన నుంచి దూరం కావడం బాధాకరమని బీఆర్ఎస్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. తొలిసారిగా అసెంబ్లీకి ఎన్నికైన లాస్య నందిత మృతి చెందడం బాధాకరం. తన తండ్రి సాయన్న ఆశయాలు నెరవేర్చాలని లాస్య నందిత రాజకీయరంగ ప్రవేశం చేశారు. లాస్యనందిత ప్రజా సేవ చేయాలనే ఆత్రుతతో ఎన్నో కార్యక్రమాలు చేపట్టింది. ఎమ్మెల్యేగా గెలిచారు. కానీ మనం నుంచి దూరమైంది. అతి చిన్న వయసులో శాసనసభలో అడుగుపెట్టిన నందితకు పెద్దలంటే ఎంతో గౌరవం ఉండేది. నిజంగా హడావిడిగా ఉంటూ సందడి చేసేది ఆమె. నందిత మృతిపట్ల సంతాపం తెలియజేస్తూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ప్రకటిస్తూ ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. పలువురు మంత్రులు, ప్రతిపక్ష నేతలు దివంగత నేత, కంటోన్మెంట్ మాజీ ఎమ్మెల్యే సాయన్న కుటుంబాన్ని గుర్తుచేసుకున్నారు. ఆమె తండ్రి దివంగత మాజీ ఎమ్మెల్యే సాయన్న చనిపోయిన ఏడాదిలోపే లాస్య కూడాచనిపోవడం చాలా బాధాకరం అన్ని విచారం వ్యక్తం చేశారు. అనంతరం స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సభను బుధవారానికి వాయిదా వేసారు. ఈ నెల 31వ తేదీ వరకు తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని బీఏసీలో నిర్ణయించారు. 25వ తేదీన బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు. 26, 28 తేదీల్లో అసెంబ్లీకి సెలవు ప్రకటించారు. 31వ తేదీన ద్రవ్య వినిమయ బిల్లుకు శాసనసభ ఆమోదం తెలుపనుంది. బుధవారం పంటల రుణమాఫీపై చర్చ జరగనున్నట్లు సమాచారం. అలాగే జాబ్యాలెండర్‌పైనా కూడా చర్చ జరుగనుంది. బీఏసీ సమావేశానికి సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్‌లు, బీఆర్ఎస్ నుంచి హరీశ్‌రావు, ప్రశాంత్ రెడ్డి, బీజేపీ నుంచి మహేశ్వర్ రెడ్డి, సీపీఐ నుంచి కూనంనేని సాంబశివరావు, ఎంఐఎం నుంచి బలాల హాజరయ్యారు. కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే లాస్య నందిత మృతిపట్ల శాసనసభ ఇవాళ సంతాపం ప్రకటించిన సంగతి తెలిసిందే. ఆమె మృతికి సంతాపంగా సభ్యులందరూ రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. అనంతరం సభను బుధవారం ఉదయం 10 గంటలకు వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రకటించారు.

# తెలంగాణ పేరు కూడా ప్రస్తావించరా?

హైదరాబాద్,జూలై23(సూర్య వాస్తవం): కేంద్ర బడ్జెట్‌లో మంత్రి నిర్మలా సీతారామన్ తెలంగాణ పేరు కనీసం కూడా ప్రస్తావించలేదని.. రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేశారని కేంద్రబడ్జెట్‌లో మొత్తంగా గుండు సున్న ఇచ్చారని మాజీ మంత్రులుసిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంతరెడ్డిలు విమర్శించారు. అసెంబ్లీ మీడియా పాయింటలో మాట్లాడుతూ... ఏపీకి అన్ని నిధులు ఇచ్చారు దానికి తాము ఏం అనటం లేదని, తెలంగాణలో కూడా 9 వెనకపడిన జిల్లాలు ఉన్నాయని.. వాటికి ఎందుకు నిధులు విడుదల చేయటం లేదని నిలదీశారు. ఇది పూర్తి నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు.కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను చూస్తే బాధ కలుగుతుందని పేర్కొన్నారు. తెలంగాణ పదమే ఉచ్ఛరించలేదు.. ఆంధ్రప్రదేశ్ పేరును అనేకసార్లు ఉచ్చరించారు అని హరీశ్‌రావు గుర్తు చేశారు. తెలంగాణ అసెంబ్లీలోని మీడియా పాయింట్ వద్ద ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డితో కలిసి హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. పోలవరం త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. ఏపీ రాజధానికి డబ్బులు ఇస్తామమన్నరు. రాయలసీమతో పాటు ఆంధ్రాలోని వెనుకబడిన జిల్లాలకు డబ్బులు ఇస్తమన్నరు. ప్రత్యేకంగా ఈ విషయాలను ప్రస్తావించడం సంతోషమే కానీ తెలంగాణ విషయం ఏమైంది. మరి ఈ ప్రభుత్వం ఏం చేస్తుంది. కేంద్రంతో సత్సంబంధాలు మెయింటెన్ చేస్తున్నాం. మోదీకి దగ్గరగా ఉన్నాం.. కేంద్ర మంత్రులను రోజు కలుస్తున్నామని చెప్పారు. కనీసం తెలంగాణ ప్రస్తావన కూడా లేదు. బీజేపీ, కాంగ్రెస్ కలిసి తెలంగాణకు అన్యాయం చేశారని హరీశ్‌రావు ఆగ్రహం వెలిబుచ్చారు. తెలంగాణలో కూడా వెనుకబడిన జిల్లాలు ఉన్నాయి. విభజన చట్టం ప్రకారం తెలంగాణలో 9 జిల్లాలు వెనుకబడి ఉన్నాయి. కేంద్ర మంత్రులుగా ఉన్న కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఎందుకు చొరవ చూపడం లేదు. తెలంగాణలోని వెనుకబడిన జిల్లాలకు ఎందుకు మొండి చేయి చూపుతున్నారు. తెలంగాణ ప్రజలంటే కేంద్రానికి, బీజేపీకి ఎందుకింత నిర్లక్ష్యం. పాలమూరు ఎత్తిపోతలకు జాతీయ హోదా ఇవ్వొచ్చు కదా..? జాతీయ ప్రాజెక్టు ఊసేలేదు. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, వరంగల్ కోచ్ ఫ్యాక్టరీ ప్రస్తావన లేనే లేదు. తెలంగాణకు మొత్తానికి గుండు సున్నా ఇచ్చారు. తెలంగాణకు బీజేపీ ప్రభుత్వం తీరని అన్యాయం చేయడం జరిగింది. తెలంగాణ నుంచి ఎన్నికైన 8 మంది బీజేపీ ఎంపీలు.. తెలంగాణకు నిధుల్లో వాటా తేవాలని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తుందని హరీశ్‌రావు స్పష్టం చేశారు. ఇకపోతే శాసనసభ సమయాన్ని వాళ్ల పథకాల్లాగే ఎత్తేస్తున్నారని దుయ్యబట్టారు. నాలుగు రోజుల్లో బడ్జెట్ సమావేశాలు ముగించాలని చూస్తున్నారని చెప్పారు. గతంలో వీరే 15 రోజులు ఉండాలని డిమాండ్ చేసేవారని గుర్తుచేశారు. నిరుద్యోగుల ఎజెండా పెట్టాలని బీఆర్ఎస్ పార్టీ తరఫున తాము అడిగామన్నారు. తెలంగాణ గవర్నర్ దృష్టికి కూడా తీసుకెళ్లామన్నారు. కాంగ్రెస్ గవర్నమెంట్ వచ్చాక దారుణాలు, దొంగతనాలు జరుగుతున్నాయని విమర్శించారు. ఆరు గ్యారెంటీల మీద చర్చ పెట్టాలని తాము అడిగామని చెప్పారు. రుణమాఫీ మీద మొదటి సంతకం అన్నారని... ఇప్పుడు అందరికి ఇవ్వకుండాసీఎం రేవంత్‌రెడ్డి మోసం చేస్తున్నారని ధ్వజమెత్తారు. పల్లె ప్రగతి పట్టణ ప్రగతి గాలికి వదిలేశారన్నారు. రాష్ట్రం మొత్తం విష జ్వరాలు ఉన్నాయన్నారు. లోకల్ బాడీలకి ఒక్క రూపాయి ఎందుకు ఇవ్వటం లేదని ప్రశ్నించారు. ఫీజు రియింబర్స్ మెంట్ ఇవ్వటం లేదని.. మొత్తం 9 అంశాల మీద చర్చ పెట్టాలి అడిగామని హరీశ్‌రావు గుర్తుచేశారు. గతంలో బడ్జెట్‌పై 4 నుంచి 8 రోజుల వరకు మాట్లాడిన సందర్భాలున్నాయి. మొత్తం పద్దులపై రెండు రోజుల్లో చర్చ జరగాలట. 15 డిమాండ్లపై ఒక్క రోజులోనే చర్చ పూర్తి చేయాలట. బ్జడెట్ మీద కూడా ఒకే రోజు చర్చ చేపట్టి, అదే రోజు సమాధానం ఇస్తారట. ఎన్నికల హామీలపై శాసనసభలో కూడా చర్చించడానికి ఈ ప్రభుత్వం సిద్ధంగా లేదు అని హరీశ్‌రావు మండిపడ్డారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు.. ఇదే కాంగ్రెస్ పార్టీ నాయకులు 10 రోజులు, 12 రోజులేనా సభ అని మాట్లాడారు. ఇప్పుడేమో నాలుగు రోజులకు కుదించేస్తున్నారు. జాబ్ క్యాలెండర్, గ్రూప్ -2, 3 పోస్టులు పెంచాలని, వీటిపై చర్చ పెట్టాలని స్పీకర్ ముందు ప్రతిపాదన పెట్టాం. తెలంగాణలోని లక్షలాది మంది నిరుద్యోగ యువతీయువకులను కాంగ్రెస్ పార్టీ మోసం చేసింది. నిరుద్యోగులపై అక్రమ కేసులు పెడుతున్నారు. నిరుద్యోగు సమస్యలపైనే చర్చ చేపట్టాలని మేం గట్టిగా డిమాండ్ చేశాం. ఇదే విషయాన్ని మొన్న గవర్నర్‌కు కూడా చెప్పామని హరీశ్‌రావు గుర్తు చేశారు.శాంతి భద్రత నిర్వహణలో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం చెందింది. మర్డర్లు, అత్యాచారాలు, చైన్ స్నాచింగ్‌లు పెరిగాయి. గత పదేండ్లు రాష్ట్రంలో శాంతిభద్రతల నిర్వహణ బాగుండే. ఈ ఏడు నెలల కాలంలో మాత్రం భయపడే పరిస్థితితులు వచ్చాయి. చేనేత కార్మికుల ఆత్మహత్యలు, వీరి విషయంలో ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిపై చర్చ చేపట్టాలని డిమాండ్ చేశాం. ఆరు గ్యారెంటీలు 100 రోజుల్లో అమలు చేస్తామని, చట్టబద్దత తెస్తామని చెప్పారు. మన ఊరు మన బడి కార్యక్రమాలను ఆపేశారు. పెండింగ్ బిల్లులు త్వరగా మంజూరు చేయాలని కోరామని హరీశ్‌రావు తెలిపారు. తెలుగు కోడలు నిర్మలా సీతారామన్ తెలంగాణ రాష్ట్రానికి తీరని అన్యాయం చేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. ఈసారికూడా ఏమైనా భారీగా నిధులు కేటాయిస్తారని ఆశించాం.. దక్కింది శూన్యం అని కేటీఆర్ అన్నారు. కేంద్ర బడ్జెట్‌పై కేటీఆర్ స్పందిస్తూ.. బడ్జెట్ మొత్తంలో తెలంగాణ ప్రస్తావన లేకపోవడం బాధాకరమన్నారు. రూ. 48 లక్షలు ఇరవై ఒక్కవేల కోట్లతో బడ్జెట్ పెట్టినప్పటికీ కేవలం కొన్ని రాష్ట్రాలకు మాత్రమే పెద్దపీట వేశారు. తెలంగాణకు మరొకసారి దక్కింది గుండు సున్నానే అని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్విజన చట్టంలో దాదాపు 35 హామీల పైన నిర్ణయం తీసుకోవాలని గతంలో కేసీఆర్ కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. అనేకసార్లు అభ్యర్థిస్తూ లేఖలు కూడా రాశాం. ములుగు యూనివర్సిటీకి అదనపునిధులు, బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ.. కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఊసే లేదు. రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టుకు జాతీయ హోదా ఎన్నిసార్లు అడిగినా పట్టించుకోలేవటం లేదు అని కేటీఆర్ తెలిపారు. ఐఐఎం సహా నేషనల్ ఇన్‌స్టిట్యూట్స్ వంటి కేంద్ర జాతీయ సంస్థలను ఇవ్వమని మేము కోరినప్పటికీ ఒక్కటి కూడా ఇవ్వలేదు. తెలంగాణ నుంచి ముంబై- నాగపూర్, బెంగళూరు- చెన్నై వంటి మార్గాల్లో పారిశ్రామిక కారిడార్లకు నిధులు అడిగినప్పటికీ వాటి గురించి స్పందన లేదు. మెగా పవర్ లూమ్ క్లస్టర్‌తో పాటు నూతన హ్యాండ్లూమ్ క్లస్టర్ ఏర్పాటు చేయాలని అడిగిన కూడా కేంద్రం స్పందించలేదన్నారు.

## బడ్జెట్‌లో తెలంగాణపై వివక్ష..కక్ష

**తెలంగాణ పదం లేకుండానే బడ్జెట్**
**పలుమార్లు ప్రధానికి కలిసి కోరినా గుండుసున్నా**
**తెలంగాణపై ఉన్న కక్షను బయట పెట్టుకున్న మోడీ**
**పోలవరం కోసం నిధులు ఇచ్చి...పాలమూరుకు ఇవ్వరా**
**విభజన చట్టంలో తెలంగాణకు ఎందుకీ అన్యాయం**
**తెలంగాణకు అన్యాయంపై అసెంబ్లీలో తీర్మానం**
**పార్లమెంటులో ఎంపిలు నిరసన తెలియచేస్తాం**
**కిషన్‌రెడ్డి రాజీనామాచేసి నిజాయితీ నిరూపించుకోవాలి**
**బడ్జెట్ కేటాయింపులపై సిఎం రేవంత్ రెడ్డి తీవ్ర విమర్శలు**
**బడ్జెట్‌లో తెలంగాణకు తీరని అన్యాయం**
**ఎపి, బీహార్‌లకోసమే బడ్జెట్ పెట్టారు**
**మండిపడ్డ కాంగ్రెస్ తెలంగాణ ఎంపిలు**

హైదరాబాద్,జూలై23(సూర్య వాస్తవం): కేంద్రం ప్రవేశపెట్టిన వికసిత్ భారత్ 2047 బడ్జెట్‌లో తెలంగాణ పట్ల వివక్ష తో పాటు కక్షను కూడా ప్రదర్శించారని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. గతంలో ఎప్పుడూ ఇంతగా దగా జరగలేదన్నారు. తాము పలుమార్లు ప్రధానిని, కేంద్రమంత్రులను కలసి విన్నివించినా..ప్రధాని మోడీ పెద్దన్నగా అండగా ఉండాలని కోరినా తీవ్ర నిర్లక్ష్యం చూపారని మండిపడ్డారు. దీనిపై రేపటి శాసనసభలో కేంద్రానికి వ్యతిరేకంగా తీర్మానం చేస్తామని అన్నారు. అలాగే తమ నిరసనలు కొనసాగిస్తా మని అన్నారు. 8 సీట్లు ఇచ్చిన తెలంగాణ ప్రజల పట్ల మోడీ కక్ష సాధింపు చర్యలకు దిగారని, ఇందుకు నిరసనగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మంగళవారం మంత్రులు పొన్నం పరభాకర్, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, శ్రీధర్‌బాబు తదితరులతో కలసి కేంద్ర బడ్జెట్‌పై ఆయన మీడియాతో మాట్లాడారు. బడ్జెట్‌లో తెలంగాణ అనే పదాన్నే నిషేధించారని మండిపడ్డారు. 'మా ప్రభుత్వంలోని మంత్రులు 18 సార్లు ఢిల్లీకి వెళ్లారు. తెలంగాణకు అవసరమైన నిధులు ఇవ్వాలని స్వయంగా నేను ప్రధానికి విజ్ఞప్తి చేశా. కానీ, తెలంగాణ పదం పలకడానికి కేంద్రం ఇష్టపడటం లేదు. మొదటి నుంచి ప్రధాని మోదీ తెలంగాణ పట్ల కక్ష కట్టారు. ఇప్పటి వరకు ఆర్ఆర్ఆర్‌కు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. ఏ రంగానికీ సహకారం అందించలేదు. వికసిత్ భారత్‌లో తెలంగాణ భాగం కాదని



ప్రధాని అనుకుంటున్నారు. బడ్జెట్‌లో బిహార్, ఏపీని మాత్రమే పట్టించుకున్నారు. ఇతర రాష్ట్రాలను పట్టించుకోలేదు. 8 సీట్లు ఇచ్చి తెలంగాణ ప్రజలు భాజపా పట్ల వివక్ష చూపలేదు. 8 సీట్లు ఇవ్వడం వల్లే మోదీ ప్రధాని కుర్చీలో ఉన్నారు. తెలంగాణకు ఐఐఎం ఇవ్వలేమని కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ లేఖ రాశారు. అలాంటప్పుడు కేంద్రమంత్రిగా కిషన్‌రెడ్డి ఎందుకు కొనసాగుతున్నారు? కేంద్రమంత్రి పదవి కోసం కిషన్‌రెడ్డి.. తెలంగాణ హక్కులను మోదీ వద్ద తాకట్టుపెట్టి ప్రజలను మోసం చేస్తున్నారు. పోలవరానికి నిధులిచ్చిన కేంద్రం.. పాలమూరు-రంగారెడ్డికి ఎందుకు నిధులు ఇవ్వట్లేదు?తెలంగాణపై కేంద్రం చూపించే వివక్ష మంచిది కాదు'అని సీఎం రేవంత్ అన్నారు. తెలంగాణకు ఎలాంటి కేటాయింపులు లేకపోవడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో స్పందించారు. తెలంగాణ పట్ల కేంద్రం వివక్ష చూపిందని మండిపడ్డారు. తెలంగాణపై కేంద్రం కక్ష సాధించినట్లుందని.. బడ్జెట్ కేటాయింపుల్లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. ' ప్రధాని తెలంగాణకు వస్తే స్వాగతం పలికి పెద్దన్న పాత్ర పోషించమని అడిగాను. పెద్దన్నలా ఉండాల్సిన ప్రధానికి ఇది సరికాదు. ఢిల్లీకి వెళ్లి కేంద్రాన్ని నిధులు అడిగాం. ప్రధాని మోదీని నేనే మూడుసార్లు కలిసి అడిగాను. కేంద్ర, రాష్ట్ర సంబంధాలను మెరుగుపరుద్దామని ప్రధానితో చెప్పాను. అయినా తెలంగాణకు అన్యాయం జరిగింది. మా మంత్రులు కూడా కేంద్ర మంత్రులను కలిశారు. 18 సార్లు ఢిల్లీ వెళ్లి నిధులు ఇవ్వాలని కోరాం.. తెలంగాణ ఏర్పాటు పట్ల మోదీకి ఉన్న కక్షను మరోసారి చాటారు' అని రేవంత్ తీవ్ర విమర్శలు గుప్పించారు. ఏపీకి ఎన్నిరకాలుగా కేటాయింపులు చేయాలో అన్ని రకాలుగా కేటాయించారు. ఏపీకి ఎందుకు నిధులు ఇస్తున్నారు..? అని మేం అడగడం లేదు. పునర్విభజన చట్టంలో పేర్కొన్నట్టు ఏపీకి నిధులు కేటాయించారు. తెలంగాణ విషయంలో ఇంత కక్ష ఎందుకు?. గుజరాత్‌కు ఎలా నిధులు కేటాయించారో,మూసీకి అలా నిధులు కేటాయించామని ప్రధాని మోదీని అడిగాను. హైదరాబాద్‌కు నిధులు ఇస్తే దేశ ఎకానమికి ఉపయోగపడుతుందని మోదీకి వివరించాను. పదేండ్లలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యంతో ఐటీఐఆర్ కారిడార్ మరుగున పడింది. సబ్ కా సాత్ సబ్ కా వికాస్ స్లోగన్ బోగస్ అని బీజేపీ నిరూపించింది. వికసిత్ భారత్‌లో మా రాష్ట్రం ఉండదా?' అని కేంద్రంపై రేవంత్ ప్రశ్నల వర్షం కురిపించారు. 'కేంద్ర బడ్జెట్ కుర్చీ బచావో బడ్జెట్‌లాగా ఉంది. ఇంత కక్షపూరిత బడ్జెట్ గతంలో ఎప్పుడూ లేదు. తెలంగాణ ఓట్లు, సీట్లు మాత్రమే బీజేపీకి కావాలని ఎన్నికల ముందే చెప్పాను. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి బాధ్యత వహించి మోదీ మంత్రివర్గం నుంచి తప్పుకోవాలి. ప్రతి రాష్ట్రంలో ఐఐఎం ఉంది. తెలంగాణకి ఇవ్వండి అని లేఖ రాశాను. తెలంగాణకు ఐఐఎం ఇవ్వము అని ధర్మేంద్ర ప్రధాన్ మూడు రోజుల క్రితం లేఖ రాశారు. కేంద్ర బడ్జెట్ ఏపీ, బీహార్ కోసమే పెట్టినట్టు ఉంది. కుర్చీ లాలూచీలో తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీశారు. మా ఎంపీలతో పార్లమెంట్‌లో నిరసన తెలియచేస్తాం. తెలంగాణకి అన్యాయం జరుగుతుంటే తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు చూస్తూ ఊరుకోరు. ఏపీ పునర్విభజన చట్టంలో ఏపీకి ఇవ్వాల్సిన అంశాలతో పాటు తెలంగాణకి ఇవ్వాల్సిన అంశాలు ఉన్నాయి. బడ్జెట్ సవరించే అవకాశం ఉంది. బడ్జెట్ సవరించి మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ, ఫార్మా విలేజ్ నిర్మాణం కోసం నిధులు ఇవ్వాలి. బీజేపీ చేతకానీ తనం, బానిస మనస్తత్వం వల్ల తెలంగాణ అన్యాయం అవుతోంది' అని కేంద్రంపై రేవంత్ మండిపడ్డారు. కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం చేశారని కాంగ్రెస్ ఎంపీలు మల్లు రవి, కడియం కావ్య, గడ్డం వంశీకృష్ణలు అన్నారు. ఆంధ్రప్రదేశ్, బీహార్ రాష్ట్రాల కోసమే బడ్జెట్ పెట్టినట్లు ఉందని విమర్శించారు. వాళ్ల ప్రభుత్వాన్ని కాపాడుకునేందుకే రెండు రాష్ట్రాలకు కేటాయింపులు చేశారని మండిపడ్డారు. ఢిల్లీ వేదికగా మల్లు రవి మీడియాతో మాట్లాడుతూ... విభజన చట్టం గురించి చాలాసార్లు ప్రస్తావించారు కానీ తెలంగాణ అన్న పదం కూడా వాడలేదని ధ్వజమెత్తారు. హైదరాబాద్ మినహా 9 జిల్లాలు వెనుకబడిన జిల్లాలుగా గుర్తించినప్పటికి తెలంగాణకు కేటాయింపులు లేవని.. ఈవిషయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు నిధులు కేటాయించడంలో తమకు అభ్యంతరం లేదు, కానీ తెలంగాణకు కేటాయింపులు లేకపోవడం బాధాకరమని చెప్పారు. పాలమూరు జాతీయ ప్రాజెక్టుగా గుర్తించి పూర్తిచేయాలని సీఎం, మంత్రులు విజ్ఞప్తి చేసిన పట్టించుకోలేదని అన్నారు. విభజన చట్టంలో తెలంగాణకు ఇచ్చిన హామీల ప్రస్తావన లేకపోవడం దారుణమని మండిపడ్డారు. తెలంగాణ నుంచి 8 మంది బీజేపీ ఎంపీలు గెలిచారని, ఇద్దరు మంత్రులు ఉన్నారు అయిన తెలంగాణకు దక్కింది ఏం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజలకు బీజేపీ ఎంపీలు ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీకి బుద్ధిచెప్పాలని అన్నారు. తెలంగాణ హక్కుల సాధనకు అందరూ ఎంపీలు కలిసికట్టుగా పోరాడేందుకు ముందుకు రావాలని డిమాండ్ చేశారు. బీజేపీ, ఎంఐఎం ఎంపీలను కలిసి ఉమ్మడి పోరటాలపై చర్చిస్తామని తెలిపారు. తెలంగాణ హక్కుల సాధనకు అలుపులేని పోరాటం చేస్తామని ఎంపీ మల్లు రవి పేర్కొన్నారు. కేంద్ర బడ్జెట్ తెలంగాణకు తీరని అన్యాయం జరిగిందని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ అన్నారు. తెలంగాణకు కేటాయింపుల్లో కేంద్రంలోని బీజేపీ పూర్తిగా విఫలమైందన్నారు వంశీకృష్ణ. తెలం గాణ ప్రజలకు బీజేపీ ఎంపీలను సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర విభజన సందర్భంగా తెలంగాణకు ఇచ్చిన హామీలపై ఎలాంటి కేటాయింపులు లేవని అన్నారు. బ్జడెట్ లో తెలంగాణ విభజన హామీల ప్రస్తావన లేకపోవడం బాధాకరం అన్నారు. గత పదేండ్లలో బీజేపీ, బీఆర్ ఎస్ లు రాష్ట్రానికి తీరని అన్యాయం చేశాయన్నారు ఎంపీ వంశీకృష్ణ. మంగళవారం ప్రవేశపెట్టిన బ్జడెట్? పూర్తి పొలిటికల్ బ్జడెట్ అన్నారు ఎంపీ వంశీకృష్ణ.బీజేపీకి మద్దతిస్తున్నందుకే ఆంధప్రదేశ్,బీహార రాష్ట్రాలకు నిధులు వరద పారించారన్నారు. దేశంలో నిరుద్యోగం భారీగా పెరిగిపోయిం దన్నారు. బడ్జెట్ లో యువతను పూర్తిగా విస్మరించారని ఆరోపించారు. పార్లమెంట్ లో కొట్లాడి తెలంగాణకు నిధులు తెస్తామన్నారు పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ.

## చిన్నారి పై అత్యాచారయత్నం...

రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని సిద్ధాంతి బస్తీలో దారుణం చోటుచేసుకుంది. అన్యం పుణ్యం ఎరుగని నాలుగు సంవత్సరాల చిన్నారిపై ఓ కామాంధుడు అత్యాచారం చేసేందుకు ఒడి కట్టాడు... సభ్య సమాజం సిగ్గుపడే లాంటి ఈ దారుణమైన ఘటనకు సంబంధించిన స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం. మహబూబ్నగర్ ప్రాంతానికి చెందిన ఆంజనేయులు అనే యువకుడు కొంతకాలం క్రితం బ్రతుకు దరువు కోసం శంషాబాద్ వచ్చాడు. సిద్ధంతి బస్తీలోని ఓ ఇంట్లో అద్దెకు ఉంటూ సెక్యూరిటీ గార్డుగా ఉద్యోగం చేస్తున్నాడు. అయితే ఇతడు ఉంటున్న భవనంలోనే చిన్నారి తల్లిదండ్రులు అద్దెకు ఉంటున్నారు. చిన్నారి తల్లిదండ్రులు లేని సమయం చూసిన కామాంధుడు చిన్నారికి మాయమాటలు చెప్పి తాను ఉంటున్న గదిలోకి తీసుకెళ్లాడు. అన్యం పుణ్యం ఎరుగని చిన్నారి పై అత్యాచారం చేసేందుకు ప్రయత్నించాడు. దీంతో చిన్నారి అరుపులు కేకలు వేయడంతో భయపడి బయటకు పరుగులు తీశాడు నిందితుడు. చుట్టుపక్కల వాళ్లు వచ్చి చూస్తేసరికి చిన్నారి ఎక్కి ఎక్కి ఏడుస్తూ ఏం జరిగిందో చెప్పడం కూడా రాక దిక్కులు చూస్తూ ఉండిపోయింది. గమనించిన స్థానికులు నిందితుడు ఆంజనేయులుకు దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. సభ్య సమాజం సిగ్గుపడే లాంటి ఈ ఘటన పునారావృత్తం కాకుండా నిందితుడికి కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు పోలీసులను వేడుకుంటున్నారు.

## శ్రీశైలం జలాశయానికి భారీగా వరద నీరు

శ్రీశైలం జలాశయానికి భారీగా కొనసాగుతున్న వరద నీరు వచ్చి చేరుతుంది. అధికారులు తెలిపిన వివరాల మేరకు 1లక్ష 49వేల 647 క్యూసెక్కులు ఇన్ ఫ్లో ఉందని తెలిపారు. శ్రీశైలం డ్యాం పూర్తి స్థాయి నీటిమట్టం 885 అడుగులు ఉండగా ప్రస్తుతం : 838.90 అడుగులు ఎత్తుకు నీళ్లు చేరాయి. డ్యామ్ లో పూర్తిస్థాయి నీటి నిల్వ 215.8070 టీఎంసీలు ప్రస్తుతం : 60.2171 టీఎంసీలు నీరు నిలువ ఉన్నట్లు అధికారి తెలిపారు. కుడి,ఎడమ జలవిద్యుత్ కేంద్రలలో విద్యుత్ ఉత్పత్తి నిలిపివేశారు.

## కేంద్ర బడ్జెట్ కాదు ఎన్నికల మేనిఫెస్టో: వైయస్ షర్మిల

విజయవాడ ప్రతినిధి.సూర్య వాస్తవం.

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్ర విమర్శలు గుప్పించారు. కేంద్ర బడ్జెట్ ఎన్నికల మేనిఫెస్టో అనడం కరెక్ట్ అని విమర్శించారు. ఎన్నికల్లో హామీలు ఇచ్చిన విధంగా బడ్జెట్‌ను కూడా ఇష్టం వచ్చినట్లుగా ప్రకటించారని మండిపడ్డారు. ఇది బడ్జెట్ నా.. లేదా ఎన్నికల హామీలా అనేది బీజేపీ పెద్దలు చెప్పాలని ప్రశ్నించారు.బడ్జెట్ ప్రవేశపెట్టక ముందు సీఎం చంద్రబాబు లక్ష కోట్ల రూపాయలు అవసరమని చెప్పారని.. అసలు ఆ లక్ష కోట్లు అనే లెక్కలు ఎలా వేశారో తమకు అర్ధం కాలేదన్నారు. విభజన చట్టంలోని అంశాలు



అమలుకు రూ.12 నుంచి రూ.15 లక్షల కోట్లు అవసరమని తెలిపారు. చంద్రబాబు ఇవేమీ పట్టించుకోకుండా ఏడాదికి లక్ష కోట్ల చొప్పున ఐదేళ్లకు రూ. 5 లక్షల కోట్లు చాలని చెప్పారని అన్నారు. అమరావతి రాజధానికి కేవలం రూ.15వేల కోట్లు ఇస్తున్నట్లు ఎలా చెప్పారని ప్రశ్నించారు. పోలవరం ప్రాజెక్టును కేంద్రం పూర్తి చేసే బాధ్యత తీసుకుంటుందని తెలిపారు.వెనుకబడ్డ ప్రాంతాలకు నిధులు అన్న వారు.. ఎప్పుడెప్పుడు ఎంత ఇస్తారో చెప్పలేదు. దీనిపై చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లకు అయినా సమాచారం ఉందా..? అసలు మానేసి కొసరు ఇచ్చినట్లుగా ఈ బడ్జెట్ గణాంకాలు ఉన్నాయి. ప్రత్యేక హెూదా గురించి ఇప్పుడు కూడా ఎందుకు మాట్లాడటం లేదు. తిరుపతిలో సభ పెట్టి పదేళ్లు హెూదా అని ప్రధానమంత్రి నరేంద్రమోదీ హామీ ఇచ్చింది నిజం కాదా..? ఆ మాటను నిలబెట్టుకోవడం లేదని మీరే చెబుతున్నారా..? కనీస ప్రస్తావన కూడా బడ్జెట్‌లో లేదంటే మీరు మోసం చేసినట్లు కాదా..? రాష్ట్రానికి ప్రత్యేక హెూదా ఊపిరి లాంటింది.. ప్రజల హక్కు. పార్లమెంట్ యాక్ట్ అయినప్పుడు అమలు చేయాల్సిన బాధ్యత బీజేపీపై లేదా..? హెూదా లేకుంటే.. పరిశ్రమలు రాష్ట్రానికి ఎందుకు వస్తాయి. ఈ పదేళ్లల్లో కొత్తగా పది పరిశ్రమలు కూడా రాలేదు. హెూదా లేకుండా ముష్టి పడేస్తామంటే మేము పండుగ చేసుకోవాలా" అని షర్మిల ప్రశ్నించారు.

## నేటి నుంచి శీతల గంగమ్మ జాతర



సిద్దవటం సూర్యవాస్తవం

వంటి మండలంలోని మాధవరం-1 గ్రామ పంచాయతీ పరిదిలో ఉన్న పార్వతీపురం గ్రామంలో వెలసిన శ్రీ శీతల గంగమ్మ అమ్మవారి 21వ జాతర మహెూత్సవ కార్యక్రమం బుధవారం నుంచి జరుగునని దేవస్థానం కమిటీ వారు మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా శీతల గంగమ్మ అమ్మవారి జాతరను పురస్కరించుకొని అమ్మవారి గుడిని రంగు రంగులతో అలంకరించి తిరుణాలకు ముస్తాబు చేశారు. బుధవారం అమ్మవారికి పాలాభిషేకం, అలంకరణ, పొంగళ్లు. శక్తి పూజ వంటి కార్యక్రమాలు జరుగున్నారు. వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలను అందజేస్తామన్నారు. రాత్రి అమ్మవారి కథ. అమ్మవారి ప్రతిమను ఊరేగింపుగా గుడికి చేరుతుందన్నారు. గురువారం అమ్మవారికి అభిషేకం, అలంకరణ, అమ్మవారి దర్శనం, పొంగళ్ళు, నైవేద్యం వంటి పూజలు జరుగున్నారు. సాయంత్ర అమ్మవారి ఊరేగింపు కార్యక్రమం జరుగున్నారు. గ్రామ పొలిమేరలో అమ్మవారి ప్రతిమను నిమజ్జనం చేస్తారని కమిటీ వారు తెలిపారు. కావున గ్రామ పంచాయతీలోని రామక్రిష్ణాపురం, వెంకటేశ్వరపురం, మాధవరం-1, రెడ్డినగర్ ఎస్ ఆర్ నగర్, బంగారుపేట, లక్ష్మీపురం, అలీనగర్, బెడుసుపల్లె కాలనీ, మహబూబ్ నగర్ గ్రామాల ప్రజలతో పాటు మండలంలోని చుట్టు పక్కల గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చి అమ్మవారిని దర్శించుకొని ఆమె కృపకు పాత్రులగుదురని కమిటీ వారు తెలిపారు.

## బి.సి. సంక్షేమ అధికారి వెంకటలక్ష్మి అవినీతిపై సమగ్ర విచారణ జరిపించాలి

కర్నూలు (సూర్య వాస్తవం):

బి.సి. సంక్షేమ అధికారి వెంకటలక్ష్మి అవినీతిపై సమగ్ర విచారణ జరిపించాలని యస్సీ యస్టీ బిసి మైనార్టీ మహిళా ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షురాలు నంది విజయలక్ష్మి డిమాండ్ చేశారు. యస్సీ యస్టీ బిసి మైనార్టీ మహిళా ఐక్య వేదిక జిల్లా అధ్యక్షురాలు పాలెం రాధ అధ్యక్షతన కర్నూలు జిల్లా కలెక్టరు కార్యాలయం ముందు నేడు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నంది విజయలక్ష్మి మాట్లాడుతూ సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థుల కడుపు కొడుతూ వార్డెన్ల దగ్గర నుండి ముడుపులు దండుకుంటున్న బి.సి సంక్షేమ అధికారి వెంకటలక్ష్మి అవినీతిని ఆధారాలతో సహా నిరూపించడానికి యస్సీ యస్టీ బిసి మైనార్టీ మహిళా ఐక్య వేదిక సిద్ధంగా ఉందని ఆమె అన్నారు. జిల్లా కలెక్టరు గారు వెంకటలక్ష్మి ని పదవి నుండి తప్పించి విచారణ చేపడితే, ముడుపులు చెల్లించిన వార్డెన్లు, తన సొంత శాఖ ఉద్యోగులు అందరూ కూడా విచారణ లో పాల్గొని వాస్తవాలు తెలియజేస్తారని ఆమె తెలిపారు. కారుణ్య నియామకాల కోసం ఎంత లంచాలు తీసుకున్నది, ఫోన్ పే ల ద్వారా వెంకటలక్ష్మి అకౌంట్ కు చేరిన లంచాలపై జిల్లా కలెక్టరు గారు పూర్తి విచారణ జరిపిస్తే అవినీతి తిమింగలం వెంకటలక్ష్మి అరాచకం బహిర్గతం అవుతుందని ఆమె అన్నారు. అవినీతి తిమింగలం, బి.సి సంక్షేమ అధికారి వెంకటలక్ష్మి ని పదవి నుండి తొలగించి విచారణ చేపట్టకపోతే ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని ఆమె తెలిపారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఈడిగ భారతమ్మ , ముడియం సునీత, కటికె భాను, దేవీబాయి, హుస్సేన్ బీ, రంగమ్మ, గొల్ల రేవతీ, ఖాసీంబీ, కొమ్ము పెద్దక్క, లక్ష్మేశ్వరీ, షేకూన్ బీ, దస్తగిరమ్మ, అమీనాబీ, ఎర్రకోట లక్ష్మి ,



చాకలి జయమ్మ, గుండెపోగుల ప్రభావతి, బోయలక్ష్మీ, మద్దమ్మ , వెంకటేశ్వరమ్మ , మిద్దె వెంకటలక్ష్మీ, ఇత్తడి లక్ష్మీ, ఖాజాబీ, గొల్ల జయమ్మ , నాగలక్ష్మమ్మ వెంకటరమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ ఆఫీసుపై దాడి కేసు - వైఎస్సార్సీపీ నేతల బెయిల్ పిటిషన్ వాయిదా

అమరావతి, సూర్యవాస్తవం:-

తెలుగుదేశం కేంద్ర కార్యాలయంపై దాడి చేసిన వైఎస్సార్సీపీ నేతల ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణ జరిపిన హైకోర్టు ఆగస్టు 2కు వాయిదా వేసింది. వైఎస్సార్సీపీ ఎమ్మెల్సీలు అప్పిరెడ్డి, తలశిల రఘురాం, నేతలు దేవినేని అవినాష్, నందిగామ సురేష్ ముందస్తు బెయిల్ కోసం పిటిషన్లు దాఖలు చేశారు. అదే విధంగా టీడీపీ కార్యాలయ దాడి కేసులో వైఎస్సార్సీపీ నేతలు సజ్జల, మాజీ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి బెయిల్ పిటిషన్లపై కూడా న్యాయస్థానం విచారణ జరిపింది. దాడి కేసులో ఇప్పటివరకు వీరిద్దరినీ నిందితులుగా చేర్చలేదని ప్రభుత్వం కోర్టుకు తెలిపింది. నిందితులుగా చేర్చితే ఐదు రోజుల ముందే సమాచారం ఇస్తామని ప్రభుత్వం న్యాయస్థానంకు వివరించింది. వీరిద్దరి పిటిషన్లను హైకోర్టు డిస్పోజ్ చేసింది.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డితో భేటి అయ్యిన బీటెక్ రవి

అమరావతి, సూర్యవాస్తవం:-

అధ్వానంగా మారిన పులివెందుల నియోజకవర్గంలోని ప్రధాన రోడ్లు, గ్రామల అంతర్గత రోడ్లు మరమ్మతుల కొరకు నిధులు కేటాయించాలని రాష్ట్ర రోడ్లు





మరియు భవనాల శాఖ మంత్రి బి.సి. జనార్ధన్ రెడ్డి గారికి ప్రతిపాదనలు అందచేసిన పులివెందుల టీడీపీ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బిటెక్ రవి )గారు.పులివెందుల నియోజకవర్గంలో రోడ్లకు నిధులు కేటాయిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.

## గవర్నర్ అబ్దుల్ నజీర్ నీ మర్యాదపూర్వకంగా కలిసిన విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి

విజయవాడ పశ్చిమ, జులై 23.

రాష్ట్ర అభివృద్ధి కోసం పూర్తి సహకారం అందిస్తూ ప్రజా ప్రభుత్వం కు సహకరిస్తున్న రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ ను విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే



సుజనా చౌదరి మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళవారం రాజ్ భవన్ లో ఎమ్మెల్యే సుజనా చౌదరి , గవర్నర్ ని కలవడం జరిగింది. ఈ సందర్భంగా సుజనా చౌదరి రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం కోసం గవర్నర్ పూర్తి సహకారాన్ని ప్రస్తావిస్తూ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## గడిచిన ఐదేళ్ల కాలంలో అమరావతి రైతులు కష్టం మరవలేనిది..

### అసెంబ్లీలో ప్రస్తావించిన విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి

విజయవాడ పశ్చిమ, జులై 23.

గడిచిన ఐదేళ్ల కాలంలో అమరావతి రైతులు ఎంతో కష్టపడ్డారని, వారి ఆవేదనను తాను ప్రత్యక్షంగా చూశానని విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి పేర్కొన్నారు. మంగళవారం అసెంబ్లీ సమావేశాల్లో ఎమ్మెల్యే సుజనా చౌదరి ప్రసంగించారు.



తన ప్రసంగంలో అమరావతి రైతుల ఉద్యమాన్ని గడిచిన ఐదేళ్ల కాలంలో చోటు చేసుకున్న పరిణామాలను వివరించారు.న్యాయస్థానాల చుట్టూ తిరిగి, దేశ రాజధాని ఢిల్లీలో అమరావతిలో జరిగిన అభివృద్ధి గురించి చాటి చెప్పిన నాటి రైతుల గొంతును వినిపించకుండా అప్పటి అధికార పార్టీ నేతలు మీడియా వ్యవస్థలను దొడ్డిదారిన మేనేజ్ చేసి అభివృద్ధి జరగలేదని చెప్పేవారని సుజనా చౌదరి గుర్తు చేశారు . అమరావతి రైతులతో పాటు తాను రాజధానిని ఒక్క అంగుళం కదలకుండా గడిచిన ఐదు సంవత్సరాలు చట్టప్రకారంగా నిర్వహించిన పోరాటంలో పాల్గొన్నాను అని సభా ముఖంగా తెలియజేశారు. అమరావతి రైతులు ఓటు రూపంలో ఎన్డీఏ కూటమికి విజయాన్ని అందించడం గొప్ప విషయం అన్నారు.

## 'అన్నా క్యాంటీన్ల'ను.. చులకన చేస్తే., కబర్దార్..!

### టీడీపీనేత నబీరసూల్ హెచ్చరిక

సూర్యవాస్తవం, విజయవాడ,ప్రతినిధి:-

వైకాపా పార్టీకి అసెంబ్లీ ఎన్నికల్లో జనం ఛీ కొట్టినా ఆ పార్టీ ఎమ్మెల్యేలకు ఇంకా బుద్ధి రావడం లేదని తెలుగుదేశం పార్టీ మైనార్టీ విభాగం



సీనియర్ నేత గులాం నబీ రసూల్ పేర్కొన్నారు. పేదల ఆకలి తీర్చే ఆ పథకానికి వైసీపీ ఎమ్మెల్యేలు అభ్యంతరం చెప్పడం దారుణమన్నారు. నిరుపేదల ఆకలి తీర్చే అన్నా క్యాంటీన్ల పట్ల వైసీపీ ఎమ్మెల్యే, గవర్నర్ ప్రసంగం అనంతరం చులకనగా మాట్లాడటం మానవత్వానికి మచ్చగా నబీరసుల్ పేర్కొన్నారు. ఐదేళ్ల వైసీసీపీ పాలన యావత్తు, స్కాములు, వనరుల దోపిడీతోనే సరిపోయిందన్నారు. పేదల సంక్షేమాన్ని జగన్ సర్కారు గాలికి వదిలి, కానుకలు ఎర చూపి, పేద,మధ్య తరగతి కుటుంబాలను నిలువు దోపిడి చేసిందని ఆయన విమర్శించారు. పేదల ఆకలి తీరేందుకు గొప్ప మనస్సుతో చంద్రబాబు ప్రారంభించిన 'అన్నా' క్యాంటీన్లను జగన్ సర్కారు కక్షగట్టి మూసి వేసిందని, అందుకే , జగన్ కు రాష్ట్ర ప్రజలు ఎన్నికల్లో పుట్టగతులు లేకుండా చేసినా వైసీపీ నేతలకు బుద్ధిరాలేదని ఆయన విమర్శించారు.. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే తిరిగి ప్రారంభమైన అన్నా క్యాంటీన్ల జోలికొస్తే , పేదలు ఎవరూ సహించారని, క్యాంటీన్ల్ పట్ల చులకనగా మాట్లాడితే, ఈ సారి ఎవరినైనా నామ రూపాలు లేకుండా రాష్ట్ర ప్రజలు చేస్తారని నబీరసూల్ హెచ్చరించారు.

## కేంద్ర బడ్జెట్ ఎన్నికల మేనిఫెస్టో అనడం కరెక్ట్

మొదటిపేజీ తరువాయి..

సహకారం అందిస్తామని చెప్పినా.. డబ్బులు ఎంత ఇస్తారో కేంద్రం చెప్పలేదని అన్నారు. వెనుకబడ్డ ప్రాంతాలకు నిధులు అన్న వారు.. ఎప్పుడెప్పుడు ఎంత ఇస్తారో చెప్పలేదు. దీనిపై చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లకు అయినా సమాచారం ఉందా..? అసలు మానేసి కొసరు ఇచ్చినట్లుగా ఈ బడ్జెట్ గణాంకాలు ఉన్నాయి. ప్రత్యేక హోదా గురించి ఇప్పుడు కూడా ఎందుకు మాట్లాడం లేదు. తిరుపతిలో సభ పెట్టి పదేళ్లు హోదా అని ప్రధానమంత్రి నరేంద్రమోదీ హామీ ఇచ్చింది నిజం కాదా..? ఆ మాటను నిలబెట్టుకోవడం లేదని మీరే చెబుతున్నారా..? కనీస ప్రస్తావన కూడా బడ్జెట్ లో లేదంటే మీరు మోసం చేసినట్లు కాదా..? ప్రత్యేక హోదా ఊపిరి లాంటింది.. ప్రజల హక్కు. పార్లమెంట్లో యాక్టు అయినప్పుడు అమలు చేయాల్సిన బాధ్యత బీజేపీపై లేదా..హోదా లేకుంటే.. పరిశ్రమలు రాష్ట్రానికి ఎందుకు వస్తాయి. ఈ పదేళ్లల్లో కొత్తగా పది పరిశ్రమలు కూడా రాలేదు. హోదా లేకుండా ముష్టి పడేస్తామంటే మేము పండుగ చేసుకోవాలి' అని షర్మిల మండిపడ్డారు. ఏపీలో ఉన్న 25 మంది ఎంపీలు మొత్తం బీజేపీ ఎంపీలే. ఏపీ ఎంపీల ద్వారానే బీజేపీ అధికారంలో ఉన్నా.. ఆశించిన స్థాయిలో ప్రయోజనాలు సాధించడం లేదు. విశాఖ వంటి నగరాల్లో మెట్రో కూడా అవసరం లేదా..? చంద్రబాబు వంటి నాయకులు కూడా కేంద్రాన్ని ప్రశ్నించరా..? పగలు పడిన గోతిలోనే.. మళ్లీ రాత్రి పడతారని మేము చెబుతూనే ఉన్నాం. మోదీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఏపీకి అన్యాయం చేస్తూనే ఉన్నారు. మోదీ మళ్లీ మళ్లీ మోసం చేస్తూనే ఉన్నారు.. అందరూ ఆలోచన చేయండి. ఈ బడ్జెట్ లా కాదు.. మేనిఫెస్టోలా ఉంది. ప్రజలు, యువత, చిరు వ్యాపారులు ఎవరూ హర్షించని బ్జడెట్ ఇది. ఈరోజు 1200 పాయింట్లు సెన్సెక్స్ కూడా కోల్పోయింది. చంద్రబాబు గారు మోసపోయింది చాలు.. బీజేపీకి మద్దతు ఇవ్వడం అనవసరం. బీజేపీ అధికారంలో ఉన్నంత వరకు ఏపీకీ న్యాయం జరగదు' అని షర్మిల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం

### బడ్జెట్ రాజకీయ ప్రేరేపితంగా ఉందన్న ఉత్తమ్

హైదరాబాద్,జూలై23 కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. తెలంగాణను పూర్తిగా విస్మరించారని మండిపడ్డారు. విభజన చట్టం హామీలను తప్పనిసరిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర బడ్జెట్ రాజకీయ ప్రేరేపితంగా ఉందని, ప్రజల కోసం పెట్టింది కాదని విమర్శించారు. కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్.. తెదేపా, జేడీయూని ప్రసన్నం చేసుకునేందుకు పెట్టినట్లుగా ఉందన్నారు. బిహార్‌కు రూ.41వేల కోట్లు ఆర్థిక సాయం.. ఏపీకి రూ.15వేల కోట్లు, పోలవరం పూర్తికి నిధులు కేటాయించి.. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని ధ్వజమెత్తారు. 'ఏపీకి కేంద్రం ప్రత్యేక నిధులు ఇవ్వడాన్ని వ్యతిరేకించట్లేదు.. కానీ, తెలంగాణ పట్ల చూపుతున్న వివక్షను తీవ్రంగా ఖండిస్తున్నాం. సీఎం నేతృత్వంలో తెలంగాణ మంత్రుల బృందం గత ఏడు నెలలుగా అన్ని మంత్రిత్వశాఖలకు నిధులు కేటాయించాలని కోరుతూ పలుమార్లు విజ్ఞప్తి చేసినా ప్రయోజనం లేకుండాపోయింది. ఏపీలో పోలవరం నిర్మాణానికి హామీ ఇచ్చిన కేంద్రం.. తెలంగాణలో పాలమూరు రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ పథకానికి ఎలాంటి హామీ ఇవ్వలేదు. కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ, గిరిజన యూనివర్సిటీ తదితర అర్హమైన వాటికి నిధులు ఇవ్వలేదు. ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని హామీలను నెరవేరుస్తామని ఆర్థిక మంత్రి చేసిన ప్రకటనను స్వాగతిస్తున్నాంఅని మంత్రి ఉత్తమ్ అన్నారు.

## సూర్య వాస్తవం ఎఫెక్ట్

### సూర్య కథనానికి స్పందన
### స్పందించిన అధికారులు
### ఎస్సీ కాలని లో పరిశుభ్రం చేసి బ్లీచింగ్ పౌడర్ చెల్లించిన అధికారులు
### సూర్య వాస్తవంలి దినపత్రికకు స్థానిక ప్రజలు ధన్యవాదాలు

పత్తికొండ రూరల్ (సూర్య వాస్తవం)

ఏట్టకేలకు సూర్య వాస్తవం కథనానికి స్పందించారు అధికారులు. ఆదివారం నాడు వెలువడ్డ బాబోయ్ దోమలు అనే కథనం సూర్య వాస్తవం దినపత్రికలో ప్రచురించిన సంగతి తెలిసిందే

ఈ కథనానికి పంచాయతీ అధికారులు సోమవారంనాడు స్పందించి వెంటనే అపరిశుధ్యం ఉన్నచోట శుభ్రం చేయించి బ్లీచింగ్ పౌడర్ చెల్లించారు ఈ సందర్భంగా స్థానికులు సూర్య వాస్తవం దినపత్రికకు





సూర్య వాస్తవం
www.suryavastavam.in
21 Jul 2024 - Page 5

బాబోయ్ దోమలు..

- చినుకు పడితే చిత్తడే .. దోమలకు ,పందులకు అడ్డా
- పక్కనే పంచాయితీ, సచివాలయ కార్యాలయాలు
- అధికారులు ఇటువైపు చూడరు
- అంటువ్యాధులకు అడ్డాగా మారిన ఎస్సీ కాలనీ

ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.చిన్నపాటి వర్షాలకు చిత్తడిగా మారి అక్కడ చెత్త పేరుకు పోయి దోమల నిలయంగా మారాయనీ ఎన్నిసార్లు మొరపెట్టుకున్న చలించని అధికారులు ఒక్క సూర్య వాస్తవం కథనానికి స్పందించిన తీరు పట్ల పత్రికకు స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.వార్డుల్లో దోమలు విపరీతంగా పెరిగాయని దీనివల్ల ప్రజలు అనారోగ్యానికి గురికాకుండా ఉండడానికి ముందస్తు చర్యలో భాగంగా ఫాగింగ్ చేయాలని కోరారు. దోమల వల్ల డెంగ్యూ, మలేరియా ట్కెఫాయిడ్, విష జ్వరాలు తదితర వ్యాధులు ప్రభులే అవకాశం ఉన్నందున చుట్టుపక్కల మురికి నీరు నిలువ ఉండకుండా చూడాలనీ స్థానికులు కోరారు

## వెనుక బడిన జిల్లాగా ఉమ్మడి ప్రకాశంజిల్లా

### మంత్రుల హర్షం.. సీఎంకు ధన్యవాదాలు

సూర్యవాస్తవం అమరావతి



కేంద్ర ప్రభుత్వం ఉమ్మడి ప్రకాశం జిల్లాను వెనుకబడిన జిల్లాల జాబితాలో చేర్చడంపై జిల్లా మంత్రులు, టీడీపీ ఎమ్మెల్యేలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగారాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యేలు ఏలూరి సాంబశివరావు కందుల నారాయణ రెడ్డి బి.ఎన్ విజయ్ కుమార్ డా. ఉగ్ర నరసింహారెడ్డి, ముత్తుముల అశోక్ రెడ్డి, ఎం. ఎం. కొండయ్య, ఇంటూరి నాగేశ్వరరావు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని కలిసి ధన్యవాదాలు తెలిపారు.అనంతరం మంత్రులు డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ...ఉమ్మడి ప్రకాశం జిల్లాను వెనుకబడిన జిల్లాల జాబితాలో చేర్చిన కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.ప్రకాశం జిల్లా అభివృద్ధికి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులతో జిల్లాను అన్ని విధాల అభివృద్ధి చేస్తామని అన్నారు.

## చంద్రబాబుతోనే అభివృద్ధి !

**ఫలించిన చంద్రబాబు ఢిల్లీ పర్యటన.**

**హర్షం వ్యక్తం చేసిన టిడిపి జిల్లా అధ్యక్షుడు కొల్లకుంట అంజినప్ప .**

హిందూపురం జులై 23 సూర్య వాస్తవం....

ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి సాధ్యమవుతుందని టిడిపి జిల్లా అధ్యక్షుడు కొల్లకుంట అంజనప్ప అన్నారు చంద్రబాబు ఢిల్లీ పర్యటనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక ప్యాకేజీ పలు హామీలు ఇవ్వడంపై అంజినప్ప హర్షం వ్యక్తం చేశారు గత ప్రభుత్వంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధిని



గాలికి వదిలి కేసుల నుండి బయట పడేందుకు కేంద్రం వద్ద రాష్ట్ర అభివృద్ధి ప్రస్తావని తీసుకు రాలేదని అన్నారు చంద్రబాబు విజనరీ తో రాష్ట్రం ఈ ఐదు సంవత్సరాలలో మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు అన్ని ప్రాంతాల, అన్ని రంగాల అభివృద్ధికి, కేంద్రం నుంచి భారీగా నిధులు రాబట్టిన చంద్రబాబు నాయుడు కేంద్ర బడ్జెట్లో రాష్ట్రానికి లభించిన హామీలు.

**ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి రూ.15 వేల కోట్ల ఆర్థిక సాయం**

రాష్ట్ర జీవనాడి పోలవరం పూర్తికి అధిక నిధులు 3. రాయలసీమ, ప్రకాశం, ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ 4.పారిశ్రామికాభివృద్ధికి హైదరాబాద్-బెంగళూరు పారిశ్రామిక కారిడార్ అభివృద్ధి 5. విశాఖ-చెన్నై పారిశ్రామిక కారిడార్‌లోని నోడ్‌లకు ప్రత్యేక సాయం 6. కొప్పర్తి, ఓర్వకల్లు పారిశ్రామిక కేంద్రాల అభివృద్ధి 7. విశాఖ -చెన్నై కారిడార్‌లో కొప్పర్తికి,హైదరాబాద్-బెంగళూరు కారిడార్‌లో ఓర్వకల్లుకు నిధులు 8. నీరు, విద్యుత్, రైల్వే, రోడ్లు ప్రాజెక్టులకు ప్రత్యేక నిధులు 9. విభజన చట్టంలో ఉన్న హామీల అమలు 10. పూర్వోదయ పథకం ద్వారా ఆంధ్రప్రదేశ్ కి ప్రత్యేక ప్రాజెక్ట్.

## వేతన జీవులను నిరాశపరిచిన కేంద్ర బడ్జెట్

### యుటిఎఫ్ నాయకులు

కదిరి జూలై 23 సూర్య వాస్తవం



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఎంతో నిరాశపరిచిందని యుటిఎఫ్ జిల్లా కోశాధికా డి శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శులు జిల్లా కార్యదర్శులు సి. తాహేర్ వలి, వై.వి .సుబ్బారెడ్డి, సునీల్ కుమార్, మల్లికార్జున, ఆజం భాష తెలిపారు. సిపి పాత పన్నుల విధానంలో ఎలాంటి మార్పులు చేయకుండా, కొత్త పన్నుల విధానంలో మాత్రమే మార్పులు చేయడం వల్ల వేతన జీవులకు ఎలాంటి ఊరట కలగలేదన్నారు.విధానంలో మార్పులు చేస్తామని చెబుతూనే పాత పెన్షన్ విధానం పై పల్లెత్తు మాట బడ్జెట్లో లేకపోవడం ఉద్యోగ, ఉపాధ్యాయులకు నిరాశ కలిగించిందన్నారు. ఉద్యోగులు ఇన్- కం- టాక్స్ కు సంబంధించి పాత విధానం కంటే కొత్త విధానంలో పన్ను ఎక్కువగా చెల్లించాల్సి రావడం ఉద్యోగులు పాత విధానానికి మొగ్గు చూపుతున్నారు. ఈసారైనా పాత విధానంలో పన్నులు చెల్లించే వారికి రాయితీ ఇస్తారని అందరూ ఆశించారన్నారు . కానీ వారికి నిరాశనే మిగులుస్తూ మరోసారి కొత్త పన్నుల విధానానికి రాయితీలు ప్రకటించడం ఉద్యోగులను తీవ్ర ఆగ్రహ వేషాలకు గురి చేసే విధంగా ఉందన్నారు. ముఖ్యంగా విద్యారంగానికి బడ్జెట్ కేటాయింపులో కేవలం 3.25% నిధులను మాత్రమే కేటాయించి ప్రభుత్వ విద్యారంగంకు ప్రాధాన్యత లేదన్నట్లు ప్రభుత్వం వ్యవహరించిందన్నారు.ద్రవ్యోల్బణం 4% తగ్గిందని బడ్జెట్ ప్రసంగంలో కేంద్ర ఆర్థిక మంత్రివర్యులు చెప్పారని,కానీ దానికి అనుగుణంగా ధరలు తగ్గకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుందన్నారు. ఇప్పటికైనా మధ్యతరగతి ఉద్యోగులకు ప్రయోజనం చేకూర్చే విధంగా ప్రభుత్వం తక్షణం పాత పెన్షన్ పునరుద్ధరించి, దానిపై ఒక స్పష్టమైన విధానాన్ని ప్రకటించాలి. పన్నుల స్లాబ్ విధానాన్ని సవరించాలని డిమాండ్ చేశారు.కనీసం లక్ష రూపాయల స్టాండర్డ్ డిటెక్షన్ గా మినహాయింపులు ఉండాలని వారు కోరారు.

## ప్రజా శ్రేయస్సుకు నాంది ఈ బడ్జెట్

నల్లచెరువు జులై 23 సూర్య వాస్తవం



మంగళవారం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్ ప్రజా శ్రేయస్సు నాంది పలుకుతుందని సత్యసాయి జిల్లా మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు బార్ ఇంతియాజ్ పేర్కొన్నారు.మంగళవారం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్ పై ఆయన స్పందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్లో ఏపీకి పెద్ద పీట వేసి ప్రధాని మోదీ మాట నిలబెట్టుకున్నారని హర్షం వ్యక్తం చేశారు.వైఎస్సార్సీపీ సృష్టించిన విధ్వంసం నుంచి రాష్ట్రం తిరిగి కోలుకునేందుకు ఈ బడ్జెట్ ఊతమిస్తోందన్నారు.జగన్ పాలనలో ఏ ప్రజాస్వామ్య వ్యవస్థ సక్రమంగా లేకుండా పోయిందని, కూటమి ప్రభుత్వం ఏర్పాటుతో ప్రజల్లో విశ్వాసం పెరిగిందన్నారు. పేదల సొంతింటి కల నెరవేర్చేందుకు ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద మరో మూడు కోట్ల ఇళ్ళను నిర్మించనున్నట్లు కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో ప్రకటించడం సంతోషించదగ్గ విషయమన్నారు. పట్టణాల్లో కోటి ఇల్ల నిర్మాణాలు చేపడతామని స్పష్టం చేయడం హర్షించదగ్గ విషయమని పేర్కొన్నారు.అర్బన్ హౌసింగ్ కోసం రూ.2.2 లక్షల కోట్లను కేటాయించినట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి అభివృద్ధికి రూ.15 వేల కోట్లతో పాటు అవసరాన్ని బట్టి భవిష్యత్తులో మరింత అదనపు నిధులు కేటాయిస్తామని కేంద్రం ప్రకటించడం హర్షనీయమన్నారు. ఏపీ విభజన చట్టానికి అనుగుణంగా పోలవరం సత్వర నిర్మాణానికి సంపూర్ణ సాయం కింద పోలవరానికి కావాల్సిన నిధులు కేటాయిస్తామని చెప్పడం సంతోషమన్నారు.ఐదేళ్ల తర్వాత కేంద్ర బడ్జెట్లో ఆంధ్ర రాష్ట్రానికి ఒక గుర్తింపు వచ్చిందని కొనియాడారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల తరఫున ప్రధానమంత్రి మోడీకి కృతజ్ఞతలు తెలిపారు.

## అన్ని వర్గాలకు మేలుచేకూర్చేలా బడ్జెట్

**రైతులు, పేదలను ఆదుకునేలా ప్రతిపాదనలు**
**ప్రధాని మోడీ ప్రశంసలు**

న్యూఢిల్లీ,జూలై23( : కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ 2024-25 పై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పందించారు. సీతారామన్ పద్దుపై ప్రశంసలు కురిపించారు. మధ్యతరగతి ప్రజలకు ప్రాధాన్యత ఇచ్చినట్లు స్పష్టం చేశారు. రైతులు, పేదలను దృష్టిలో పెట్టుకుని నిర్మలా సీతారామన్ ఈ పద్దుని రూపొందించారని వెల్లడించారు. ఈ



పద్దుతో యువతకు భారీ స్థాయిలో ఉద్యోగావకాశాలు వస్తాయని అభిప్రాయపడ్డారు. గత పదేళ్లలో 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారని,మధ్య తరగతి వర్గం సాధికారత సాధించే విధంగా ఈ బడ్జెట్ ఉందని తెలిపారు. విద్యారంగంతో పాటు నైపుణ్యాభివృద్ధిపై దృష్టి పెట్టినట్టు స్పష్టం చేశారు. ఉద్యోగాల కల్పనలో భాగంగా ఎంఎ÷-లాయ్‌మెంట్ లింక్డ్ ఇన్సెంటివ్ స్కీమ్‌ని తీసుకురావడం చాలా గొప్ప విషయమని అన్నారు. 'గత పదేళ్లలో 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారు. ఈ సారి బ్జడెట్ పూర్తిగా మధ్యతరగతి వర్గానికి మేలు చేసే విధంగా ఉంది. విద్య, నైపుణ్యాభివృద్ధిపై బడ్జెట్లో ప్రాధాన్యత దక్కింది. మహిళలు, వ్యాపారులు, ఓ÷ూఓఇలకూ ఊతం అందించే పద్దు ఇది. యువతకు మేలు చేసే విధంగా ప్రత్యేకంగా ఇన్సెంటివ్ స్కీమ్‌ని తీసుకురావడం చాలా గొప్ప విషయం అని అన్నారు. యువత కోసం ప్రత్యేకంగా రూపొందించిన స్కీమ్‌తో లబ్ది చేకూరుతుందని ప్రధాని వెల్లడించారు. ఈ పథకంలో భాగంగా కొత్తగా ఉద్యోగంలో చేరిన వాళ్లకి ఓ నెల జీతం అడ్వాన్స్‌గా ఇస్తారు. అయితే..ఈ డబ్బుని ఖఈ లో జమ చేస్తారు. రూ.లక్షలోపు జీతం ఉన్న వాళ్లు ఈ స్కీమ్‌కి అర్హులుగా కేంద్రం ప్రకటించింది. దీంతో పాటు గ్రామీణ ప్రాంతాలకు చెందిన యువత దేశంలోని బడా సంస్థల్లో పని చేసే విధంగా ఈ స్కీమ్ ప్రోత్సహించనుంది. మోదీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తరవాత ప్రవేశపెట్టిన తొలి బ్జడెట్ ఇది. ఈ పద్దుపై దేశవ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే...ఐటీ శ్లాబ్‌ల విషయంలో మాత్రం పెద్దగా ఊరట ఏమీ దక్కలేదు.

## ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో ప్రతి వ్యాధికి చికిత్స అందించేందుకు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలి

### జిజిహెచ్ లో ఎక్కడా ఖాళీ కుర్చీలు ఉండరాదు తప్పకుండా ఆస్పత్రిలో డాక్టర్లు ఉండాలిలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్‌లి

అనంతపురం వైద్యం (సూర్యవాస్తవం) జులై 23 : నగర ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో ప్రతి వ్యాధికి చికిత్స అందించేందుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళిక ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. మంగళవారం అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలోని పీడియాట్రిక్ డిపార్ట్మెంట్లో నిర్వహించిన తలసేమియా ప్రివెన్సెస్ అండ్ మేనేజ్మెంట్ ప్రోగ్రాంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో తలసేమియా ప్రివెన్సెస్ అండ్ మేనేజ్మెంట్ ప్రోగ్రాం ప్రారంభించడం అభినందనీయం అన్నారు. వచ్చే సోమవారం నుంచి జిల్లాలో ఉన్న ప్రతి పీహెచ్సీ, సిహెచ్సీ, ఏరియా ఆస్పత్రులు, జిల్లా ఆస్పత్రి ఎన్కార్ సర్టిఫికేషన్ కోసం వెళ్లాలని, ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి కూడా ఎనీపిహెచ్ సర్టిఫికేషన్ కోసం వెళ్లేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ నేపథ్యంలో ప్రతి సోమవారం సమీక్ష ఉంటుందని, జిజిహెచ్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఇందులోభాగంగా స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ ఇక్కడికి రావడం జరిగిందని, ఉమ్మడి అనంతపురం జిల్లాలో పెద్ద ఆస్పత్రి అయిన ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో మరిన్ని పనులు చేయాల్సి ఉందని, ఈ విషయమై ఒక పర్యటనలో భాగంగా జిల్లాకు వచ్చిన ఆరోగ్యశాఖ మంత్రి తమతో మాట్లాడడం జరిగిందన్నారు. తాను రెండు సంవత్సరాల 10 నెలల కాలం ఆరోగ్య శాఖలో పనిచేయడం జరిగిందని స్వయంగా తాను కూడా డాక్టర్ అని, కర్ణాటక తమిళనాడు బార్డర్ లో ఉన్న బీఆర్ హిల్స్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ లో ఉన్న పీహెచ్సీలో ఒక వాలంటీర్



గా మెడికల్ అధికారిగా ఒకటిన్నర నెల పని చేయడం జరిగిందన్నారు. అక్కడ కొన్ని రోజులు ఎవరూ రాలేదని తర్వాత నిదానంగా వందలాది మంది వచ్చి చికిత్స చేసుకున్నారన్నారు. డాక్టర్లు అంతా వారి విలువని, సమయానికి ఉన్న ప్రాధాన్యతను అర్థం చేసుకోవాలన్నారు. డాక్టర్లు నిత్యం వారికి కేటాయించిన స్థానంలో కూర్చోవాలని జిజిహెచ్ లో ఎక్కడా ఖాళీ కుర్చీలు ఉండరాదని, తప్పకుండా వారికి కేటాయించిన సమయాల్లో ఆస్పత్రిలో డాక్టర్లు ఉండాలని, ఎలాంటి చట్ట విరుద్ధమైన పనులకు పాల్పడరాదన్నారు. డాక్టర్లు అందుబాటులో ఉండడం చూసి అందరూ దానిని ఫాలో అవుతారని, నిలకడగా స్థిరత్వంగా ఆస్పత్రికి వచ్చే రోగులకు డాక్టర్లు వైద్య సేవలు అందించాలని సూచించారు. సర్వజన ఆస్పత్రిలో వివిధ పనులు చేపట్టాల్సి ఉందని, రోగుల కుటుంబాలకు విశ్రాంతి ధామం ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వ పథకాలను అమలు చేయాలని, ట్రామా కేర్ లో అదనపు బెడ్స్ ఏర్పాటు చేయాలని, పారామెడికల్ సిబ్బందికి వివిధ రకాల శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని, మెడికల్ కళాశాలలో వివిధ శిక్షణలు ఏర్పాటు చేయాలని సూచించారు. అనంతరం



తలసేమియా ప్రివెన్సెస్ అండ్ మేనేజ్మెంట్ ప్రోగ్రాంకు సహకరించిన బెంగళూరు సంకల్ప్ ఫౌండేషన్ సీఈవో రాకేష్ ను జిల్లా కలెక్టర్ సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆస్పత్రిలో పలు సమస్యలను ఆరా తీశారు ఈ సమావేశంలో ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వరరావు, ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ మాణిక్యరావు బెంగళూరు సంకల్ప్ ఫౌండేషన్ సీఈవో రాకేష్, ఆస్పత్రి డిసిఎస్ ఆర్ఎంఓ హేమలత, జిజిహెచ్ పీడియాట్రిక్స్ డిపార్ట్మెంట్ ప్రొఫెసర్ అండ్ హెచ్.వో.డి డా.రవికుమార్, గైనకాలజీ డిపార్ట్మెంట్ హెచ్.వో.డి డా.శంషాద్ బేగం, ఆర్ఎంఓ పద్మజ, పలువురు డాక్టర్లు, నర్సులు, పారామెడికల్ సిబ్బంది, తలసేమియా చిన్నారులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## టీచర్ల అక్రమ బదిలీలు రద్దు

**ఉపాధ్యాయుల అక్రమ బదిలీల వ్యవహారంలో చంద్రబాబు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.**
**టీచర్ల అక్రమ బదిలీలు రద్దు**
**917 మంది బదిలీల ఫైలును తిరస్కరిస్తూ సీఎం కీలక నిర్ణయం**
**బొత్స హయాంలో అడ్డగోలు బదిలీలు**
**పలు దఫాలుగా 2,400 మంది ట్రాన్స్‌ఫర్**
**టీచర్ల నుంచి రూ.వంద కోట్లు వసూలు**
**ఎన్నికలకు ముందు చేసినవి ఇప్పుడు రద్దు**

అమరావతి, సూర్య వాస్తవం : ఉపాధ్యాయుల అక్రమ బదిలీ ల వ్యవహారంలో చంద్రబాబు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఎన్నికలకు ముందు బదిలీ ఆర్డర్లు పొందిన 917 మంది బదిలీలను రద్దు చేసింది. స్వయంగా సీఎం చంద్రబాబు ఈ నిర్ణయం తీసుకున్నారు. ఎన్నికలకు ముందు పలు దఫాలుగా అప్పటి ప్రభుత్వం భారీగా అక్రమ బదిలీలు చేసింది. వాటిలో 653 మంది బదిలీలను అప్పటి సీఎం ర్యాటిఫై చేశారు. 917 మందికి ఆర్డర్లు ఇచ్చినా ఎన్నికల కోడ్ నేపథ్యంలో వాటిని ర్యాటిఫై చేయలేదు. దీంతో బదిలీ అయినప్పటికీ వారు పాత స్థానాల్లోనే కొనసాగుతున్నారు. ప్రభుత్వం మారిన వెంటనే ఆ ఆదేశాలను నిలుపుదల చేస్తూ పాఠశాల విద్యాశాఖ ఉత్తర్వులు జారీచేసింది. ఆ తర్వాత తమను బదిలీ చేసినా రిలీవ్ చేయట్లేదంటూ 215 మంది టీచర్లు హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ జరుగుతున్న సమయంలోనే పాఠశాల విద్యాశాఖ అప్పటి బదిలీలకు సంబంధించిన రాటిఫికేషన్ ఫైలును సీఎంకు పంపింది. దానిని పరిశీలించిన సీఎం చంద్రబాబు తిరస్కరిస్తూ నిర్ణయం తీసుకున్నారు. దీంతో 917 మంది బదిలీ ఉత్తర్వులు రద్దయి పోయాయి. గత వైసీపీ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఈ అక్రమ బదిలీలను ఒక వ్యాపారంగా మార్చేసింది. అడిగినంత ఇస్తే బదిలీ అన్నట్టుగా అడ్డగోలుగా వ్యవహరించింది. తద్వారా రూ.వంద కోట్ల వరకు వసూలు చేసినట్టు ఆరోపణలు వెల్లువెత్తాయి.



చేసింది చాలా.. ఆగింది కొన్నే సాధారణంగా ఉద్యోగ, ఉపాధ్యాయ బదిలీలపై ఎప్పుడూ నిషేధం ఉంటుంది. బదిలీలు చేయాలని నిర్ణయించినప్పుడు సీఎం ఆమోదంతో ఆ నిషేధాన్ని కొద్దిరోజులు సడలిస్తారు. సడలింపులు లేకుండా బదిలీలు చేయాలనుకుంటే ఆ ఫైలుకు సీఎం ఆమోదం తప్పనిసరి. అయితే, అప్పటి సీఎం జగన్ ఆదేశాలతోనే గత ప్రభుత్వంలో పెద్దఎత్తున అక్రమ బదిలీలు చేశారు. దాదాపు రెండేళ్ల వ్యవధిలో 2,400 బదిలీలకు ఆర్డర్లు జారీచేశారు. వీటికి 'సిఫారసు బదిలీలు' అనే పేరు పెట్టారు. అంతకుముందు ఏ ప్రభుత్వంలోనూ ఇంత భారీ సంఖ్యలో సిఫారసు బదిలీలు చేయలేదు. ఒక్కో టీచర్ నుంచి రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షలు వసూలు చేసి ఈ బదిలీలు చేసినట్టు ఆరోపణలు వెల్లువెత్తాయి. ఎన్నికలకు చాలా కాలం ముందే ఈ తరహాలో బదిలీలు పూర్తిచేశారు. ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో మరోసారి ఈ తరహా అక్రమ బదిలీలకు తెరదీశారు. వాటిలో 653 మంది బదిలీలకు అప్పటి సీఎం జగన్ ఆమోదముద్ర వేశారు. దీంతో వాటిని ఆపే పరిస్థితి లేకుండా పోయింది. కానీ సరిగ్గా ఎన్నికలకు ముందు మరో 917 మందికి బదిలీ ఉత్తర్వులు ఇచ్చేశారు. ఈలోపు ఎన్నికల కోడ్ రావడంతో ఆ బదిలీలను సీఎం రాటిఫై చేయలేదు. కోడ్ ఉన్నందున కొత్త స్థానాలకు వెళ్లొద్దని పాఠశాల విద్యాశాఖ ఆదేశించింది. దీంతో అప్పుడు బ్రేక్ పడగా, ఇప్పుడు ఏకంగా రద్దయ్యాయి.

**విచారణకు డిమాండ్లు**

టీచర్ల అక్రమ బదిలీలపై విచారణ చేయాలనే డిమాండ్లు పెరుగుతున్నాయి. అప్పటి విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయన కార్యాలయం జోక్యం ఈ బదిలీల్లో ఎక్కువగా ఉంది. అలాగే కొందరు అధికారులు, రెండు ఉపాధ్యాయ సంఘాల నాయకులు ప్రత్యక్షంగా ఇందులో భాగస్వామ్యం కావడంతో వారిపై చర్యలు తీసుకోవాలని టీచర్లు పట్టుబడుతున్నారు. రాష్ట్రంలో 1.7 లక్షల మంది టీచర్లు పనిచేస్తున్నారు. వారిలో ఎక్కువ మంది కౌన్సెలింగ్ విధానంలో నిబంధనల ప్రకారం బదిలీ అయ్యా రు. ఇలా కొద్ది మంది నగదు, రాజకీయ సిఫారసులతో దొడ్డిదారిన బదిలీ చేయించుకోవడాన్ని మిగిలిన టీచర్లు సహించలేకపోతున్నారు. ఇలాగైతే అందరూ ఏదో ఒక సిఫారసు పట్టుకుని బదిలీ చేయించుకుంటారని, ఇప్పుడు చర్యలు తీసుకోకపోతే భవిష్యత్తులో ఈ విధానం కొనసా గే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**స్పందించని ప్రభుత్వం**

ఇకపై టీచర్ల బదిలీల్లో ఎలాంటి రాజకీయ ప్రమేయం ఉండదని మంత్రి నారా లోకేశ్ ఇటీవల ప్రకటించారు. దీనికోసం గత ప్రభుత్వం ప్రతిపాదించిన టీచర్ల బదిలీల చట్టం రూపకల్పన అంశాన్ని కూడా పరిశీలిస్తున్నారు. ఇంతవరకూ బాగానే ఉన్నా అంతకంటే ముందు జరిగిన బదిలీల సంగతేంటనే దానిపై ప్రభుత్వం స్పందించట్లేదు. దానిపై విచారణ జరిపించాలని ఉపాధ్యాయ సంఘాలు డిమాండ్ చేస్తున్నా దానిపై ఎలాంటి ప్రకటన చేయట్లేదు. ఎలాగూ బదిలీలు జరిగిపోయాయి కాబట్టి ఇప్పుడు చేసేదేం లేదు అనే భావనలో కొత్త ప్రభుత్వం ఉన్నట్లు అర్థమవుతోంది. కానీ టీచర్లు మాత్రం విచారణ చేయాల్సిందేనని డిమాండ్ చేస్తున్నారు.

## పేద, మధ్య తరగతి ప్రజలకు నేరుగా ప్రయోజనాలు

### ఉపాధి అవకాశాలు పెంచేందుకు అవసరమైన చర్యలు
### 4.1 కోట్ల మంది యువతకు ఉపాధి, నైపుణ్యం అందించే లక్ష్యం
### బడ్జెట్ కేటాయింపులపై ఆర్థిక నిపుణుల అంచనాలు

న్యూఢిల్లీ,జూలై23 : 2024-25 వార్షిక బడ్జెట్‌లో పేద, మధ్య తరగతి ప్రజలకు నేరుగా ప్రయోజనాలు కల్పించే అంశాలు లేనప్పటికి.. దేశ ప్రజల కొనుగోలు శక్తిని పెంచేందుకు, యువతకు ఉపాధి అవకాశాలు పెంచేందుకు అవసరమైన చర్యలు తీసుకున్నట్లుగా చెప్పుకోవచ్చని ఆర్థిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఉపాధి, నైపుణ్య శిక్షణ, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, మధ్యతరగతి ప్రజలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించినట్లు కేంద్ర ఆర్థిక మంత్రి బడ్జెట్‌లో ప్రకటించారు. 4.1 కోట్ల మంది యువతకు ఉపాధి, నైపుణ్యం అందించాలని లక్ష్యంగా పెట్టుకోవడంతో.. రానున్న రోజుల్లో యువతకు ఉద్యోగ అవకాశాలు పెరిగే అవకాశం ఉంది. విద్యా రంగానికి ప్రాధాన్యతనిస్తూ.. ఉన్నత చదువుల కోసం తీసుకునే రుణాలపై వడ్డీ రాయితీలను బడ్జెట్‌లో ప్రకటించారు. వ్యవసాయంలో ఉత్పాదకత, స్థితిస్థాపకత, ఉపాధి, నైపుణ్యం, తయారీ పరిశ్రమలకు ప్రోత్సాహం, పట్టణాభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు బడ్జెట్‌లో ప్రాధాన్యత కల్పించారు. పన్నుల శ్లాబుల విషయంలో పెద్ద ఊరట లేనప్పటికీ.. స్టాండర్డ్ డిడక్షన్ విషయంలో కొంత ఊరటనిచ్చారు. ప్రస్తుతం స్టాండర్డ్ డిడక్షన్ రూ.50 వేలుగా ఉండగా.. ఆ మొత్తాన్ని రూ.75 వేలకు పెంచుతున్నట్లు ప్రకటించారు. స్టాండర్డ్ డిడక్షన్ మొత్తాన్ని 50 శాతం పెంచినట్లయ్యింది. దీంతో రూ.17,500 వరకు పన్ను ఆదా చేసుకోవచ్చని నిర్మలా సీతారామన్ ప్రకటించారు. సున్నా నుంచి రూ.3 లక్షల వరకు పన్ను భారం లేదు. రూ.3-7 లక్షల వరకు 5 శాతం పన్ను, రూ.7-10 లక్షల వరకు 10 శాతం పన్ను, రూ.10-12 లక్షల వరకు 15 శాతం పన్ను, రూ.12- 15 లక్షల 20 శాతం పన్ను, రూ.15 లక్షల పైన 30 శాతం పన్ను పడనుంది. ఎక్సైజ్ డ్యూటీ తగ్గింపుతో మొబైల్ ఫోన్లు, ఛార్జర్ల ధరలు తగ్గనున్నాయి. బంగారం, వెండితో చేసిన ఆభరణాల ధరలు తగ్గనున్నాయి. తోలుతో చేసిన సామాగ్రి ధరలు తగ్గనున్నాయి. క్యాన్సర్‌కు సంబంధించిన మూడు రకాల ఔషధాలను కస్టమ్ డ్యూటీ ఫ్రీగా ప్రకటించారు. దీంతో మూడు రకాల ఔషధాలు తక్కువ ధరకు లభించనున్నాయి. మహిళలు, బాలికలకు లబ్ది చేకూర్చే పథకాలకు రూ.3 లక్షల కోట్లకు పైగా నిధుల కేటాయింపు



చేపట్టారు. పరిశ్రమలలో పనిచేసే కార్మికుల కోసం రెంటల్ సిస్టమ్‌లో డార్మిటరీ వసతి సౌకర్యం తీసుకుని వచ్చారు. ఆంధ్రప్రదేశ్‌లోని రాయలసీమ, ఉత్తరాంధ్ర, ప్రకారం జిల్లాలకు వెనుకబడిన ప్రాంతాలకు ఇచ్చే ప్యాకేజీ ప్రకటించారు. బీహార్‌లో వివిధ రహదారుల ప్రాజెక్టుల కోసం రూ.26,000 కోట్లు కేటాయింపు చేపట్టారు. పీపీపీ పద్ధతిలో బీహార్ అభివృద్ధికి ఆర్థిక సహాయం దక్కనుంది. బీహార్‌లో విమానాశ్రయాలు, వైద్య కళాశాలలు, క్రీడా మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు ప్రకటించారు. 5 రాష్ట్రాల్లో కొత్త కిసాన్ క్రెడిట్ కార్డుల జారీ కానుంది. బీహార్, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్‌లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రత్యేక పథకం దక్కనుంది. ఈశాన్య రాష్ట్రాల్లో వందకు పైగా ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ శాఖలు ఏర్పాటు కానున్నాయి. బీహార్, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల సర్వతోముఖాభివృద్ధికి పూర్వోదయ పథకం అమలు కానుంది. దేశ సమగ్రాభివృద్ధికి జాతీయ సహకార విధానంతో పాటు, గ్రామీణాభివృద్ధికి రూ.2.66 లక్షల కోట్లు కేటాయింపు జరిగింది. ప్రతి సంవత్సరం లక్ష మంది విద్యార్థులకు నేరుగా ఇ-వోచర్లను అందజేయడం ద్వారా మొత్తం రుణంపైమూడు శాతం వడ్డీ రాయితీ దక్కనుంది. అమృత్‌సర్-కోల్‌కతా ఇండస్ట్రియల్ కారిడార్‌లో, బీహార్‌లోని గయాలో పారిశ్రామిక అభివృద్ధికి పూర్తి సహకారం ఇచ్చారు. రూ.26వేల కోట్ల వ్యయంతో రోడ్ కనెక్టివిటీ ప్రాజెక్టులు చేపట్టనున్నారు. ఈపీఎఫ్‌ఓలో రిజిస్టర్ చేసుకున్న లక్ష కంటే తక్కువ జీతం ఉన్న మొదటి సారి ఉద్యోగులకు 3 వాయిదాల్లో డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ కింద ఒక నెల జీతంలో రూ.15,000 వరకు ఇవ్వనున్నట్లు ప్రకటన చేశారు. రొయ్యల పెంపకం, మార్కెటింగ్ కోసం ఆర్థిక సహాయం చేస్తారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ, ఉపాధి అవకాశాలు వేగవంతంపై ప్రత్యేక దృష్టి పెట్టారని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## బిఆర్ఎస్ ఎంపిలు బిజెపిలో చేరడం ఖాయమేనా?

### మరోమారు ఊపందుకున్న ప్రచారం

న్యూఢిల్లీ,జూలై23(సూర్యవాస్తవం): తెలంగాణ సార్వత్రిక ఎన్నికల్లో ఘోర పరాజయం పాలైన బీఆర్ఎస్ పార్టీకి వరుస ఎదురుదెబ్బలు తగులుతూనే ఉన్నాయి. పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కాంగ్రెస్‌లో చేరిపోయారు. వీరిపై స్పీకర్‌కు, గవర్నర్‌కు ఫిర్యాదు చేసినా లాభం కనిపించడం లేదు. గతంలో టీఆర్ఎస్ చేసిన పనినే ఇప్పుడుఉ కాంగ్రెస్ చేస్తోంది. గతంలో మల్లు భట్టి విక్రమార్కకు విపక్షహోదా లేకుండా చేసి, కాంగ్రెస్ ఎల్పీని విలీనం చేసుకున్నారు. ఇదే నీతిని ఇప్పుడు కాంగ్రెస్ అనుసరిస్తోంది. ఈ క్రమంలో ఇటు రాష్ట్రంలో అటు కేంద్రంలో తగులుతున్న షాక్‌లతో కారు పార్టీ కోలుకోలేని పరిస్థితి నెలకొంది. కాంగ్రెస్‌లోకి ఇప్పటికే పదిమంది ఎమ్మెల్యేలు జంప్ అవ్వగా.. మరికొందరు క్యూలో ఉన్నారు. ఇక ఒకేసారి ఇంతమంది ఎమ్మెల్సీలు కారు దిగిపోవడం బీఆర్ఎస్‌కు ఊహించని పరిణామం. ఇవన్నీ ఒకఎత్తయితే.. మరి కొందరు ఎమ్మెల్యేలు ఒకట్రెండు రోజుల్లో గులాబీ పార్టీకి గుడ్ బై చెబుతారని సమాచారం. పార్టీని ఏదో ఒకటి చేసి గాడిన పెట్టాలని అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు అనుకున్న ప్రతిసారీ వరుస ఎదురుదెబ్బలే తగులుతుండటం గమనార్హం. తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్.. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ లను చేర్చుకునే పనిలో ఉంటే అటు కేంద్రంలోని బీజేపీ కూడా ఇదే పనిలో పడింది. రాజ్యసభలో బిజెపికి పెద్దగా బలం లేదు. ఈ క్రమంలో లోక్‌సభ ఎంపీలు లేకపోవడంతో ఉన్న రాజ్యసభ సభ్యులను చేర్చుకునే పనిలో నిమగ్నమైంది. ఈ క్రమంలో బీజేపీలో బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ విలీనం చేయడానికి రంగం సిద్ధమైందని తెలియవచ్చింది. కమలం గూటికి నలుగురు బీఆర్ఎస్ రాజ్యసభ సభ్యులు చేరుతున్నట్లు ఢిల్లీ వర్గాలు చెబుతున్నాయి. ఒకట్రెండు రోజుల్లో ఈ విలీన పక్రియ ఉంటుందని అంటున్నారు. లోక్‌సభలో బిఆర్ఎస్‌కు ఒక్కటంటే ఒక్క స్థానం కూడా లేదు. విలీనంపై ఢిల్లీలో బీజేపీ పెద్దలతో బీఆర్ఎస్ కీలక నేతలు, మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్ రావులు ఇటీవల ఒప్పందం చేసుకున్నట్లు బీఆర్ఎస్‌లో చర్చ జరుగు తోంది. ఒకట్రెండు రోజుల్లో విలీనం జరుగుతుందని సమాచారం. ఈ విలీనం తర్వాత ఎమ్మెల్సీ కవిత తీహార్ జైలు నుంచి బయటికి వచ్చే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నట్లు రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. బీఆర్ఎస్ నుంచి ప్రస్తుతం రాజ్యసభలో పార్థసారథి రెడ్డి, దామోదర్‌రావు, సురేశ్ రెడ్డి, వద్దిరాజు రవిచంద్రలు ఎంపీలుగా ఉన్న సంగతి తెలిసిందే. కాంగ్రెస్ నుంచి కేవలం ఇద్దరు రేణుకా చౌదరి, అనిల్ కుమార్ యాదవ్‌లు మాత్రమే రాజ్యసభ ఎంపీలుగా ఉన్నారు. దీంతో బీఆర్ఎస్ ఎంపీలను చేర్చుకోవడానికి మంతనాలు చేస్తున్నట్లు ముందే పసిగట్టిన బీఆర్ఎస్.. తమ ఎంపీలను కాంగ్రెస్‌లో చేరకుండా హైకమాండ్ ఎత్తుగడ వేసిందని తెలుస్తోంది. ఇదే జరిగితే బీఆర్ఎస్ బలం పార్లమెంటులో జీరో కానుంది. అయితే ఎంపిలను కాంగ్రెస్‌లోకి వెళ్లకుండా బిజెపిలోకి పంపడం ద్వారా రాజకీయంగా లబ్ది పొందాలని చూస్తున్నట్లు సమాచారం. ఢిల్లీలో ప్రాతినిధ్యం లేకపోయినా ఫర్వాలేదన్న ఆలోచనలో బిఆర్ఎస్ ఉన్నట్లు చర్చ సాగుతోంది. కవిత కేసును ముగించాలని చూస్తున్నట్లు ప్రచారం సాగుతోంది.

Truth of News
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in



## కేంద్ర బడ్జెట్ తో అద్భుతాలు జరగవు..... కాంగ్రెస్ నేత తులసి రెడ్డి

వేంపల్లి సూర్య వాస్తవం

ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ మంగళవారం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్‌పై కాంగ్రెస్ నాయకుడు తులసి రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ కు అరచేతిలో వైకుంఠం చూపించిందని ఎద్దేవా చేశారు రాజధాని అమరావతికి వివిధ ఏజెన్సీల ద్వారా 15 వేల కోట్లు ఇస్తామని చెప్పి గ్రాంట్ అని చెప్పలేదు అన్నారు దీనిని బట్టి చూస్తే అప్పు అనిపిస్తుందని అప్పు అయితే అప్పును ఎవరు చెల్లిస్తారు అని తెలిపారు. విభజన చట్టంలో సెక్షన్ 94 ప్రకారం రాజధాని నిర్మాణం కేంద్ర ప్రభుత్వం గ్రాంట్ ఇవ్వాలన్నారు. దీనిపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పష్టత ఇవ్వాలని కోరారు. ప్రత్యేక హెూదా ప్రస్తావనే లేదన్నారు. దుగరాజపట్నం ఓడరేవు, విశాఖ మెట్రో రైల్, విజయవాడ మెట్రో రైల్, విశాఖ రైల్వే జోన్ గురించి అసలు ప్రస్తావనే లేదన్నారు. పోలవరానికి సాయం చేస్తామన్నారు కానీ అది ఎంత అని చెప్పలేదన్నారు. నిర్వాసితుల సమస్య గురించి అసలు ఊసే లేదన్నారం. ప్రభుత్వం కొత్తది కాదు ప్రధానమంత్రి కొత్తేమి కాదని కాబట్టి ఈ బడ్జెట్ ద్వారా అద్భుతాలు ఏమి జరగవు అని ఆయన తెలియజేశారు



## శ్రీ శీతల గంగమ్మ జాతరను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

### సిద్దవటం ఎస్సై పెద్ద ఓబన్న

సిద్దవటం సూర్యవాస్తవం

సిద్ధవటం మండలంలోని మాధవరం-1 గ్రామ పంచాయతీ పరిదిలోని పార్వతీపురంలో వెలసిన శ్రీ శీతల గంగమ్మ జాతరను ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్ఐ పెద్ద ఓబన్న తెలిపారు. ఈ సందర్భంగా



మాధవరం-1 గ్రామంలో మంగళవారం ఆలయ కమిటీ వారికి, గ్రామంలోని యువతకు ఎస్సై కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి జాతర మహెూత్సవం సందర్భంగా ఎక్కడ ఎలాంటి గొడవలు జరగకుండా సంతోషంగా జరుపుకోవాలన్నారు. ఎవరైనా నిబంధనలకు ఉల్లంఘించి గొడవలకు పాల్పడితే అట్టి వారిపై కఠినమైన చర్యలు చేపడతామని ఆయన హెచ్చరించారు.

## ఏపీకి కేంద్ర బడ్జెట్లో పెద్దపీట చంద్రబాబు ఘనతే

### రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహ కార్యదర్శి , టీటీడీ పాలక మండలి మాజీ సభ్యులు ప్రసాద్ బాబు

అన్నమయ్య సూర్య వాస్తవం

ఇది రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఘనతే అని రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి టిటిడి మాజీ పాలకమండలి సభ్యులు ప్రసాద్ బాబు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ ఏడాది బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్ పునర్ నిర్మాణానికి రూ. 15,000 కోట్లు, ఏపీ జీవనాడి పోలవరం ప్రాజెక్టుకి అధిక నిధులు కేటాయింపు ,వైజాగ్ చెన్నై పారిశ్రామిక కారిడార్ నిర్మాణానికి అధిక నిధులు కేటాయింపు, వెనుకబడిన ఉత్తరాంధ్ర, రాయలసీమ, ప్రకాశం జిల్లాల అభివృద్ధికి ప్రత్యేక నిధులను కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నాం రాష్ట్ర ప్రగతికి అనుభవజ్ఞుడైన పాలకుడు అవసరాన్ని గుర్తించి ప్రజలు అద్భుతమైన రీతిలో పట్టం కట్టిన వైనంఅందుకు ప్రతిఫలం నేడు ఏపీ రాష్ట్రానికి కేంద్రం బడ్జెట్లో లభిస్తున్న ప్రాధాన్యతే తార్కాణం అని ఆయన పేర్కొన్నారు.



## వైవియూ వి.సి. కె. కృష్ణారెడ్డికి అభినందలు తెలిపిన మహ్మద్ తాజుద్దిన్, టి. బషీర్ అహ్మద్

కడప బ్యూరో సూర్యవాస్తవం

వైవియు వైస్ చాన్సిలర్ ప్రొఫెసర్ కె. కృష్ణారెడ్డి వైవియూకు మరింత ప్రతిష్ఠ తీసుకురావాలని, విశ్వవిద్యాలయ ప్రారంభం నుంచి వివిధ హెూదాల్లో పనిచేసిన అనుభవం దృష్ట్యా, ప్రతి విభాగంపై సమగ్ర అవగాహన ఉన్నందున విశ్వవిద్యాల యాన్ని త్వరితగతిన పురోభివృద్ధి దిశగా తీసుకెళ్ళాలని విద్యాలయా భివృద్ధిలో బోధన బోధనేతర సిబ్బంది సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ వారికి అండగా ఉండి వారి కష్టాల్లో పాలుపంచుకోవాలని, యోగివేమన యూనివర్శిటిలో ఉన్న సమస్యలను పరిష్కరించి విద్యార్థుల భవిష్యత్కు బంగారు బాటలు వేయాలని జిల్లా రోటరీక్లబ్ 3160 రీజినల్ కో ఛైర్మన్, మహమ్మద్ తాజుద్దిన్, ప్రభుత్వ ఖాజీ టి. బషీర్ అహ్మద్లు కలసి పూలబోకే అందజేసి వైవియూ వీసి ప్రొ కె. కృష్ణారెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.



## ఏ పి యన్ ఆర్ టి కువైట్ డైరెక్టర్ గా "జిలకర" మురళి కు కేటాయించండి.

### పలువురు గల్ఫ్ కార్మికులు ముఖ్యమంత్రికి వేడుకోలు

రాజంపేట డివిజన్ ప్రతినిధి సూర్య వాస్తవం

విదేశాల్లో ఉన్న ప్రవసాంధ్రులు కోసం 2017 లో ఎంతో ప్రతిష్టంగా చేపట్టిన ఏ పి యన్ ఆర్ టి యస్ ను అప్పటి ముఖ్యమంత్రి మరియు ఇప్పటి ముఖ్యమంత్రి అయినటివంటి నారా చంద్రబాబు నాయుడు ఏర్పాటు చేసిన ఏ పి యన్ ఆర్ టి సంస్థ కు సంబంధించి కేటాయించబోయే బాధ్యతల్లో గల్ఫ్ దేశమైన కువైట్ లో అత్యధికముగా ఆంధ్రప్రదేశ్ కు చెందిన దాదాపు ఒక్క లక్ష యాభై వేలు పైచిలుకు ఉండే తెలుగు కార్మికులు కు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ద్వారా కువైట్ లో సేవలు అందించేందుకు గత పది సంవత్సరాలు సోసిల్ సర్వీస్ లో అన్నివిధాలా అనుభవం కలిగి ఉండి కువైట్ లో మన తెలుగువారికి ఏ కష్టం వచ్చిన మొట్టమొదటి గా గుర్తు వచ్చే వ్యక్తి తెలుగు కార్మికులు కష్టాలను ఎప్పటికి అప్పుడు తనదైనా శైలిలో సేవలందిస్తున్న కూటమి నాయకులు జిలకర మురళి రాయల్ కి కువైట్ ఏ పి యన్ ఆర్ టి డైరెక్టర్ గా బాధ్యతలు అప్పగించి కువైట్ తెలుగు కార్మికులు కష్టాల్లో పలుపంచుకొన్న భాగస్వామిగా బాధ్యతలు ఇవ్వాలని చేయాలని పలువురు గల్ఫ్ కార్మికులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ని కోరుతున్నారు

జిలకర మురళి రాయల్ గదాదాపు 23సంవత్సరాల పై చిలుకు నుండి కువైట్ లో నివసితున్న నేపథ్యంలో 10 సం పై చిలుకు నుండి తెలుగు వారికీ సేవాలందించడం లోను కువైట్ దేశంలో అన్ని ప్రభుత్వ కార్యాలయల్లో పరిచయం ఉన్న వ్యక్తి కావడం కువైట్ దేశం ఏ సమస్య పై నైనా అనుభవం కలిగి ఉండడం ఎంతటి పనినైనా తనదైనా శైలిలో చాకి చక్యంతో పూర్తి చేస్తూ కువైట్ తెలుగు వారి గుండెల్లో తనదైన చరగని ముద్ర వేసుకొన్న జిలకర మురళి రాయల్ కేటాయిస్తే తెలుగువారి సమస్యలు తీరడమే కాకుండా గల్ఫ్ దేశమైన కువైట్ లో కాకుండా గల్ఫ్ దేశాల్లోనే పార్టీ అనగా కూటమి ప్రభుత్వం మరింత బలం పుంజు కొనే అవకాశం ఎంతైనా ఉంది అనుకోవడం లో ఎలాంటి అతి శయోక్తి లేదు.





జిలకర మురళి రాయల్ రాష్టం లో ఒక బలమైన సామజిక వర్గమైన కాపు సామజిక వర్గానికి చెందిన వ్యక్తి కావడం తో ఆ సామాజిక వర్గానికి కూడా కూటమి ప్రభుత్వం లో భాగంగా సరైన న్యాయం చేసిన వారావుతారని పలువురు కాపు నాయకులు మరియు నిపుణులు విశ్లేషణ.మరో విషయానికి వస్తే ఇప్పటికే కువైట్ లో అన్నిరంగాల్లో సేవలనదిస్తూ తెలుగు తేజం గా తెలుగు వారి ఆత్మబందువు గా అన్ని సామాజిక వర్గాల వారి ఆధారభిమానాలు పొందుతున్న ఆశీస్సులు పొందుతు న్న జిలకర మురళి రాయల్ కి కేటాయిస్తేనే సరైన సమర్థుదుని పలు తెలుగు సేవా సంగాలు మరియు పలువురు గల్ఫ్ కార్మికులు కూటమి నాయకులు చెప్పకనే చెప్పుతున్నారు. కోసమేరుపు ఏంటంటే ఏ పి యన్ ఆర్ టి మొట్టమొదటి గా అప్పటిలో ముఖ్యమంత్రి బాబు స్థాపించి నప్పుడు మొదటి గా కువైట్ కోర్దినేటర్ ప్రపంచ స్థాయి లో ముందుగా అతనికి కేటాయించి సేవాలాందిన నాయకుడు గా ఉండడం మన అన్నమయ్య జిల్లా వ్యక్తి కావడం మనకి అందరికి శుభ పరిణామం గా చెప్పవచ్చు ఈ పదవి కి సమర్ధవంత మైన వ్యక్తి గా అని ప్రజా అభిప్రాయం గా చెప్పవచ్చు

## పోస్ యాక్ట్ 2013 చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

### ఎంపీడీవో సుగుణ శ్రీ, ఐసిడిఎస్ సిడిపిఓ సావిత్రమ్మ

దువ్వూరు, సూర్య వాస్తవం

మహిళలు ప్రతి ఒక్కరూ పోస్ యాక్ట్ 2013 చట్టాలపై అవగాహన పెంచుకోవాలని మండల అభివృద్ధి అధికారి ఎస్. సుగుణశ్రీ, చాపాడు ఐసిడిఎస్ సిడిపిఓ సావిత్రమ్మ లు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక



ఎంపీడీవో సభ భవనంలో మండలంలోని ఐసిడిఎస్ సూపర్వైజర్లు పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, సచివాలయ మహిళా పోలీసులకు, లైంగిక వేధింపుల చట్టం పోస్ యాక్ట్ 2013 చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎంపీడీవో సుగుణశ్రీ, చాపాడు ప్రాజెక్టు ఐసిడిఎస్ సిడిపిఓ సావిత్రములు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ చట్టం ప్రతి ఒక్క మహిళకు తెలియపరచాలని ఉద్దేశంతో మండల స్థాయి, గ్రామ స్థాయిలలో కమిటీలను నియమిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ చట్టం 1997లో రాజస్థాన్ రాష్ట్రంలో బన్వరి దేవి అనే మహిళ ఉద్యోగి పోరాటం చేసి 2013లో చట్టాన్ని అమలులోకి తెచ్చారు. ప్రతి కార్యాలయంలో పదిమంది ఉద్యోగులు ఉన్న చోట కమిటీని ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి ఆఫీసు నందు బాక్సులు ఏర్పాటు చేయాలన్నారు మహిళా ఉద్యోగులకు ఎవరికైనా ఇబ్బంది కలిగి, వారిపై లైంగిక వేధింపులు ఉంటే రాతపూర్వకంగా రాసి బాక్సులలో వేయవలెనని వారు సూచించారు.ప్రైవేటు గా పని చేస్తున్న భవనిర్మాణ కార్మికులు, వ్యవసాయ పనులు చేస్తున్న ఆడవారిని ఎక్కడైనా వేధింపులకు గురి




చేస్తే వారు ఎమ్మార్వో కార్యాలయంలో ఎంపీడీవో కార్యాలయం లలో బాక్సులు ఏర్పాటు చేసి ఉంటారు ఆ బాక్సులో ఫిర్యాదు చేయవచ్చునని వారు తెలిపారు. ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడునని తెలిపారు. మూడు నెలలకు ఒకసారి కమిటీ సమావేశం నిర్వహించి, ఆడవారిపై లైంగిక వేధింపులు, మానసికంగా వేధిస్తున్న విషయాలను తెలుసుకుని అటు చేసిన వారిపై చర్యలు తప్పని వారు సూచించారు.ఆడపిల్లలకు చిన్నతనంలో పెళ్లిళ్లు చేయడం నేరమని, ఎవరైనా పెళ్లిళ్లు చేస్తే అటువంటి వారిపై కూడా చర్యలు తప్పుఅన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ ఆలీ ఖాన్, మండల ఎంపీడీవో ఆఫీస్ ఏవో నాగేంద్రబాబు, ఎంఈఓ భాస్కర్ ,ఐసిడిఎస్ సూపర్వైజర్లు వరలక్ష్మి , సౌజన్య మండలంలోని పంచాయతీ కార్యదర్శులు,గ్రామ రెవెన్యూ అధికారులు, సచివాలయ మహిళా పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు గుణాత్మకమైన విద్యను అందించాలి

### పరిసరాల పరిశుభ్రతతో పాటుగా వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలి.

### సీజనల్ వ్యాధులపై విద్యార్థులకు అవగాహన కల్పించాలి.

### ఉపాధ్యాయులు సమయ పాలన పాటించాలి.

### జిల్లా కలెక్టర్ విద్య, వైద్యంపై ప్రత్యేక దృష్టి.: కడప డిఈఓ అనురాధ

సిద్దవటం సూర్యవాస్తవం

ఉపాధ్యాయులు విద్యార్థులకు గుణాత్మకమైన విద్యను అందించాలని



డిఈఓ అనురాధ ఉపాధ్యాయులకు సూచించారు. మంగళవారం సిద్ధవటం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కడప డిఈఓ అనూరాధ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో మంగళవారం జరిగే" శిక్షా సప్తః" 2వ రోజు కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమం యొక్క వివరాలు, ఉద్దేశం మొదలగు విషయాలు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీరాములు, బోధనా సిబ్బందిని ప్రశ్నించారు. విధులకు గైర్హాజరైన సిబ్బంది యొక్క సెలవులను యాప్ లో అప్రూవల్ చేసింది, లేనిది పరిశీలించారు. సీఎల్ రిజిస్టర్ మెయింటైన్ చేస్తున్నారా? లేదా? అని పరిశీలించారు. ఉపాధ్యాయుల సెలవు చీటీలను పరిశీలించారు. ఒకేషనల్ ఉపాధ్యాయులు సుధాకర్ రెడ్డి ని కోర్స్ వివరాలు అడిగి, బోధనా సామాగ్రిని, బోధనా నోట్స్ ను పరిశీలించారు. 10వ తరగతి, ఇంటర్ పాస్ పర్సెంటేజ్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పాఠశాల పరిసరాల పరిశుభ్రతను, విద్యార్థుల వ్యక్తిగత పరిశుభ్రత మీద ఎక్కువగా దృష్టి సారించాలన్నారు. సీజనల్ వ్యాధుల మీద, అవి రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తల మీద విద్యార్థులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఎండిఎం వంటగదిని, దాని పరిసరాలను పరిశీలించి భోజనాన్ని రుచి చూసి సంతృప్తిని వ్యక్తం చేశారు. టాయిలెట్స్ ను పరిశీలించారు. ఆయాలకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని తగు సూచనలు ఇవ్వడం జరిగింది. అనంతరం ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సిబ్బందితో సమావేశం నిర్వహించి పలు సూచనలు ఇచ్చారు. ప్రాథమిక తరగతి విద్యార్థులకు ప్రతి ఒక్కరూ చదవడం, రాయడం, గణితంలో చతుర్విద ప్రక్రియలు తప్పక సాధన చేయించాలన్నారు. ప్రతి తరగతిలో వెనుకబడిన విద్యార్థులను, ప్రతి టీచర్ అడాప్టేషన్ తీసుకోని వారిమీద శ్రద్ధ తీసుకొని ఇంప్రూవ్ చేయాలన్నారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్ కు ఇప్పటి నుండే ప్రత్యేక తరగతులు నిర్వహిస్తే మంచిదన్నారు.విద్యార్థులలో తరగతి సిలబస్ తో పాటు జనరల్ నాలెడ్జ్ మీద అవగాహన కలిగే విధంగా సోషల్ టీచర్స్ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. అట్లాస్ లో ప్రదేశాలను, ముఖ్యంగా మన భారతదేశాన్ని గుర్తించడం, డిక్షనరీలో వర్డ్స్ మీనింగ్స్ ను వెతకడం విద్యార్థులకు అలవాటు చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ విద్య, వైద్యం మీద ఎక్కువ దృష్టి పెట్టారని ప్రతి స్కూల్ టీచర్స్ చాలా అలెర్ట్ గా వుండాలన్నారు. జిల్లా కలెక్టర్ ఎప్పుడైనా సర్ప్రైస్ విజిటింగ్ చేసే అవకాశం వుందన్నారు. ప్రతి వారం స్కూల్ లో పిల్లల మధ్య క్విజ్ పోటీలు నిర్వహించి, డివిజన్ స్థాయిలో, జిల్లా స్థాయిలో పాల్గొనేలా ప్రోత్సహించి" డిన్నర్ విత్ కలెక్టర్" కార్యక్రమానికి ఎన్నికయ్యే విధంగా విద్యార్థులను ముఖ్యంగా సైన్స్ టీచర్స్ ప్రోత్సహించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలకు వచ్చే పిల్లల తల్లిదండ్రులు నిరక్షరాస్యులు, పేద పిల్లలు కాబట్టి వారి మీద ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారికి గుణాత్మకమైన విద్యను బోధించడం మన అందరి బాధ్యతగా తీసుకోవాలన్నారు. మధ్యాహ్నం పిల్లలు భోజనం చేసే సమయంలో వరుసలో కూర్చునే విధంగా ఉపాధ్యాయులు శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఎండిఎం డ్యూటీ ప్రతి టీచర్ కి వేసి టేస్ట్ చూసి రిజిస్టర్ లో నమోదు చేయాలన్నారు. తరగతిలో పిల్లల పేర్లను ఉపాధ్యాయులు విధిగా గుర్తుపెట్టుకోవాలన్నారు. ప్రతి ఒక ఉపాధ్యాయులు సమయ పాలన పాటించాలన్నారు. టీచింగ్ నోట్స్ ను మెయింటైన్ చేయాలన్నారు. ప్రతి టీచర్ టిఎల్ఎం ఉపయోగించి బోధన చేయాలన్నారు. ప్రతి విద్యార్థికి వ్యక్తిగత పరిశుభ్రత మీద అవగాహన ( ఉతికిన యూనిఫాం, గోర్లు కత్తిరించుకోవడం ) కలిగించాలన్నారు.

తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థుల పఠనా సామర్థ్యాలను పరిశీలించారు. పాఠశాల ఆటస్థలాన్ని పరిశీలించి ఎంతమంది విద్యార్థిని, విద్యార్థులను రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనేలా చేశారని పీడీ మేడం రెడ్డమ్మ ను అడిగి తెలుసుకున్నారు. మరోసారి పాఠశాల తనిఖీ చేసే సమయానికి ఇచ్చిన సూచనలు, సలహాలు పాటించాలని డిఈఓ ఉపాధ్యాయులను ఆదేశించారు.




## విజయవంతమైన రక్త దాన శిబిరం

మైదుకూరు సూర్య వాస్తవం

భారత ప్రభుత్వం నెహ్రూ కేంద్రం కడప శాఖ మరియు జిల్లా స్వచ్ఛంద సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న రక్తదాన వారోత్సవాల్లో భాగంగా మైదుకూరు మేధా డిగ్రీ కాలేజీ రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది.ఈ రక్తదాన శిబిరానికి మైదుకూరు



సామాజిక ఆరోగ్య కేంద్రం మెడికల్ సూపర్నెంట్ డాక్టర్ కరిముల్లా ముఖ్యఅతిథిగా పాల్గొని రిబ్బన్ కటింగ్ చేసి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా రక్తదానం చేస్తున్న యువతీ, యువకులు ఉద్దేశించి మాట్లాడుతూ రక్తదానంపై అపోహలు విడి ఆరోగ్యవంతమైన 18 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరు రక్తదానం చేయడానికి అర్హులని కాబట్టి యువతీ, యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేసి రక్త కొరత లేని జిల్లాగా చేయాలని అన్నారు.ప్రొద్దుటూరు బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ దిలీప్ మాట్లాడుతూ రక్తాన్ని సృష్టించలేమని ఈ రక్త కొరతను నివారించాలంటే యువత రక్తదానం ఒక సామాజిక బాధ్యతగా భావించి స్వచ్ఛందంగా ముందుకొచ్చి రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు.రక్తదాతలకు ప్రభుత్వం గుర్తింపు సర్టిఫికెట్ మరియు మొక్కను అందజేయడం జరిగింది.ఈ రక్తదాన శిబిరం నందు రక్తదాతల నుండి ప్రొద్దుటూరు బ్లడ్ బ్యాంక్ సిబ్బంది వారు 43 యూనిట్ల రక్తాన్ని సేకరించడం జరిగింది.ఈ రక్తదాన శిబిరం నందు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు వాగ్దాడం శివశంకర్, కిన్నెర ప్రసన్నకుమార్, కానాల ఈశ్వరయ్య, ఇమ్మడిశెట్టి సతీష్ బాబు, దేవిశెట్టి సుబ్రహ్మణ్యం,యడవల్లి హరే రామ్, సుబ్బు, శ్రీ లక్ష్మీనరసింహ చిట్ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్ అధినేత మాచునూరు సుబ్బరాయుడు, మైదుకూరు సామాజిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ప్రసాద్, సుబ్రహ్మణ్యం, ఆనంద్ రెడ్డి, కమల్ బాషా, కళాశాల ప్రిన్సిపాల్ శెట్టి శ్రీనివాసులు పాల్గొన్నారు.

## రక్తదానం ప్రాణదానంతో సమానం

### రిమ్స్ జిజిహెచ్ బ్లడ్ బ్యాంకులో రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్

### స్వచ్ఛందంగా రక్తదానం చేసి జిల్లా అధికారులు, ప్రజల్లో స్ఫూర్తిని నింపిన జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి

కడప బ్యూరో సూర్యవాస్తవం

అన్ని దానాల్లోకల్లారక్తదానం మహత్తర పుణ్యకార్యమని, రక్తదానం ప్రాణదానంతో సమానమని జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి అన్నారు. రక్తదాన వారోత్సవాల్లో భాగంగా మంగళవారం రిమ్స్ జిజిహెచ్ లోని బ్లడ్ బ్యాంకులో జిల్లా కలెక్టర్ శివశం కర్ లోతేటి రక్తదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో మొదటగా స్వచ్ఛందంగా రకదానం చేసి జిల్లా అధికారులతో పాటు జిల్లా ప్రజల్లో స్ఫూర్తిని నింపారు. రక్తదానం చేసిన అనంతరం బ్లడ్ బ్యాంకులో రక్త సేకరణ ల్యాబులను పరిశీలించిన అనంతరం జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి మాట్లాడుతూ అన్ని దానాలకన్నా రక్తదానం ఎంతో మహత్తరమైన పుణ్యకార్యమన్నారు. రక్తదానం ప్రాణదానంతో సమానమన్నారు. ఆపత్కర సమయాల్లో ఒక్క రక్తపు బొట్టు కూడా వేల కట్టలేనంత విలువైనదన్నారు. రక్తదాన వారోత్సవాల్లో భాగంగా ముందుగా 300 మందికి పైగా వైద్యులు, వైద్య సిబ్బంది స్వచ్ఛందంగా రక్తదానం చేసేందుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా 36 సార్లు రక్తదానం చేసిన పాతాలజీ వైద్యసిబ్బంది కె. విజయ్ కుమార్ కు జిల్లా కలెక్టర్ ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఆపద సమయాల్లో రక్తదానం చేసి ప్రాణాలను కాపాడడానికి ప్రతిఒక్కరూ రక్తదానం చేయాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ ప్రజలకు పిలుపునిచ్చారు. విరివిగా రక్తదానం చేయడం ద్వారా... జిల్లాలోని అన్ని బ్లడ్ బ్యాంకుల్లో రక్తం అందుబాటులో ఉంటుందన్నారు. సాధారణంగా 18 సంవత్సరాలు నిండినప్పటి నుంచి 62 సంవత్సరాల లోపు రక్తదానం చేయవచ్చునన్నారు. ప్రతి వ్యక్తి సంవత్సరానికి నాలుగు సార్లు రక్తదానం చేయవచ్చునని, ఆ రకంగా 42 సంవత్సరాల కాలంలో 168 సార్లు రక్తదానం చేయడం ద్వారా 168 మంది ప్రాణదానం చేసినవారవు తారన్నారు. కోవిడ్ నేపథ్యంలో "సురక్షితమైన రక్తం - ప్రాణాలను కాపాడుతుంది" అనే నినాదంతో ప్రభుత్వం ముందుకు వెలుతోందన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో గంగాధర్ గౌడ్, కడప నగరపాలక అదనపు కమిషనర్ రాకేష్, జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ రామాదేవి, సూపర్ స్పెషాలిటీ సూపరింటెండెంట్ డాక్టర్ సురేశ్వర్ రెడ్డి, రిమ్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ సురేఖ, ఆర్ఎంఓ డాక్టర్ శ్రీనివాసులు, సాంఘిక సంక్షేమ శాఖ డిడి సరస్వతి, వ్యవసాయ శాఖ జిల్లా అధికారి నాగేశ్వరరావు, పలువురు జిల్లా అధికారులు, వైద్యవిద్యార్థులు, నర్సింగ్ సింబంది తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి రెండు, మూడునెలలకు కుప్పం వస్తా


- మీ కష్టసుఖాల్లో పాలుపంచుకుంటా
- ఏ సమస్య ఉన్నా..పరిష్కారానికి సత్వర చర్యలు

అధికారం శాశ్వతం కాదు...మీ ప్రేమాభిమానాలు శాశ్వతం

కమ్మగుట్టపల్లి మహిళలతో ముఖాముఖిలో భువనేశ్వరి వ్యాఖ్య

కుప్పం జూలై 23 కుప్పం సూర్య వాస్తవం

అధికారం శాశ్వతం కాదు అధికారం ఉందని, మీరు చంద్రబాబుకు ముఖ్యమంత్రి అయ్యేందుకు సహకరించారని ఇక్కడకు నేను రాలేదు. మా కుటుంబంపై మీరు 40ఏళ్లుగా చూపిస్తున్న ప్రేమాభిమానాలకు ప్రతిఫలంగా మీకు ఏదోఒకటి చేయాలనే ఉద్దేశంతో నేను మీ ముందుకు వచ్చాను అని కుప్పం నియోజకవర్గం, కమ్మగుట్టపల్లి గ్రామ మహిళలతో ముఖ్యమంత్రి చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి అన్నారు. కుప్పం నియోజకవర్గంలో పర్యటనలో భాగంగా గుడిపల్లి మండలం, కమ్మగుట్టపల్లి గ్రామ మహిళలతో మంగళవారం నారా భువనేశ్వరి ముఖాముఖి నిర్వహించారు. 2024 ఎన్నికల్లో ప్రజా ప్రభుత్వం తీసుకొచ్చేందుకు కష్టపడి పని చేసిన ప్రతి కార్యకర్తకు, ఓటరుకు భువనేశ్వరి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా భువనేశ్వరి మాట్లాడుతూ వై నాట్ 175 అన్నవాళ్లకు రాష్ట్ర ప్రజలు తమ ఓటుతో తగిన బుద్ధి చెప్పారన్నారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని, అరాచకాలు, దౌర్జన్యాలతో అధికారాన్ని చేజిక్కించుకోవాలనుకున్న వారికి ప్రజలు మౌనంగా ఓటుతో సమాధానం చెప్పారన్నారు. ప్రజాస్వామ్య దేశంలో ఎప్పటికీ సత్యం, ధర్మం, నిజాయితీ, నిజమే గెలుస్తుందని రాష్ట్ర ప్రజలు 2024 ఎన్నికల్లో రుజువు చేశారు. కుప్పం ప్రజలు తమపై ఎన్ని అక్రమ కేసులు బనాయించినా, ఎంత వేధించినా, ఎంత భయపెట్టినా ఎవరికీ తలొగ్గకుండా ధైర్యంగా నిలబడి టీడీపీ జెండాను ఎగరేశారు. చంద్రబాబును 53రోజులు జైల్లో నిర్బంధించినప్పుడు కుప్పం మహిళలు, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మహిళలు చంద్రబాబుకు అండగా నిలబడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా మహిళలు చూపించిన చొరవ నాలో కదలిక తీసుకొచ్చింది. ఆ ధైర్యంతోనే నేను నిజం గెలవాలి కార్యక్రమాన్ని నిర్వహించాను. రాష్ట్రవ్యాప్తంగా



పర్యటించాను. ఆ పర్యటనలో చంద్రబాబుపై మహిళలకు ఉన్న అభిమానం, ఆప్యాయత తెలుసుకున్నాను. నేను నిజం గెలవాలి కార్యక్రమం ద్వారా కుప్పం వచ్చినప్పుడు ఇక్కడి మహిళలు నన్ను ఓ ఆడపడుచులా ఆదరించారు. ఆ సమయంలో వాళ్లు చూపించిన ప్రేమాభిమానాలే నన్ను మరోసారి ఇక్కడికి తీసుకొచ్చాయి. చంద్రబాబుతో పనిలేకుండా ప్రతి రెండు, మూడు నెలలకు నేను కుప్పం వస్తాను. కుప్పం ప్రజలకు ఉన్న సమస్యలు తెలుసుకుంటాను. వాళ్లకు నేను చేయగలిగిన సాయం చేస్తాను. ఎన్నికల ప్రచారం సమయంలో నేను చెప్పిన విధంగా కుప్పం నియోజకవర్గానికి 3 పెద్ద పరిశ్రమలు తెచ్చి, ఇక్కడి యువతకు ఇక్కడే ఉపాధి, ఉద్యోగ అవకాశాలు వచ్చేలా చంద్రబాబును ఒప్పిస్తాను. చంద్రబాబు కూడా ఎన్నికల సమయంలో కుప్పం నియోజకవర్గానికి ఇచ్చిన ప్రత్యేక మ్యానిఫెస్టో అమలుకు కట్టుబడి ఉన్నారు. ఇచ్చిన హామీలకు మించి కుప్పం ప్రజలకు మేలు చేస్తారు. నారా లోకేష్ కుప్పం గడ్డ మీద నుండి పాదయాత్ర ప్రారంభించారు. ఆ సమయంలో మీరు ఇచ్చిన ధైర్యం, చూపిన అభిమానంతో లోకేష్ తన పాదయాత్రను ఎన్ని అవాంతరాలు ఎదురైనా నిలబడి, పోరాడి విజయవంతంగా పూర్తిచేశారు. కుప్పంలో అభివృద్ధి కార్యక్రమాలకు చంద్రబాబు అధికారులతో ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తున్నారు. నావంతు నేను కూడా కుప్పం ప్రజలకు చేతనైన సహాయ,సహకారాలు అందిస్తాను. కుప్పం ప్రజలకు నేను, నా కుటుంబం అన్ని వేళలా అందుబాటులో ఉంటామని మాట ఇస్తున్నాను.అని భువనేశ్వరి అన్నారు.

ఈ సందర్భంగా మహిళలు తమకు ఉన్న సమస్యలను భువనేశ్వరికి వివరించారు.అది వారి మాటల్లో

**లక్ష్మీదేవి, కమ్మగుట్టపల్లి:**

మా కుటుంబానికి ఉన్న 1.70 ఎకరాలను మునిస్వామి, మునియప్ప అనే వ్యక్తులు కబ్జా చేశారు. మేము వారికి పొలం అమ్మకుండానే అమ్మేశామని మమ్మల్ని మోసం చేసి, వేధిస్తున్నారు. పెద్దలతో, అధికారులతో అడిగితే కోర్టు ద్వారా అడగండి, లేదంటే డబ్బులు చెల్లిస్తేనే పొలం ఇస్తానని అడ్డగోలుగా మాట్లాడుతున్నారు. మాకు మీరే న్యాయం చేయాలి

**భువనేశ్వరి**

మీ వద్ద ఉన్న ఆధారాలు నాకు ఇవ్వండి, అధికారులతో మాట్లాడి మీకు న్యాయం చేయిస్తాను. రాష్ట్రవ్యాప్తంగా



వైసీపీ పాలనలో పేదవారి భూములు కబ్జాకు గురయ్యాయి. ఇలాంటి వారందరికీ ప్రత్యేక కోర్టుల ద్వారా సమస్యలు పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి కంకణబద్ధులై ఉన్నారు. ధైర్యంగా ఉండండి న్యాయం జరుగుతుంది

ఉమ,

**జతి కార్తనపల్లి**

మా గ్రామాన్ని 15 ఏళ్లుగా ఎవరూ పట్టించుకోవడం లేదు. మా గ్రామంలో ఏ సమస్య వచ్చినా పరిష్కారం కావడం లేదు. పోలీస్ స్టేషన్ కు వెళ్లినా న్యాయం జరగడం లేదు. అభివృద్ధి పనులు మా గ్రామంలో ఏమీ జరగడం లేదు. మీరు మా గ్రామంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి, మా గ్రామాన్ని అభివృద్ధి చేస్తారా?

**భువనేశ్వరి**

చంద్రబాబుకు, నాకు కుప్పం ప్రజలపై ప్రేమ, అభిమానం ఒకేలా ఉంటుంది. ఒక గ్రామం ఎక్కువ, ఒక గ్రామం తక్కువ అనేది లేదు. అభివృద్ధి అవసరమైన ప్రతి గ్రామంపై ప్రత్యేక శ్రద్ధ పెడతాం. గ్రామాల్లోని ప్రతి సమస్యను పరిష్కరిస్తాం. అధికారులతో మాట్లాడి ప్రతి ఒక్కరి సమస్యను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు చర్యలు చేపడతాం. మీ గ్రామంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని చెప్పారు.

## భువనేశ్వరికి గజమాలతో ఘన స్వాగతం పలికిన మహిళలు

శాంతిపురం జూలై 23 సూర్య వాస్తవం

నాలుగు రోజుల కుప్పం పర్యటనకు విచ్చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరికి కుప్పం నియోజకవర్గం శాంతిపురం మండల టీడీపీ నేతలు, కార్యకర్తలు మంగళవారం ఘన స్వాగతం పలికారు. బెంగళూరు విమానాశ్రయం





నుంచి నేరుగా కర్ణాటక సరిహద్దు అయిన కెంపాపురం మీదుగా కుప్పం కు వచ్చిన భువనేశ్వరికి మండల పరిధిలోని వెంకటాపురం గ్రామస్తులు భారీ గజమాలతో అడుగడుగునా ఘన స్వాగతం పలికారు. పలువురు మహిళలు పసుపు చీరలు కట్టుకుని, భువనమ్మకు హారతులు ఇచ్చి స్వాగతం పలికారు. ఈ పర్యటనలో శోలిశెట్టిపల్లి, 64-పెద్దూరు, గెసికపల్లి గ్రామాల్లో భువనమ్మ కు ఘన స్వాగతం లభించింది. 64 పెద్దూరులో భువనమ్మకు పాఠశాల విద్యార్థులు హారతులు పట్టి స్వాగతం పలికారు.ఆ విద్యార్థులను భువనేశ్వరి ప్రేమగా దగ్గరకు తీసుకొని కాసేపు ముచ్చటించి బాగా చదువుకుని ఉన్నతస్థానాలకు వెళ్లాలనిసూచించారు. అనంతరం వారికి చాక్లెట్లు అందించి, వారితో సరదాగా ఫోటోలు దిగారు.

## కడపలో గంజాయిపై మెరుపు దాడులు నిర్వహించాలి

టీడీపీ పార్లమెంటు అధ్యక్షులు ఆర్. శ్రీనివాస రెడ్డి

కడప బ్యూరో సూర్యవాస్తవం



కడవ నగరంలో విపరీతంగా ఉన్న గంజాయిపై మెరుపు దాడులు చేయాలని కడప జిల్లా ఎస్పీకి టీడీపీ పార్లమెంట్ అధ్యక్షులు ఆర్. శ్రీనివాస రెడ్డి విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ గత 5 సంవత్సరాలుగా కడప నగరంలో వైసీపీ ముఖ్యనాయకులు అండదండలతో గంజాయి వాడకం విపరీతంగా పెరిగిందని ఆరోపించారు. గంజాయి ప్రోత్సహిస్తున్న ఎంతటి వారినైనా సరే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకొని సమాజాన్ని కాపాడవల్సిందిగా ఎస్పీ కి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. కడప నగరంలో విచ్చలవిడిగా గంజాయి బారినపడి వందలాది కుటుంబాల జీవితాలు నాశనం అయ్యాయన్నారు. గంజాయి ఫేడరర్లు గంజాయిని తీసుకొచ్చి కడప కేంద్రంగా నగరంలో నీ యువతను సర్వనాశనం చేస్తున్నారన్నారు. యువత భవిష్యత్ అంధకారంలోకి వెళ్లిందని, వారి తల్లితండ్రులు కూడా తమ వద్దకు వచ్చి అర్జీలు ఇచ్చి వాపోతున్నారన్నారు. ఇటీవల సంఘటనలో కొన్ని చోట్ల గంజాయి మత్తులో ఒకరిని ఒకరు కత్తి పొట్లుకు గురికావడం కూడా చూసామన్నారు. ముఖ్యంగా పాతబస్టాండ్, 2 టౌన్ పోలీసుస్టేషన్ పరిధిలో గంజాయి ఏరులై పారుతుందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం యువత భవిష్యత్ కోసం, గంజాయి నిర్మూలన కోసం అత్యధిక ప్రాధ్యానత ఇస్తుందని శ్రీనివాసుల రెడ్డి పేర్కొన్నారు.

## కేంద్ర బడ్జెట్ కేటాయింపులో ఆంధ్రప్రదేశ్ కు శూన్యం

రైల్వేకోడూరు సూర్య వాస్తవం,



కేంద్ర ప్రభుత్వం మంగళవారం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో ఆంధ్రప్రదేశ్ కు ఎటువంటి లాభదాయకంగా బడ్జెట్ లేదని, అధి శూన్యమని అన్నమయ్య జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు బోయిన శ్రీకాంత్ విలేకరుల సమావేశంలో అన్నారు. మంగళవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరులతో మాట్లాడుతూ కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ కేటాయింపులో మన రాష్ట్రానికి ఉపయోగపడే నిధులు కానీ పరిశ్రమలు కానీ పొందుపరచలేదని రాష్ట్ర ప్రజలను తీవ్ర అన్యాయానికి గురి చేశారని ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంజీవని లాంటి ప్రత్యేక హోదాను విభజన హామీలను నెరవేర్చకుండా రాష్ట్ర ప్రజలను మోసం చేశారని, గతంలో ముఖ్యమంత్రిగా 14 సంవత్సరాలుగా కల్లబొల్లి మాటలతో కాలయాపన చేసారని, అదేవిధంగా ఇప్పుడు కూడా అదే కోవలో ప్రభుత్వం సాగిస్తున్నారని ఆయన తీవ్రస్థాయిలో చంద్రబాబుపై మండిపడ్డారు. పక్క రాష్ట్రమైన బీహార్ ప్రభుత్వం కేవలం 8 మంది ఎంపీలు ఉండి కూడా కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి 20000 కోట్ల రూపాయల ప్యాకేజీ 26 వేల కోట్ల రోడ్ల కనెక్టివిటీ కొత్త పరిశ్రమలు కొత్త మెడికల్ కాలేజీలు సాధిస్తే మన ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎటువంటి లాభ దయకంగా బడ్జెట్లో కేటాయింపులు లేవని శ్రీకాంత్ విమర్శించారు.

## స్కూల్ బస్సును ఢీకొన్న లారీ

కాకినాడ,జూలై23(సూర్యవాస్తవం): ప్రైవేటు స్కూల్ బస్సును వెనుక నుండి లారీ ఢీ కొట్టగా బస్సు వెనుక భాగం పూర్తిగా దెబ్బతింది. ఈ ప్రమాదంలో విద్యార్థులకు పెను ప్రమాదం తప్పింది. సామర్లకోట రైల్వే ఓవర్ బ్రిడ్జి దిగువన పాత రిజిస్టర్ ఆఫీస్ సెంటర్లో స్కూల్ పిల్లలను ఎక్కించుకుంటున్న సందర్భంగా ఈ ఘటన జరిగింది. దాంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. పిల్లలను వేరొక బస్సులో తరలించారు. పెద్దాపురం నుండి కాకినాడ వెళు తున్న స్కూల్ బస్సు పాత రిజిస్ట్రార్ కార్యాలయం సెంటర్ లో ఆగి విద్యార్థులను ఎక్కించు కుంటుండగా తెలంగాణ రాష్ట్ర గజ్వేల్ నుండి బియ్యం లోడుతో కాకినాడ పోర్టు కు వెళుతున్న లారీ ఆగివున్న స్కూల్ బస్సును వెనుకనుంచి ఢీ కొట్టింది. దానితో బస్సు వెనుకన ఉన్న అద్దాలు పగిలి బస్సు పాక్షికంగా దెబ్బతింది.

## జాతీయ రహదారిలో స్థలాలు కోల్పోయిన బాధితులకు న్యాయం జరిగేనా...??

బాధిత కుటుంబాల ఆవేదన

చెన్నూరుజి సూర్య వాస్తవం

జాతీయ రహదారి విస్తరణలో భాగంగా చెన్నూరు కొత్త రోడ్డులో స్థలాలు కోల్పోయిన వారికి న్యాయం జరిగేనా అని బాధిత కుటుంబాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. 2014వ సంవత్సరంలో కడప కర్నూల్ జాతీయ రహదారి విస్తరణలో భాగంగా కొత్త రోడ్డుపై ఒక్కొక్కరి నుండి రెండు సెంట్ల నుంచి ప్రభుత్వ%శీ% స్థలాలను తీసుకోవడం జరిగింది కానీ మార్కెట్ ప్రకారం ఒక సెంటు లక్ష నుంచి ఒకటిన్నర లక్ష రూపాయలు పలికింది కానీ ప్రభుత్వం నిర్ణయించిన విలువ కేవలం 17000 ,అని బాధితులకు నష్టపరిహారం చెల్లించారు .

పలుమార్లు జిల్లా కలెక్టర్, ఆర్డీవోలు, స్థానిక రెవెన్యూ అధికారులు ,పరిశీలన చేసి బాధితులకు జరిగిన అన్యాయాన్ని దృష్టిలో ఉంచుకొని ఒక్కొక్కరికి రెండు సెంట్లు స్థలం కేటాయిస్తామని స్థల యజమానులకు చెప్పడం జరిగింది.అదేవిధంగా స్థల యజమానుల నుంచి పలుమార్లు రెవెన్యూ స్థానిక సిబ్బంది అర్జీలను తీసుకోవడం జరిగింది.

దశాబ్ద కాలం గడుస్తున్న ప్రభుత్వ అధికారులు కేవలం మాటలకే పరిమితం అయ్యారు కానీ స్థలాల కేటాయింపు చేసే విషయంలో అమలకు నోచుకోలేదని స్థలాలు కోల్పోయిన యజమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈనెల 10వ తేదీన చెన్నూరులో జరిగిన మండల సర్వసభ్య సమావేశం లో కమలాపురం ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి దృష్టికి ఈ విషయం స్థానిక మండలాధ్యక్షుడు చీర్ల సురేష్ యాదవ్ తీసుకెళ్లడం జరిగింది.ఈ విషయం పరిశీలించాలని ఎమ్మెల్యే స్థానిక రెవెన్యూ అధికారికి



చెప్పడం జరిగింది.స్థలాలు కోల్పోయిన బాధితులకు స్థలాలు కేటాయించడంపై దృష్టి పెట్టినట్టు స్థానిక తెలుగుదేశం నాయకులు అభిప్రాయం వ్యక్తం చేశారు.కోల్పోయిన వారిలో ఎక్కువమంది తమ గృహాలను కోల్పోవడంతో పాటు ,ఉపాధిని కోల్పోవడం జరిగింది .కొంతమంది ఉన్న రెండు సెండ్లలో ఇల్లు దుకాణం రెండిటితో జీవనోపాధిని ఏర్పాటు చేసుకొని ఉన్నారు .స్థలాలు కోల్పోవడంతో కొంతమంది పూర్తిస్థాయిలో నష్టపోవడం జరిగింది.వీటన్నిటి దృష్ట్యా ఎమ్మెల్యే చొరవ తీసుకొని తమకు న్యాయం జరిగేలా చూడాలని స్థలం కోల్పోయిన బాధిత కుటుంబాలు తమను బాధను వ్యక్తం చేస్తున్నాయి.ఇప్పటికైనా అటు అధికారులు, ఇటు ప్రజాపతినిధులు పలు విధంగా స్పందించి చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని బాధిత కుటుంబాలు వేడుకుంటున్నాయి.

## ప్రజల ఆదరణ మరువరానిది ముక్కా వరలక్ష్మి,

రైల్వే కోడూరు సూర్య వాస్తవం,

రైల్వే కోడూరు నియోజకవర్గ ప్రజల ఆదర అభిమానాలు మరువ రానివని రైల్వే కోడూరు టిడిపి ఇన్చార్జ్ ముక్క రూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి అన్నారు. మంగళవారం రైల్వే కోడూరు పట్టణంలోని పలు ప్రైవేట్ ప్రారంభోత్సవ కార్యక్రమాలలో పాల్గొని అనంతరం రాఘవరాజుపురం టిడిపి కార్యాలయంలో విలేకరులతో ముట్టడించారు. ఈ సందర్భంగా రైల్వే కోడూరు నియోజకవర్గాన్ని రానున్న రోజుల్లో అన్ని రంగాలలో ముందు కు తీసుకెళ్తామని ఎన్నికలలో తాము ఇచ్చిన హామీలను తప్పక నెరవేర్చి ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు



అందిస్తామని అన్నారు. ముఖ్యంగా రైల్వే కోడూరు పట్టణంలోని ఆర్టీసీ బస్టాండు, వెంకటగిరి రోడ్డు పలు అభివృద్ధి పనులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే అభివృద్ధి ప్రణాళికలను ఏర్పాటు చేసి అనుమతులు రాగానే పూర్తిస్థాయిలో అభివృద్ధి పరుస్తామని అన్నారు. ఐదు మండలాల్లో ఉన్న పెండింగ్ పనులను గుర్తించి వాటిని పూర్తిస్థాయిలో పూర్తి చేసేందుకు శ్రీకారం చుట్టామని నియోజకవర్గంలోని దళిత బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడతామని అన్నారు. ఇప్పటికే రైల్వేకోడూరు నియోజకవర్గంలోని దళిత బడుగు బలహీన వర్గాల మైనార్టీలు తన కుటుంబం పై చూపిస్తున్న అభిమానం ఎన్నటికీ మరువలేనిదని నిరంతరం వారి సేవలో తరిస్తామని ముక్కా వరలక్ష్మి అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత నాయకులు ముక్కా సాయి వికాస్ రెడ్డి, గుండయ్య నాయుడు, పోలినేని చంగల్ నాయుడు, పోతురు సుబ్రహ్మణ్యం, పోతురు కిషోర్, మల్లికార్జున రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, కట్ట ఉమాదేవి, తిమ్మిశెట్టి మని, సాలవు రమణ రాజు తదితరులు పాల్గొన్నారు

# ఆర్థిక ఇబ్బందులతో ఎపి సతమతం

మొదటిపేజీ తరువాయి..

ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగు జాతి అంటే గతంలో మద్రాస్ అనేవారని, తెలుగు జాతి గౌరవాన్ని దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు పెంచారని జనసేన అధినేత పవన్‌కల్యాణ్ నన్ను పరామర్శించారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదనే పవన్ ముందుకొచ్చారు. ఇద్దరం కలిసిన తర్వాత బీజేపీ మాతో చేతులు కలిపింది. రాష్ట్ర ప్రయోజనాల కోసం ఉమ్మడిగా పోటీచేశాం. విధ్వంసం. అహంకారంతో జగన్ విర్రవీగారు. అసమర్థతతో వ్యవస్థలను జగన్ నాశనం చేశారు. మంచి రాష్ట్రాన్నిజగన్ సర్వనాశనం చేశారు‘ అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. రాష్ట్ర విభజన జరిగి 10 ఏళ్లు అయిందని.. నేటికి రాజధాని





కొనియాడారు. తెలుగు వారంటే ఆంధ్రప్రదేశ్ అనేలా ఎన్టీఆర్ చేశారని గుర్తుచేశారు. నాడు ఐటీకి ఎంతో ప్రాధాన్యత ఇచ్చామని వివరించారు. మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావు ఆర్థిక సవరణలతో దేశంలో పెనుమార్పులు వచ్చాయని కొనియాడారు. భాగస్వామ్యంతో దేశంలో బ్రహ్మాండమైన అభివృద్ధి పనులు చేశారన్నారు. కూటమి విజయం వెనుక అందరి కృషి ఉంది. గత ఐదేళ్లు చాలా ఇబ్బందులు పడ్డాం. జైలుకు వచ్చి మళ్లీ మంచిరోజులు ప్రారంభ మయ్యాయని ప్రజలు భావించారు. మూడు పార్టీలు కలిశాక ఎవరూ ఊహించని ఫలితాలు వచ్చాయి. ఏపీని మళ్లీ అభివృద్ధి చేసేవరకు కలిసిపనిచేస్తాం. రాష్ట్ర చరిత్రలో గత ఐదేళ్లు చీకటి రోజులు. ఎక్కడా భూములు, ఆస్తులను వదల్లేదు. మెడపై కత్తిపెట్టి తమ పేరుపై భూములు రాయించుకున్నారు. దౌర్జన్యాలు, విధ్వంసాలు, కబ్జాలు, దాడులు, కేసులు ఎన్నో చూశాం. జగన్ పాలనలో వ్యవస్థలన్నీ రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో తెలుగు ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారన్నారు. ఐదేళ్లు మూడు రాజధానులంటూ గత వైసీపీ ప్రభుత్వం నెట్టుకొచ్చిందన్నారు. వికసిత భారత్ వైపు భారత్ అడుగులు వేస్తుందన్నారు. 2047 నాటికి భారతదేశం ప్రపంచంలోనే తొలి స్థానం లేదా రెండో స్థానంలో ఉంటుందని చంద్రబాబు పేర్కొన్నారు.

## ఓపెన్ నెట్‌వర్క్ ఫర్ డిజిటల్ కామర్స్ ప్రతినిధులతో ముఖ్యమంత్రి సమావేశం

వివిధ ఉత్పత్తులకు డిజిటల్ కామర్స్ మార్కెట్ కల్పనపై చర్చ

అమరావతి:- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఓపెన్ నెట్‌వర్క్ ఫర్ డిజిటల్ కామర్స్ (%ూచీణజ%) ప్రతినిధులతో సమావేశమయ్యారు. డిజిటల్ కామర్స్ మార్కెట్ ద్వారా రాష్ట్ర ప్రజలకు వేగవంతమైన వృద్ధిని సాధించే అంశంపై చర్చించారు. ఆయా ఉత్పత్తులను డిజిటల్ కామర్స్, మార్కెట్ అవకాశాలు కల్పించడంపై ప్రధానంగా చర్చించారు. రైతులు, నేత కార్మికులు, కళాకారులు, డ్రైవర్లు, స్టార్టప్‌లు, %మీవీజు%లు, చిన్న దుకాణదారులతో సహా వివిధ వర్గాల ప్రజల జీవితాలను మార్చడానికి %ూచీణజ% యొక్క ప్లాట్‌ఫారమ్‌ను ఉపయోగించుకోవడంపై చర్చించారు. %ూచీణజ% ప్లాట్‌ఫారమ్ ఇ-కామర్స్ ద్వారా కొనుగోలుదారులు, విక్రేతలు సులభంగా అనుసంధానం అయ్యేలా చేయాలన్నది ప్రభుత్వ ఆలోచన. దీనిలో భాగంగా హార్టికల్చర్, ఆక్వా తదితర రంగాల ఉత్పత్తులను ఈ కామర్స్ ద్వారా అమ్మకాలు సాగించే అంశంపై ఈ సమావేశంలో చర్చించారు.







# పాత్రకు ప్రాధాన్యం ఉన్న పాత్రలనే చేస్తా: నటి అంజలి

వరుస సినిమాలు, వెబ్‌సిరీస్‌లతో అలరిస్తున్నారు నటి అంజలి. తాజాగా 'బహిష్కరణ' సిరీస్‌తో ప్రేక్షకుల ముందుకువచ్చిన ఆమె ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. కెరీర్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అలాగే ఇందులోని ఇంటిమేట్ సీన్స్‌పై స్పందించారు. 'కెరీర్ ప్రారంభం నుంచే నాకు మంచి పాత్రలు వచ్చాయి. నా పాత్రకు ప్రాధాన్యం ఉన్న ప్రాజెక్ట్‌లనే ఎంచుకున్నాను. ప్రతీ సినిమాకు హోమ్ వర్క్ చేస్తాను. కొన్ని సినిమాల కోసం మార్షల్ ఆర్ట్స్ నేర్చుకున్నాను. యాక్షన్ సన్నివేశాలు కూడా డూప్ లేకుండా చేస్తాను. 'నవరస' సిరీస్ చేసినప్పుడు కాస్ట్యూమ్ కారణంగా కొన్ని గంటలపాటు వాష్‌రూమ్‌కు కూడా వెళ్లలేదు. 'బహిష్కరణ'లో ఇంటిమేట్ సన్నివేశాలు చేసే సమయంలో అందరినీ బయటకు పంపి వాటిని చిత్రీకరించారు. అయినా ఆ సీన్ చేసే సమయంలో కొంచెం గందరగోళానికి గురయ్యాను. ఇప్పటివరకు ఇలాంటివి చేయలేదు. 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' మంచి సినిమా. నా పాత్రకు నేను ఎంతవరకు న్యాయం చేయగలను అనేది నా చేతిలో ఉంటుంది. సినిమా ఫలితం విషయంలో నేనేం చేయలేను. నా పాత్రకు అనుకున్నదానికంటే మంచి స్పందన వచ్చింది. 'సోషల్ మీడియాలో వచ్చే నెగెటివిటీ గురించి పట్టించుకోను. నా గురించి ఎవరైనా తప్పుగా రాసినప్పుడు చదివి బాధపడతాను. కానీ వెంటనే మర్చిపోతాను. ఇతరుల కోసం పనులు చేయడం మానేశాను. నా పెళ్లిపై కూడా ఎన్నో వార్తలు వచ్చాయి. అలా వస్తున్నాయని నేను పెళ్లి చేసుకోలేను కదా. సమయం వచ్చినప్పుడు చేసుకుంటాను' అని చెప్పారు.



# వరుస ఫ్లాప్‌లతో వరుణ్ ఫెయిల్యూర్ దర్శకులతో సినిమాలకు ఓకే

ముకుంద' చిత్రంతో హీరోగా అరంగ్రేటం చేశాడు మెగా హీరో కొణిదెల వరుణ్‌తేజ్. ఆ తరువాత తొలిప్రేమ, ఫిదా వంటి విజయాలతో యూత్‌లో మంచి క్రేజ్‌ను తెచ్చుకున్నాడు. ఇక గద్దల కొండ గణెళిష్‌తో మాస్ హీరో అనిపించుకున్న ఈ కొణిదెల వారసుడు ఎఫ్-2, ఎఫ్-3 చిత్రాలతో మంచి కామెడీ టైమింగ్ వున్న హీరోగా ప్రూవ్ చేసుకున్నాడు. అయితే ఈ మధ్య కాలంలో వరుణ్‌తేజ్ నటించిన ఆపరేషన్ వాలంటైన్, గాండీవధారి అర్జున చిత్రాలు బిగ్గెస్ట్ ఫ్లాప్ చిత్రాలుగా నిలిచాయి. దీంతోపాటు వరుస ఫ్లాప్‌ల తరువాత కూడా ఈ హీరో ఇటీవల ఫ్లాప్ సినిమాలు ఇచ్చిన దర్శకుల సినిమాల్లో నటించడానికి గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం ఆశ్చర్యంగా వుంది. ప్రస్తుతం పలాస దర్శకుడు కరుణ్‌కుమార్ దర్శకత్వంలో మట్కా పేరుతో ఓ సినిమాలో నటిస్తున్నాడు వరుణ్. ఇటీవల శ్రీదేవి సోడా సెంటర్ వంటి డిజాస్టర్ సినిమాను రూపొందించాడు కరుణ్‌కుమార్. దీంతో పాటు వరుణ్ మరో రెండు సినిమాలు అంగీకరించాడు. రవితేజతో టచ్ చేసి చూడు వంటి ఫ్లాప్ సినిమాను తెరకెక్కించిన విక్రమ్ సిరికొండ దర్శకత్వంలో ఓ చిత్రంతో పాటు నితిన్‌తో మ్యాస్ట్రో చిత్రంతో పాటు లైక్ అండ్ షేర్ వంటి ఫ్లాప్ చిత్రాలను రూపొందించిన మేర్లపాక గాంధీ దర్శకత్వంలో సినిమా చేయడానికి అంగీకరించారు. గత మూడేండ్లలో ఎలాంటి హిట్‌లు లేని దర్శకులతో వరుణ్ వరుస సినిమాలు చేయడం అందర్ని ఆశ్చర్యపరుస్తోంది. సాధారణంగా సినీ పరిశ్రమలో హీరోలు సక్సెస్ చుట్టు తిరుగుతుంటారు.


# పంద్రాగస్ట్ సినిమాల విడుదల

## వరుస సెలవుల కారణంగా నిర్మాతల ఉత్సాహం

ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విడుదలయ్యే సినిమాల సంఖ్య పెరుగుతోంది. ఆగస్టు 15న ఇండిపెండెన్స్ డే సెలవు రోజు. ఆ తర్వాత శుక్ర, శని, ఆదివారాలు. సోమవారం రాఖీ పండుగ కావటంతో నిర్మాతలు సినిమాల విడుదలకు మొగ్గుచూపుతున్నారు. తొలుత ఇదే తేదీన అల్లు అర్జున్- సుకుమార్ 'పుష్ప 2 ది రూల్' సినిమా విడుదల చేయాలని ప్లాన్ చేశారు. అయితే రీ షూట్స్ కారణంగా ఈ సినిమా డిసెంబర్ 6కి వాయిదా పడింది. దీంతో చిన్న, మీడియం రేంజ్ బడ్జెట్ సినిమాలు ఆగస్టు విడుదలకు పోటీ పడుతున్నాయి. పూరీ జగన్నాథ్ దర్శకత్వంలో రామ్ పోతినేని హీరోగా నటిస్తున్న సినిమా 'డబుల్ ఇస్మార్ట్'. 2019లో ఇచ్చిన 'ఇస్మార్ట్ శంకర్' మూవీకి ఇది సీక్వెల్. సంజయదత్ విలన్‌గా నటిస్తున్న 'డబుల్ ఇస్మార్ట్' మూవీ ఆగస్టు 15న విడుదల కానుంది. అలాగే నివేదా థామస్, ప్రియదర్శి ముఖ్యపాత్రల్లో నటిస్తున్న '35 ఇది చిన్న కథ కాదు' మూవీ కూడా అదే తేదీన విడుదల అవుతోంది. 'మ్యాడ్' సినిమాతో తెరంగ్రేటం చేసిన ఎన్టీఆర్ బావమరిది నార్నే నితిన్ హీరోగా వస్తున్న రెండో సినిమా 'ఆరు' కూడా అదే రోజున విడుదల అవుతోంది. తాజాగా ఈ లిస్టులోకి 'మిస్టర్ బచ్చన్' మూవీ కూడా వచ్చి చేరింది. హరీశ్ శంకర్ దర్శకత్వంలో రవితేజ హీరోగా నటిస్తున్న సినిమా రూపుదిద్దుకుంది. బాక్సా ఫీసు వద్ద రామ్, రవితేజ ఇద్దరూ పోటీపడటం ఇది రెండోసారి. 2021లో రామ్ పోతినేని 'రెడ్' మూవీ, రవితేజ 'క్రాక్' మూవీ కూడా సంక్రాంతికే విడుదలై హిట్టుగానూ బ్లాక్ బస్టర్‌గా నిలిచాయి. కోలీవుడ్‌లో విక్రమ్ హీరోగా తెరకెక్కిన 'తంగలాన్' మూవీ కూడా ఆగస్టు 15నే విడుదలవు తోంది. మాళవిక మోహనన్ ముఖ్యపాత్రలో నటించారు.




# ది ఫ్యామిలీ మాన్ మూడో సీజన్‌కు సన్నాహాలు



రాజ్, డీకే దర్శకత్వంలో వచ్చిన వెబ్ సిరీస్ 'ది ఫ్యామిలీ మాన్' చాలా పెద్ద విజయం సాధించిన విషయం తెలిసిందే. ఇంతకు ముందు ఈ వెబ్ సిరీస్ రెండు సీజన్ లు వచ్చింది, ఇప్పుడు మూడో సీజన్ కి సమాయత్తం అవుతోంది. ఇందులో మనోజ్ బాజ్ పాయ్, ప్రియమణి జంటగా నటించిన విషయం కూడా తెలిసిందే. మనోజ్ బాజ్ పాయ్ ఇందులో ఒక స్పై గా కనపడతారు, అతను చేసిన శ్రీకాంత్ తివారి పాత్ర ప్రతి ఇంట్లో సుపరిచితం అయిపోయింది అంటే, ఆ పాత్రలో మనోజ్ అంతగా మమేకం అయిపోయారు.
ఈ వెబ్ సిరీస్ రెండో సీజన్ లో సమంత రూత్ ప్రభు ఒక విలన్ పాత్రలో అదరగొట్టింది అనే చెప్పాలి. అలాగే ఇప్పుడు ఈ మూడో సీజన్ లో ఆమె ఉందో లేదో తెలియదు కానీ, చిత్రీకరణ మాత్రం లండన్ లో చేస్తున్నారని భోగట్టా. ఎందుకంటే తెలుగు నటులు సందీప్ కిషన్, మురళి శర్మలు ఇద్దరూ ఈ మూడో సీజన్ లో కనిపిస్తారని అంటున్నారు. సందీప్ కిషన్ మొదటి సీజన్ లోనే కనిపించాడు, మళ్ళీ ఈ మూడో సీజన్ లో అతని పాత్ర ఎక్కువ ఉ ంటుందని అంటున్నారు.ఆగస్టు 15 నుండి సందీప్ కిషన్, మురళి శర్మ లు లండన్ ఈ 'ఫ్యామిలీ మాన్' చిత్రీకరణకు వెళుతున్నట్టుగా భోగట్టా. సందీప్ కిషన్ ఇప్పుడు తెలుగు సినిమా 'మజాకా' చిత్రీకరణతో బిజీగా వున్నాడు. అయితే ఇప్పుడు ఆ సినిమాకి కొంతకాలం గ్యాప్ ఇచ్చి, ఈ 'ఫ్యామిలీ మాన్' చిత్రీకరణకు లండన్ వెళుతున్నట్టుగా తెలిసింది. అతనితో పాటు మురళి శర్మ కూడా చిత్రీకరణలో పాల్గొంటున్నట్టుగా తెలిసిందే. రాజ్, డీకేలు సందీప్ కిషన్ కి స్నేహితులు అనే విషయం అందరికీ తెలిసిన విషయమే. సందీప్ కిషన్ నటించిన తమిళ సినిమా 'రాయన్' ఈ నెల 26న విడుదల అవుతోంది. ధనుష్ కథానాయకుడిగా, దర్శకుడిగా చేస్తున్న ఈ సినిమాలో సందీప్ కిషన్ ఒక ముఖ్య పాత్రలో కనపడనున్నాడు. ఇది తమిళం, తెలుగులో ఒకేసారి విడుదలవుతోంది.






# దూసుకుపోతున్న రోహన్ బోపన్న..

రోహన్ బోపన్న తన కెరీర్‌లో 35 ఏళ్ల తర్వాత భారీ విజయాలను అందుకున్నాడు. ప్రస్తుతం బోపన్న వయసు 44 ఏళ్లు. అయినప్పటికీ.. అతను విజయాల్లో దూసుకుపోతున్నాడు. గత



సంవత్సరం బోపన్న.. మాథ్యూ ఎబ్డెన్‌తో కలిసి ఆస్ట్రేలియన్ ఓపెన్ టైటిల్‌ను గెలుచుకుని గ్రాండ్‌స్లామ్ గెలిచిన ఎక్కువ వయస్సున్న టెన్నిస్ ఆటగాడిగా నిలిచాడు. ఇప్పుడు బోపన్న కళ్లు పారిస్ ఒలింపిక్స్‌పై పడ్డాయి. అయితే.. తాను తన రెగ్యులర్ భాగస్వామి మాథ్యూ ఎబ్డెన్‌తో కాకుండా ఎన్. శ్రీరామ్ బాలాజీతో రంగంలోకి దిగబోతున్నాడు. ప్యారిస్‌లో బాలాజీతో కలిసి పురుషుల డబుల్స్‌లో బోపన్న పతకం సాధిస్తే చరిత్ర సృష్టిస్తాడు. ఒలంపిక్స్‌లో పతకం సాధించిన అతి పెద్ద వయసు కలిగిన భారతీయ ఆటగాడిగా రికార్డు సృష్టించగలడు.ప్రపంచ నంబర్ 62 బాలాజీ బోపన్న రెగ్యులర్ భాగస్వామి కాదు. ప్రస్తుతం ఇద్దరూ కలిసి ఒలింపిక్స్‌లో సమన్వయంతో ఆడుతున్నారు. చాలా తర్జనభర్జనల తర్వాత బోపన్న ఒలింపిక్స్‌కు బాలాజీని భాగస్వామిగా ఎంచుకున్నాడు. డిసెంబర్ 2023లో బోపన్న కొంతమంది భారతీయ ఆటగాళ్లను తన సొంత ఖర్చుతో హోటల్‌లో ఉండేలా చేశాడు. ఈ సమయంలో బోపన్న అతని గురించి అన్నీ తెలుసుకున్నాడు. దీంతో బాలాజీని భాగస్వామిగా చేర్చారు. ఈ బస చేసిన కొద్ది రోజులకే.. బాలాజీని తన భాగస్వామిగా చేసుకోబోతున్నట్లు బోపన్న ఆల్ ఇండియా టెన్నిస్ ఫెడరేషన్ (%ూూూ%)కి తెలియజేసినట్లు వర్గాలు వెల్లడించాయి. అయితే చాలా కాలం తర్వాత బాలాజీ పేరును ప్రకటించారు. క్లే కోర్టుల్లో టోర్నీ జరుగుతోంది. క్లే కోర్టులపై బాలాజీ బాగా ఆడతాడని బోపన్న అభిప్రాయపడ్డాడు. బోపన్నకు ఇది మూడో ఒలింపిక్స్. 2012 మరియు 2016లో అతను ఒలింపిక్స్‌కు ముందు బోపన్న చాలా వివాదాల్లో కూరుకుపోయాడు. లండన్‌లో సానియా లియాండర్ పేస్‌కు బదులుగా మహేశ్ భూపతితో జతకట్టగా.. రియోలో సానియా మిక్స్‌డ్ డబుల్స్‌లో పేస్ కంటే బోపన్నకు ప్రాధాన్యత ఇచ్చింది. రెండు పర్యాయాలు పతక పోటీదారుగా అవతరించినా.. దగ్గరికి వచ్చినా పతకం సాధించలేకపోయాడు. లండన్ ఒలింపిక్స్‌లో రోహాన్ బోపన్న భూపతితో రెండవ రౌండ్‌లో ఓడిపోయాడు. అయితే రియో ఒలింపిక్స్‌లో.. అతను సానియాతో సెమీ-ఫైనల్‌కు చేరుకున్నాడు. అక్కడ అతను ఓడిపోయి కాంస్య పతకాన్ని కోల్పోయి.. నాలుగో స్థానంలో నిలిచాడు. పేస్-భూపతి వివాదంతో పతకాలు లభించలేదు..
బోపన్న-బాలాజీతో పాటు, సింగిల్స్‌లో సుమిత్ నాగల్ భారత సవాల్‌ను అందించనున్నాడు. క్లే కోర్టులపై నాగల్ ఇటీవలి ప్రదర్శన అద్భుతంగా ఉంది. అతను ఈ కోర్టుపై రెండు ఛాలెంజర్ టోర్నమెంట్లను గెలుచుకున్నాడు. అతని ప్రపంచ ర్యాంకింగ్ కూడా 68కి మెరుగుపడింది. లియాండర్ పేస్-మహేష్ భూపతి మధ్య విభేదాల కారణంగా వివాదం ముదిరి ఉ ండకపోతే ఒలింపిక్స్‌లో భారత్‌కు ఎక్కువ పతకాలు వచ్చేవి. లియాండర్ 1996లో సింగిల్స్‌లో కాంస్య పతకాన్ని గెలుచుకున్నాడు. 2004లో భూపతితో కలిసి డబుల్స్‌లో నాలుగో స్థానంలో నిలిచాడు. 2008లో వారు బంగారు పతకాన్ని గెలుచుకున్న ఫెడరర్-వావ్రింకా జంట చేతిలో ఓడిపోయారు. 2012లో కూడా ఇద్దరూ పతక పోటీదారులు, కానీ ఎవరికీ జోడీ కాలేదు.

# రికార్డులపై కన్నేసిన రోహిత్ శర్మ

తన కెప్టెన్సీతోనే కాదు, బ్యాటింగ్‌తోనూ అదరగొట్టిన రోహిత్ శర్మ.. టీ20 ప్రపంచకప్‌లో భారత జట్టును ఛాంపియన్‌గా మార్చిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం విశ్రాంతిలో ఉన్న హిట్‌మ్యాన్.. మళ్లీ యాక్షన్‌లోకి దిగేందుకు సిద్ధమయ్యాడు. శ్రీలంకతో వన్డే సిరీస్‌కు కెప్టెన్‌గా మరోసారి ఫ్యాన్స్‌ను కనువిందు చేసేందుకు రెడీ అవుతున్నాడు. రోహిత్, ఇతర సీనియర్ ఆటగాళ్లు సెప్టెంబర్‌లో బంగ్లాదేశ్‌తో నేరుగా ఆడతారని ఇంతకుముందు వినిపించాయి. కానీ, అలా జరగలేదు. రోహిత్‌తో పాటు విరాట్ కోహ్లీ కూడా శ్రీలంక సిరీస్‌లో భాగమయ్యాడు. శ్రీలంక పర్యటనలో, భారత్ మొదట జులై 27 నుంచి 3 మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ను ఆడాల్సి ఉంది. ఆ తర్వాత %ాణ×% మ్యాచ్‌లు ఉంటాయి. ఆగస్టు 2 నుంచి వన్డే సిరీస్ ప్రారంభం కానుండగా, రోహిత్ శర్మ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. ఈ సిరీస్‌లో, అతను కొన్ని భారీ రికార్డులను సృష్టించే అవకాశం ఉంటుంది. వన్డే ఫార్మాట్‌లో రోహిత్ శర్మ అత్యంత ప్రమాదకరమైన బ్యాట్స్‌మెన్‌గా పేరుగాంచాడు. ఈ ఫార్మాట్‌లో అతని పేరిట మూడు డబుల్ సెంచరీలు కూడా ఉన్నాయి. ఇప్పటివరకు తన వన్డే కెరీర్‌లో, రోహిత్ 262 మ్యాచ్‌లలో 49.12 సగటుతో 10709 పరుగులు చేశాడు. టీమ్ ఇండియా తరపున అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్ల జాబితాలో ఆరో స్థానంలో ఉన్నాడు. శ్రీలంక సిరీస్‌లో అతను ఐదో స్థానం సాధించే అవకాశం ఉ ంది. ఎందుకంటే ఈ స్థానంలో ఉన్న రాహుల్ ద్రవిడ్ పేరులో 10768 పరుగులు ఉన్నాయి. ఇటువంటి పరిస్థితిలో, రోహిత్‌ను అధిగమించడానికి 59 పరుగులు మాత్రమే కావాలి.వన్డేల్లో భారత జట్టు తరపున అత్యధిక పరుగులు చేసిన బ్యాట్స్‌మెన్ల గురించి మాట్లాడుకుంటే, ఈ జాబితాలో సచిన్ టెండూల్కర్ (18426) మొదటి స్థానంలో, విరాట్ కోహ్లీ (13848) రెండవ స్థానంలో, సౌరవ్ గంగూలీ (11221) మూడవ స్థానంలో ఉ న్నాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక సిక్సర్లు కొట్టిన ఆటగాడిగా హిట్‌మ్యాన్ ఇప్పటికే రికార్డు సృష్టించాడు. అదే సమయంలో, ఇప్పుడు అతను కెప్టెన్‌గా కూడా ఈ ఘనత సాధించే అవకాశం ఉ ంది. శ్రీలంకతో జరగనున్న వన్డే సిరీస్‌లో రోహిత్ 3 సిక్సర్లు బాదిన వెంటనే మొదటి స్థానాన్ని ఆక్రమిస్తాడు. ప్రస్తుతం రోహిత్ పేరిట 231 సిక్సర్లు ఉన్నాడు. అగ్రస్థానంలో ఉన్న ఇయాన్ మోర్గాన్ 233 సిక్సర్లు కొట్టాడు.







# ద్రవిడ్‌తో రాజస్థాన్ రాయల్స్ చర్చలు

టీ20 ప్రపంచకప్ 2024తో టీమిండియా హెడ్ కోచ్‌గా రాహుల్ ద్రవిడ్ పదవీకాలం పూర్తయిన విషయం తెలిసిందే. ద్రవిడ్ మళ్లీ ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)లోకి ఎంట్రీ ఇస్తున్నాడని సోషల్ మీడియాలో వార్తలు వస్తున్నాయి. అతడిని మెంటార్‌గా లేదా కోచ్‌గా తీసుకోవడానికి చాలా ఫ్రాంఛైజీలు ఆసక్తి చూపిస్తున్నాయి. గత సీజన్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్‌కు మెంటార్‌గా వ్యవహరించిన గౌతమ్ గంభీర్ భారత జట్టు కోచ్‌గా నియమితుడయ్యాడు. దీంతో ద్రవిడ్‌ను మెంటార్‌గా కేకేఆర్ ఫ్రాంఛైజీ నియమిస్తుందని ప్రచారం జరిగింది. తాజాగా మరో న్యూస్ నెట్టింట చక్కర్లు కొడుతోంది. ది వాల్ రాహుల్ ద్రవిడ్‌తో రాజస్థాన్ రాయల్స్ చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. ద్రవిడ్‌ను హెడ్ కోచ్‌గా నియమించాలని రాజస్థాన్ ఫ్రాంఛైజీ భావిస్తోందని సమాచారం. రాజస్థాన్ రాయల్స్, రాహుల్ ద్రవిడ్ మధ్య చర్చలు జరుగుతున్నాయని.. త్వరలోనే దీనిపై ప్రకటన వచ్చే అవకాశం ఉందని ఆర్ఆర్ ఫ్రాంఛైజీ వర్గాలు తెలిపాయి. టీ20 ప్రపంచకప్ 2024ను భారత్ గెలవడంతో ద్రవిడ్‌కు మరింత క్రేజ్ పెరిగింది. ప్రస్తుతం అతడి కోసం చాలా ఫ్రాంఛైజీలు క్యూలో ఉన్నాయి.రాజస్థాన్ రాయల్స్ జట్టుతో రాహుల్ ద్రవిడ్‌కు మంచి అనుబంధం ఉంది. గతంలో ఆ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించాడు. ఐపీఎల్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన తర్వాత మెంటార్‌గా కూడా పనిచేశాడు. ఈ నేపదాయంలో రాజస్థాన్ వైపే ది వాల్ మొగ్గుచూపే అవకాశాలు ఉన్నాయి. ఇదే జరిగితే రాజస్థాన్ రాయల్స్ హెడ్ కోచ్‌గా ఉన్న శ్రీలంక దిగ్గజం కుమార సంగక్కర.. ఫ్రాంఛైజీ డైరెక్టర్ ఆఫ్ క్రికెట్‌గా కొనసాగే అవకాశాలు ఉన్నాయి. చూడాలి మరి ద్రవిడ్ హెడ్ కోచ్‌గా రీఎంట్రీ ఇస్తాడో లేదో.

# చారిత్రాత్మకంగా ఒలింపిక్స్ ప్రారంభ వేడుకలు

పారిస్ ఒలింపిక్స్ జులై 26 నుంచి ప్రారంభం కానున్నాయి. ఇందుకు సంబంధించి ఫ్రాన్స్ రాజధానిలో అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. విశేషమేమిటంటే.. ఒలింపిక్స్‌లో తొలిసారిగా పారిస్ 2024 ప్రారంభోత్సవ వేడుక చరిత్రాత్మకంగా మారనుంది. పారిస్ ఒలింపిక్స్ ప్రారంభోత్సవం చరిత్రాత్మకం కావడానికి కారణం స్టేడియం లోపల కాకుండా బయట నిర్వహించడమే. ఒలింపిక్స్ చరిత్రలో ఇలా జరగడం ఇదే తొలిసారి. స్టేడియం వెలుపల ప్రారంభోత్సవ కవాతు సందర్భంగా, సుమారు 100 బోట్లు సీన్ నదిలో తేలుతూ 10,500 మంది అథ్లెట్లను గేమ్స్‌లో పాల్గొనడానికి వస్తున్నట్లు కనిపిస్తాయి. పారిస్ ఒలింపిక్స్ ప్రారంభ వేడుకలను చూసేందుకు దాదాపు 6 లక్షల మంది వచ్చే అవకాశం ఉంది. ప్రారంభ వేడుకలకు 222000 ఉచిత టిక్కెట్లు ఉంచగా, 104000 పెయిడ్ టిక్కెట్లు ఉంచారు. ఈ విధంగా, ఇది ఇప్పటివరకు ఎక్కువ మంది ప్రేక్షకులతో ఒలింపిక్ వేడుకగా కూడా మారనుంది. ప్రారంభ వేడుక కోసం, ప్యారిస్‌లో 80 పెద్ద స్క్రీన్‌లు ఏర్పాటు చేశారు. తద్వారా నగరం మొత్తం ప్రజలు ఆనందించవచ్చు. ప్రపంచవ్యాప్తంగా దాదాపు ఒకటిన్నర బిలియన్ల మంది దీనిని వీక్షిస్తారని అంచనా వేస్తున్నారు. జులై 26న స్థానిక కాలమానం ప్రకారం రాత్రి 7:30 గంటలకు ప్రారంభోత్సవం ప్రారంభమవుతుంది. అంటే, మీరు ఈ గేమ్స్ ప్రత్యక్ష ప్రసారాన్ని రాత్రి 11 గంటల నుంచి భారతదేశంలో చూడొచ్చు.



PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG,ON BEHALF OF IRS PUBLICATIONS.13-2-819-2 RAMBOW RESIDENCE,RTC BUS STAND ROAD. SRINIVASA NAGAR ANANTAPUR,ANDHRA PRADESH-515001. GSTIN:37AAJF15233N1ZY.TEL:7672042522.VIJ ADDRESS:SHEETAL APARTMENT,TF2 DR NO:39-2-15/IE VIJAYAWADA-10.CHIEF EDITOR MD. SHAFEE AHAMED, MOB NO:9948461699.-EDITOR-M.IRSHAD BAIG.CELL: 918500425222 (FOUNDER- N.ARIF ALI).